01-01Pg1exHMNWJQET.qxd:01-01Pg1exHMNWJQET.qxd 1/1/02 6:21 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital

సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 331 పేజీలు: 16 వెల: 6.50




మా పాఠకులు,
ప్రకటనకర్తలు,
శ్రేయోభిలాషులు,
ఏజెంట్లకు
2026 నూతన
సంవత్సర
శుభాకాంక్షలు.
-డా. గిరీష్ కుమార్ సంఘీ
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్




## కోటి ఆశలతో కొత్త ఊసులతో మరో వత్సరంలోకి..

### వివిధ దేశాల్లో అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశ ప్రజలు సంబరాలు మిన్నంటేలా చేసుకుంటున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, కొత్త సంవత్సరంలో కోటి ఆశలతో అడుగుపెడుతున్న ప్రజానీకం ఈ కొత్త సంవత్సరం అంతా తమకు మేలే జరుగుతుందన్న ఆశలతో సంబరాల్లో తల >>2



## అభివృద్ధిలో అద్భుతాలు



### కొత్త సంవత్సరంలో ఏపిని దేశంలోనే అగ్రస్థానానికి చేరుద్దాం

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

### కుటుంబ సభ్యులతో విదేశ పర్యటనకు ముఖ్యమంత్రి


**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త సంవత్సరంలో అభివృద్ధిలో అద్భుతాలు సాధిస్తామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 2025 రాష్ట్రాన్ని అనుహ్యంగా అభ్యున్నతి బాటలో నిలిపామన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వెళితే, తాము వికాసం వైపుకు నడిపిస్తున్నామన్నారు.స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని అమలు చేసామన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు యాత్రకు వెళ్లారు. జనవరి 4వరకు సిఎం విదేశాల్లో ఉంటారు.ఆయన విదేశీయాత్రలో ఉంటూనే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలపై వర్చువల్‌గా ఆరా తీస్తూ మార్గదర్శకాలు ఇస్తున్నారు.ఈ క్రమంలో ఆయన సామాజిక మాధ్యమం వేడుకగా ఎపి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదల ఇళ్లల్లో సంతోషం నింపేందుకు ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనను చక్కగా అమలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వ సంకల్పం. ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోనున్న నేపథ్యంలో ప్రభుత్వం పింఛన్లను ఒక రోజు ముందు అందిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లకు సంబంధించిన నగదును >>2

# కొత్త జిల్లాల్లో పాలన మొదలు

### కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, ఆర్డీఓలు, ఇతర సిబ్బంది నియామకాలు పూర్తి

### రాష్ట్రంలో 28కి పెరిగిన జిల్లాలు

### పోలవరానికి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా దినేష్ కుమార్, మార్కాపురానికి పి. రాజాబాబు నియామకం




**విజయవాడ, డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, ఆర్డీవోలు, సిబ్బంది నియామకాలూ సైతం జరిగాయి. నేటి(బుధవారం) నుంచే జిల్లా కేంద్రాల నుంచి పాలన మొదలవుతోంది. రెండు కొత్త జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్లతోపాటు వివిధ ప్రాంతాల్లో మార్పుచేర్పులపై రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యు డివిజన్లు ఏర్పాటు, పలు మండలాల సరిహద్దులు మార్పులు చేర్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. సిఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్రంలో 2 కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ విడుదలచేసింది. రంపచోడవరం హెడ్ క్వార్టర్‌గా పోలవరంజిల్లా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కాపురం హెడ్ క్వార్టర్‌గా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. నేటి నుంచి కొత్త జిల్లాలు అమల్లోకి వస్తాయని తుది నోటిఫికేషన్లలో తెలిపింది. 2 కొత్త జిల్లాల ఏర్పాటుతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెరిగింది. మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ ను రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారు. ప్రజలకు వేగంగా పాలన అందించడం, సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్రంలో కొత్తజిల్లాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొత్తగా 5 రెవెన్యూడివిజన్లనూ ఏర్పాటు చేసింది. పలు మండలాల సరిహద్దులనూ మార్చింది. ప్రజల కోరిక మేరకు సమీప జిల్లాల్లో కలిపింది. కొత్తగా రెవెన్యూ డివిజన్లుగా అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్, ప్రకాశం జిల్లాలో అద్దంకి, అన్నమయ్య జిల్లాలో పీలేరు, శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర, నంద్యాల జిల్లాలో బనగానపల్లి రెవెన్యూ డివిజన్లు కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది.

**కొత్త జిల్లాలకు ఉన్నతాధికారుల నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు**

కొత్త జిల్లాలకు ఉన్నతాధికారుల నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది. పోలవరం జిల్లాకు ఇంఛార్జ్ కలెక్టర్‌గా ఎఎస్ దినేష్ కుమార్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ఉన్నారు. పోలవరం జిల్లాకు ఇన్‌చార్జ్ ఎస్పీగా అమిత్ బర్దర్ నియమించారు. ప్రస్తుతం అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దర్ ఉన్నారు. అల్లూరి జిల్లా జెసిగా ఉన్న తిరుమాని శ్రీ పూజను పోలవరం జిల్లా ఇన్చార్జి జెసిగా నియమించారు. మార్కాపురం జిల్లా ఇన్ చార్జి కలెక్టర్‌గా పి.రాజాబాబును నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు రాజాబాబు కలెక్టర్‌గా ఉన్నారు. >>2

## తణుకు సహా మూడు మునిసిపాలిటీల గ్రేడ్ పెంపు

**విజయవాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** సత్యసాయి జిల్లాలోని కదిరి, పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. గత రెండేళ్లలో ఆయా ఆదాయం, వ్యయాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా మున్సిపాలిటీలు కొత్త యేడాదిలో మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం లభించింది. రాష్ట్రం >>2

## 8న కేబినెట్ భేటీ

**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త సంవత్సరంలో ఎపి మంత్రి మండలి సమావేశం తేదీ ఖరారైంది. జనవరి 8న ఎపి కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖలనుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమా >>2

# పోలవరం 87% పూర్తి

### 18 నెలల్లో 13% పనులు పూర్తి చేశాం

### నిర్వాసితులకు ఒక్క యేడాదిలో రూ. 1894 కోట్లు విడుదల

### రెండు మూడు రోజుల్లో వెలిగొండ పనులు పరిశీలించనున్న సిఎం

### జలవనరుల సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు



బుధవారం జలవనరుల శాఖ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం పనుల పురోగతిని కళ్లుండి చూడలేని కబోదిలా వైఎస్సార్సీపార్టీ తయారైందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్‌పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్సీ కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శలు చేయడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014-19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు 72 శాతం పూర్తయిన >>2



## జోరుగా న్యూఇయర్ సంబరాలు

### విజయవాడ పరిసరాల్లోని రిసార్ట్‌లు, హాయ్‌లాండ్, భారీ మాల్స్‌లో యువత కేరింతలు, అపార్ట్‌మెంట్లలో కనిపించిన పండుగ ఉత్సాహం

**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో నూతన సంవత్సర ఘనంగా ప్రారంభం అయ్యాయి. కొత్త సంవత్సరానికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పేందుకు విజయవాడ ప్రజలు సిద్ధమయ్యారు. న్యూఇయర్ సందర్భంగా నగర వ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళగిరి దిరీ కన్వెన్షన్ వేదికగా బాస్‌టౌన్‌ఎన్‌వైఇ 2026 భారీ ఇండోర్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నారు. అలాగే విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌లో బాస్ టౌన్ ఎన్‌వైఇ 2026 మెగా సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హాయ్‌ల్యాండ్‌లోను న్యూఈయర్ వేడుకలు జరుగుతున్నాయి. టాప్ సెలబ్రిటీస్, ఆర్టిస్టులు ఈ ప్రోగ్రామ్స్‌కు హాజరవుతున్నారు. సుబ్లషిణి, దామిని భట్ల, రాహుల్ సిప్లిగంజ్, శ్రావణ భార్గవి, ధనుంజయ్, సాహితీ చాగంటి లైవ్ షోలు కూడా నగరంలో ఉన్నారు. దీరి అనన్య అదోగ్రా, జుదీరి అకిరా హై ఎనర్జీ సెట్స్‌తో న్యూ ఇయర్ కౌంట్‌డౌన్ ప్రారంభించారు బెజవాడ ప్రజలు. మెరాకీ బ్యాండ్, కార్వాన్ ట్రైమ్స్ లైవ్ బ్యాండ్ పవర్‌ఫుల్ మల్టీజానర్ పెర్ఫార్మెన్స్‌లు ఇస్తున్నారు.ప్రత్యేక ఆకర్షణగా అక్కీ వాటర్ డ్రమ్స్ విజువల్ షో నిలిచిందనే చెప్పాలి. ప్రీమియం స్టేజ్ డిజైన్, ఎల్ఇడి విజువల్స్, కాన్సర్ట్‌గ్రేడ్ సౌండ్ సిస్టమ్‌లతో నగరం మొత్తం మోతమోగిపోతోంది. డైమండ్ నుంచి సిల్వర్, వివిఐపి నుంచి సిల్వర్ వరకు ప్రత్యేక జోన్లు, క్యూరేటెడ్ ఫుడ్, పానీయాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. 1000 నుంచి మూడు లక్షలకు పైగా న్యూ ఇయర్ వేడుకల టికెట్స్ విక్రయాలు జరిగాయి. భద్రత, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక >>2

## గిరిజన మహిళలకు న్యూఇయర్ కానుక

### సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అరకులో బ్లడ్ బ్యాంకు

### డిసిఎం పవన్ కల్యాణ్ చొరవ

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన మహిళల్లో గర్భస్రావాలు, రక్తహీనత తదితర రుగ్మతలకు కారణమవుతున్న సికిల్ సెల్ ఎనేమియా నుంచి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటుకానుంది. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. పవన్‌కల్యాణ్ చొరవతో.. దాతల సహకారంతో నిర్మించనున్న ఈ భవనాన్ని నిర్మాణంఅనంతరం అరకు ప్రభుత్వఆసుపత్రికి అనుసంధానిస్తారు. >>2



## ఎంపిక చేసిన 'పెయిన్ కిల్లర్ల'పై కేంద్రం నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసిన పెయిన్ కిల్లర్లపై నిషేధంప్రకటించింది. వీటిలో ఎక్కువగా ఫిక్సెడ్‌డోస్ కాంబినేషన్స్(ఎఫ్డీసీ)లు అధికంగా ఉన్నాయి. భద్రతకోసమే ఈచర్యలు తీసుకున్నామని, ఓవర్‌డోస్ వల్ల దుష్ఫలితాలు ఎక్కువ వస్తున్నట్లు తేల్చింది. కేంద్ర ఔషధ ప్రామాణిక నియంత్రన సంస్థ (సిడిఎస్‌సివో), ఐసిఎంఆర్ సంస్థలు సిఫారసుచేసిన వాటిని ముందు పరిగణనలోనికి తీసుకుంది. వీటి అధిక వినియోగం మానవాళి జీవితాలకు ముప్పు తెస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 156 ఎఫ్డీసి మందులను నిషేధించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ ఇప్పటివరకూ 156 ఎఫ్డీసీల ఉత్పత్తి, అమ్మకాలపై నిషేధం విధించింది. వీటి కాంబినేషన్లు అసంబద్ధంగా ఉన్నట్లు తేల్చింది. ఎసిలోఫెనాక్ 50ఎంజి, పారాసిటిమాల్ 125 కాంబో మాత్రను, మెఫెనామిక్ యాసిడ్, పారాసిటమాల్ ఇంజెక్షన్, పారాసిటమాల్, ట్రమడాల్, తౌరిన్, కాఫీన్ కాంబినేషన్లను కూడా నిషేధించింది. అలాగే డెక్స్‌ట్రాప్రోపోక్సిఫైన్ కాంబినేషన్ దోసులను అమ్మకం, ఉత్పత్తి, పంపిణీ మొత్తం నిషేధం విధించినట్లు ప్రకటించింది. 12 ఏళ్లలోపు పిల్లలకు నిమ్సులైట్ 2011నుంచి నిషేధంలోనే ఉంచింది. 2025 తొలినాళ్లలో నిమ్సులైడ్ ఫార్ములేషన్లను పశుసంవర్ధక శాఖలో వినియోగానికి నిషేధించింది. ఈ మందుల్లో మత్తు ఉత్ప్రేరకాలు ఎక్కువ ఉన్నట్లు తేల్చారు. అలాగే డైక్లోఫెనాక్‌ను కూడా పశువులకు వినియోగించకూడదని తేల్చింది.

100 ఎంజికిపైబడి మానవాళికి ఇచ్చే నిమ్సులైడ్ ఫార్ములేషన్‌లపైనా ఐసిఎంఆర్ నిషేధంప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఉత్పత్తి, ఎగుమతులు వంటివి కొన్ని ఔషధాలపై విధించింది టాపెన్‌టాడాల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్లపై బ్యాన్ విధించింది. పశ్చిమాఫ్రికాలో వీటిపై నిరసనలు ఆందోళన వ్యక్తం కావడంతో ఐసిఎంఆర్ బ్యాన్‌చేసింది. పారాసిటమాల్‌మూలవనరు ఒక్కటే ఉన్న మాత్రలపై నిషేధం లేదు. భారత్‌లో వీటిని ఎక్కువ వినియోగిస్తారు. ఇవిభద్రతాపూర్వకమైనవేనని, ఎలాంటి దుష్ఫలితాలు లేవని తేల్చారు. జ్వరం, వొళ్లునొప్పులకు వీటిని నిర్దిష్టమైన డోసుల్లో మాత్రమే వాడాలి.

01-01pg2exHMNWJQE.qxd:01-01pg2exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1





బుధవారం బంగ్లాదేశ్‌లో ఖలీదా జియా అంత్యక్రియలకు హాజరైన విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్

# కొత్త జిల్లాల్లో పాలన మొదలు

>> మార్కాపురం జిల్లాకు ఇన్చార్జి ఎస్పీగా వి హర్షవర్ధన్ రాజు నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు ఎస్పీగా ఉన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా జెసిగా ఉన్న రోనంకి గోపాల కృష్ణను మార్కాపురం జిల్లా ఇన్ చార్జి జెసిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

**సిద్ధమవుతున్న అధికారిక భవనాలు :**

మార్కాపురం నూతన జిల్లాకు తాత్కాలిక కలెక్టర్ భవనాలు సిద్ధమవుతున్నాయి. తర్లుపాడు రోడ్డులోని వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తాత్కాలిక కలెక్టర్ కార్యాలయంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన కలెక్టర్ కార్యాలయాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇవాళ ప్రారంభించనున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచి ఏర్పాట్లు శరవేగంగా జరిగాయి. కార్యాలయం ప్రాంతాల్లో రహదారులు, పరిసరాలను శుభ్రం చేశారు. విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించారు. అక్కడ జరిగే పనులను అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మార్కాపురం జిల్లాకు ఇప్పటికే ప్రభుత్వం అధికారులను కూడా నియమించింది.



బుధవారం న్యూఢిల్లీలో 'గ్లోసరి ఆఫ్ రెవెన్యూ టరమ్స్'ను విడుదల చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# అభివృద్ధిలో అద్భుతాలు

>> డిసెంబర్ 30వ తేదీనే బ్యాంకుల నుంచి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విత్‌డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లా డీఆర్‌డీఏ పీడీలు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు..యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలో భాగంగా ప్రభుత్వం తరఫున భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు కూటమి కార్యచరణ చేపట్టిందన్నారు.. ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డిఎస్సీ నిర్వహించింది 15491 మందిని టీచర్లుగా రిక్రూట్ చేసింది. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డిఎస్సీని 2025లో అమలు చేసింది కూటమి సర్కార్. ఇదే కాకుండా... కానిస్టేబుల్ పోస్టుల నియామకాన్ని పూర్తి చేసిందని తెలిపారు. 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే శిక్షణ పొందే పోలీస్ కానిస్టేబుళ్లకు స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేసిందీ ఈ సంతవత్సరమే. ఇక గత ప్రభుత్వం వారసత్వంగా అప్పులనే కాదు.. చెత్తను కూడా అందించింది. దాదాపు 84 లక్షల టన్నుల చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి వైఎస్సార్సీ ప్రభుత్వం గద్దె దిగింది. ఈ చెత్తను పూర్తిగా తొలగించడమే కాకుండా...ఈ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేసేందుకు డిస్కంలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది పట్టణాభివృద్ధి శాఖ. ఇక గత వైఎస్సార్సీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పూర్తిగా నిరక్ష్యం చేయడంతో వేల కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఏడాది రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.1,000 కోట్ల కేటాయించింది కూటి సర్కారు. అలాగే మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.చరిత్రను తిరగరాసేలా పారిశ్రామికాభివృద్ధిసాధించామన్నారు.ఇక 2025 ఏడాదిలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టింది... చరిత్రను తిరగరాసే దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా ఐటీ, ఎఐ డేటా సెంటర్ తదితర రంగాల్లో కీలక పెట్టుబడులు వచ్చాయి. అడవితల్లి బాటలో తండాలకు రోడ్లు నిర్మిస్తున్నామని శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కుంకీ ఏనుగులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అమరజీవి జలధార పేరుతో 1.21 కోట్ల మందికి దాహార్తి తీర్చేలా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.3,050 కోట్లతో ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు సిఎం తెలియజేశారు. విద్య, వైద్యం, రవాణా తదితర రంగాల్లో పరిశోధనలతో పాటు ఇతర అంశాల్లో వినియోగంకోసం ఏర్పాటు అవుతున్న అమరావతి క్వాంటం వ్యాలీకి ఈ యేడాదే అడుగులుపడ్డాయి. రూ. 50 వేల కోట్లకు పైగా వ్యయంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయన్నారు.నూతన సంవత్సరంలో మనం క్వాంటం కంప్యూటస్ సెంటర్ ఏర్పాటు శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు.నేడు పింఛన్లు అందుకున్న లబ్దిదారులు అందరికీ మరోసారి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూఇయర్ సంబరాలు

>> ఫోకస్‌తో యువత, కుటుంబాలకు అనువైన హై ఎనర్జీ సెలబ్రేషన్ నైట్ నిర్వహిస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలుసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాత్రి 12గంటలకు బందర్ రోడ్‌లో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కేక్ కట్ చేయనున్నారు.

**ఎకో స్పేస్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**

నగరంలోని పటమట శాంతినగర్ ఎకో స్పేస్ అపార్ట్‌మెంట్స్‌లో బుధవారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు కుటుంబ సభ్యులతో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి 2026 కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి భారంగా వీడ్కోలు పలికారు. వేడుకల సందర్భంగా చిన్నారులు, మహిళల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుక కోసం పిల్లలు, పెద్దలు నృత్య దర్శకుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ పొందగా, నిపుణుల స్థాయిలో ప్రదర్శనలు సాగాయి. పిల్లలు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించగా, మహిళల సాంస్కృతిక నృత్యాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. యువతీ యువకులు పాటలు, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహం నింపారు. అపార్ట్ మెంట్ ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, విద్యుత్ దీపాల అలంకరణతో కళకళలాడగా, నివాసితులు పరస్పరం నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దలుమాట్లాడుతూ, కొత్త సంవ త్సరం అందరికీఆరోగ్యం, ఆనందం, సుఖసమృద్ధులు అందించాలని ఆకాంక్షి ం చారు. అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యత, స్నేహబంధం మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు లక్ష్మి నారా యణ, ప్రభాకరరావు, ఆంజనేయులు, కవిత, రమాదేవి, జయరాణి తెలిపారు.

# 'పిఎం శ్రీ'పై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని సూచన

## సిఎస్‌లతో మోడీ వీడియో కాన్ఫరెన్స్

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** 'పియం శ్రీ' (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. వివిధ జాతీయ ప్రాజెక్టులు, పియం శ్రీ తదితర అంశాలకు సంబంధించి బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతికి సంబంధించి 50వ వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకమైన పియం శ్రీని విజయవంతంగా అమలు చేయడం ద్వారా పాఠశాలలను ఆధునికీకరించి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్ఇపి 2020)కి అనుగుణంగా నమూనా పాఠశాలలుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, ఆధునిక వసతులు కల్పించడం ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు సమకూర్చడం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, డిజిటల్ విద్య, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

అదే విధంగా నాణ్యమైన విద్య అందించడం ఎన్ఇపి2020 (జాతీయ విద్యా విధానం) అమలులో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని ప్రధానమంత్రి మోడి స్పష్టం చేశారు. డిజిటల్ మరియు గ్రీన్ స్కూల్స్ అభివృద్ధి స్మార్ట్ క్లాసులు, డిజిటల్ ల్యాబ్స్ ఆధునిక సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడలు, ఆర్ట్స్, వోకేషనల్ ఎడ్యుకేషన్‌ను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల సదుపాయాలు (సోలార్, నీటి సంరక్షణ), విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్‌మెంట్. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపికైన పాఠశాలలను పియం శ్రీ స్కూల్స్‌గా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం వల్ల విద్యా ప్రమాణాల మెరుగుదల, గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోడి స్పష్టం చేశారు. అంతేగాక భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి ఈ పియం శ్రీ పథకం ఎంతగానో దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పియం శ్రీ పథకం కింద 935 పాఠశాలలు ఎంపిక కాగా వాటిని అన్ని విధాలా మెరుగైన రీతిలో అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ సాంకేతికతతో కూడిన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఈపథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలన్నిటికి పక్కా భవనం, విద్యుత్ సరఫరా ఉండేలా చూడడంతో పాటు బాలికలు, బాలురకు వేరువేరు మరుగుదొడ్లు, సురక్షితి మంచినీటి సౌకర్యం, ప్రత్యేక హ్యాండ్ వాషింగ్ సౌకర్యం, గ్రంథాలయం, క్రీడాపరికరాలు వంటివి ఉండేలా చర్యలు తీసు కుంటున్నట్టు తెలిపారు. అదే విధంగా ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్, ప్లే గ్రౌండ్, ఉపాధ్యాయులు, విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేసి వారి హాజరును చైల్డ్ ట్రాకింగ్ సాఫ్ట్ వేర్ ద్వారా ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడం వంటి ఏర్పాట్లు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో పియం శ్రీ పథకాన్ని విజయవతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధానికి సిఎస్ విజయానంద్ వివరించారు. ఈవీడియో సమావేశంలో ఎస్పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 21మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 21మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఏక కాలంలో ఆదేశాలు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఒకే మండలంలో పనిచేసిన తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, ఇద్దరు ఆర్ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయరు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల మొత్తం 21 మందిపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

2020 సెప్టెంబరు 2వ తేదీన అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు అక్కడ పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అప్పట్లో అక్కడ పనిచేస్తున్న తహసీల్దారు సుధాకర్ ప్రస్తుతం పదవీ విరమణ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే ప్రైవేటు వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారు. అతనికి నెలవారీ జీతం చెల్లిస్తున్నట్లు కూడా వెల్లడైంది. డిప్యూటీ తహసీల్దార్ (డిటి), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) హాజరు రిజిస్టర్ నిర్వహించడంలో, పాస్‌పుస్తకాల పంపిణీ చేయడంలో, మీసేవ దరఖాస్తులు నిర్వహించడంలో విఫలమైనట్లు తేలింది. బీరువా, చేతి సంచుల్లో నగదును కూడా గుర్తించారు. పట్టాదారు పాసుపుస్తకాలను పెట్టెలో పెట్టి, రిజిస్టర్‌లో నమోదు కూడా చేయలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని కనీసం డౌన్‌లోడ్ కూడా చేయకుండానే గడువు ముగిసే సమయంలో తిరస్కరించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలకు కూడా నగదు వసూలు చేస్తున్నట్లు తేలింది. రికార్డులు సరిగా నిర్వహించడం లేదని గుర్తించడంతో ఆధారాలతో కేసు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. ఆకస్మిక తనిఖీల్లో నాలుగు చోట్ల క్రిమినల్ కేసులు ఎసిబి అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. నవంబరు 5, 6 తేదీల్లోను కూడా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఎసిబి గత నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీల దర్యాప్తు కొనసాగించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. గత కొద్దిరోజుల కిందట విశాఖలోని కొందరు ఉద్యోగుల ఇళ్లల్లో తనిఖీలు చేయగా భారీగా స్థిర, చరాస్తులను గుర్తించారు.

సూపర్ బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న బి.ఆనంద్‌కుమార్ ఇంట్లో సుమారు రూ.కోటి విలువైన ఆస్తులను అనిశా అధికారులు గుర్తించారు. అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్న త్రిపురగిరి సుధారాణి ఇంట్లో దాదాపు రూ.కోటి విలువైన స్థిర, చరాస్తుల పత్రాలను కనుగొన్నారు. సబ్‌రిజిస్ట్రార్ మోహన రావు ఇంట్లోనూ స్థిరాస్తులు, మోటారు వాహనాలకు సంబంధించి పలు ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఎసిబి రోజంతా జరిపిన తనిఖీల్లో కొంత నగదు, బంగారు ఆభరణాలు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# గ్రేడ్ పెంపు

>> లోని మూడు మున్సిపాలిటీలు కదిరి, తణుకు, కొవ్వూరు మున్సిపాలిటీలను అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. ఈ మూడు మున్సిపాలిటీల్లో ప్రస్తుతం గ్రేడ్ 1లో ఉన్న తణుకును సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. అలాగే స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ హోదాకు పెంచారు. అలాగే గ్రేడ్ 3లో ఉన్న కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 1కు పెంచారు. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 8న కేబినెట్ భేటీ

>> వేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితరఅంశాలపై సమా వేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రజలకు డిసిఎం పవన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నామని తెలిపారు. 2026 క్యాలెండర్ ఇయర్‌లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

01-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం, పూర్వాషాఢ కార్తె
త్రయోదశి రా.10.22, రోహిణి రా.10.47,
వర్జ్యం : రా.3.45-తె.5.11
దు.ఉ.10.20-ఉ.11.05, 2) మ.2.48-మ.3.33
శుభసమయం : ఉ.5.15-6.10, సా.6.25-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.శ్రమ అధికం.

**వృషభం:** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీస అవసరాలకు లోటు ఉండదు. స్థలాలు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**మిథునం:** మిత్రులతోటి చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**సింహం:** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు, మానసిక ప్రశాంతత పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కన్య :** చేపట్టిన పనులలో అనేకమైన వాటిని విజయవంతంగా పూర్తిచేస్తారు. ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. వస్త్రలాభం.

**తుల :** నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం అందిస్తారు. ఇంటి బయటా మీదే పై చేయిగా నిలుస్తుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** సన్నిహితుల నుండి అతి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. ఒత్తిడుల నుండి బయట పడతారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. పాత బాకీలు వసూలై ఆర్థిక అవసరాలు తీరుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలు కొంత మెరుగుపడతాయి. భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వాహనయోగం.

**కుంభం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు.వినోదాలు పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోలవరం 87% పూర్తి

>> విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షి గా చేతులెత్తేసిన వైయస్సార్సీ ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83 నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టు లు నిర్ణీత కాల అవధిని నిర్ణయించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు న్యూఇయర్ కానుక

>> అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో కురిడీ గ్రామంలో నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఓ మహిళ సికిల్ సెల్ ఎనీమియా కారణంగా గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చింది. జన్యుపరంగా వచ్చే ఈ రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని వివరించింది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని ఆనాడు మాటిచ్చారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న పవన్ కల్యాణ్.. సికిల్ సెల్ ఎనీమియా నివారణ ఎలా? అనే అంశంపై వైద్య నిపుణులతో పలుసందర్భాల్లో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈవ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు పవన్ కల్యాణ్ నిర్ణయం ఉపశమనాన్ని ఇవ్వనుంది.

## షెడ్యూల్డ్ కులాల రుణాల లబ్ధిదారుల కోసం

# ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ద్వారా 11,479 మంది షెడ్యూల్డ్ కులాల రుణాలు లబ్ధిదారుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ.193.40 కోట్లు (ఎన్ఎస్ఎఫ్‌డిసి) రూ.,66.04 కోట్లు (ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి) నిధులతో రుణాలు గతంలో మంజూరు చేయబడ్డాయి. ఎపి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా.. జాతీయ ఎస్సీ కార్పొరేషన్, జాతీయ సఫారీ కర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకున్న రుణాలపై ఉన్న వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం మాఫీ చేసింది.తీసుకున్న రుణానికి సంబంధించిన అసలు మొత్తాన్ని 4 నెలల్లోపు చెల్లించాలి.మార్చిఏప్రిల్ 2026లోపు (ఉత్తర్వు తేదీ 31-12-2025 నుండి 4 నెలలు). ముగింపు గడువుగా నిర్ణయించారు. కోవిడ్19 మహమ్మారి ప్రభావం వల్ల లబ్ధిదారులు ఆర్థికంగా నష్టపోయి రుణాలను తిరిగి చెల్లించలేని స్థితిలో ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మరో వత్సరంలోకి..

>> మునకలయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో చిన్నా పెద్దా తేడాలేకుండా కొత్త సంవత్సర సంబరాల్లో మునిగిపోయారు. ఢిల్లీ, చండీగఢ్, లక్నో, పాట్నా, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కత్తా, భువనేశ్వర్ రెండు తెలుగు రాష్ట్రాల్లోకూడా కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. భారత్‌లో 31వ తేదీ అర్ధరాత్రి దాటాక కొత్తసంవత్సరంలోకి వస్తుంటేప్రపంచంలో ఇప్పటికే కొన్ని దేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. ఆసియా పసిఫిక్‌ప్రాంతంలోని చిన్న ద్వీపకల్పం కిరిబాటి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. మన అసెంబ్లీ నియోజకవర్గం కంటే చిన్నది అయిన ఈ దేశంలోనే కొత్తసంవత్సరం 2026 ప్రారంభం అయింది. ఆ తర్వాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌ప్రజలు కూడా కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేకులు కోసి పంచిపెట్టుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చడం, రంగురంగుల విద్యుద్దీప కాంతులతో దేశాలన్ని ధగధగలాడిపోయాయి, హవాయికి దక్షిణం, ఆస్ట్రేలియాకు ఈశాన్యంలో ఉన్న కిరిబాటిలో జనాభా కూడా 1.16 లక్షలు మాత్రమే. కిరిబాస్ అని స్థానికంగా పిలుచుకుంటారు. 1979లోనే స్వాతంత్ర్యం పొందిన ఈ దేశంలో బాలభానుడి కిరణాలు మన దేశ కాలమానంప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే ప్రారంభం అయ్యాయి. ఇలా ఒక్కోదేశం ఒక్కో సమయం దాటగానే నూతన సంవత్సరంలోకి ప్రవేశించాయి. ఆస్ట్రేలియాలో సాయంత్రం 6.30 గంటలకు, జపాన్, ఉత్తరకొరియా, దక్షిణ కొరియాల్లో భారత కాలమానం ప్రకారం 8.30 గంటలకు నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం అయ్యాయి, అలాగే చైనా, మలేసియా, సింగపూర్, హాంకాంగ్, ఫిలిప్పీన్స్‌లో మన కాలమానం రాత్రి 9.30 గంటలకు, థాయిలాండ్,వియత్నాం, కాంబోడియాలు మన టైంను అనుసరించి రాత్రి 10.30 గంటలకు అక్కడ కొత్తసంవత్సరంలోకి ప్రవేశించాయి. అలాగే భారత్ తర్వాత 43 దేశాలు ఒకేసారి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతాయి. వాటిలోజర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపాదేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. చిట్టచివరి దేశంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేది అమెరికా సమోవా ద్వీపదేశం మాత్రమే.

**భారీ బందోబస్తు....**

కొత్త సంవత్సర వేడుకల మాటున ఎలాంటి ఉగ్ర చర్యలు, లేదా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు భారీ సంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లుచేసారు. వేలాదిమందిని నియమించి ప్రధాన రోడ్లు, కూడళ్లలో గస్తీలు ముమ్మరంచేసారు. ఎలాంటి విపత్కరపరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు వీలుగా దేశరాజధానిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసారు. వీటికితోడు ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కూడా అప్రమత్తం చేసారు. అదేవిధంగా కొత్తసంవత్సరం అంటేనే మందు చిందులు మామూలే. పబ్బులు, రిక్రియేషన్‌క్లబ్బులు, ఫామ్ హౌస్‌లలో పార్టీలతో ఎంజాయ్‌చేయడం ఆనవాయితీ. ఈసారి కూడా మితిమీరి మద్యంసేవించి అల్లర్లకు పాల్పడితే జైలు తప్పదన్న హెచ్చరికలతో ఎక్కడికక్కడ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

# 'మనమిత్ర'లో ద్రవిడ యూనివర్సిటీ ఫలితాలు

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం మొట్టమొదటి సారిగా యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు విడుదల చేయనుంది. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు తెలియజేశారు. గురువారం ఉదయం 10 గంటలకు సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విడుదల చేయనున్నారు. తద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు విడుదల చేసిన మొట్టమొదటి యూనివర్సిటీగా ద్రవిడ యూనివర్సిటీ గుర్తింపు పొందనుంది. సెమిస్టర్ ఫలితాల కోసం విద్యార్థులు తమ మొబైల్ ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చని తెలిపింది.



## ద్రాక్షారామంలోని శివలింగం ధ్వంసం ఘటనపై సిఎం అసహానం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పంచారామ క్షేత్రంలో ఒకటైన ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయం బయట స్వామివారి కొలను వద్దనున్న శివలింగాన్ని ఆగంతకులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. శివలింగాన్ని ధ్వంసం చేయడంపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై తాను జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో పాటు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు సీఎంకు మంత్రి ఆనం వివరించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు అంశాన్ని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర గోపురం సప్తగోదావరి నది ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని ధ్వంసం చేసినట్లు నిన్న ఉదయం స్థానికులు గుర్తించడంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హుటాహుటిన ద్రాక్షారామకు చేరుకుని ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు రప్పించి.. ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,డిసెంబరు 31,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన అంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం,ఆనందం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టిగల నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి అన్నారు.పాలనలో పారదర్శకత,ప్రజల అవసరాలకు ప్రాధాన్యం,సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య,వైద్య,మౌలిక సదుపాయాలు, ఉపాధి రంగాల్లో సీఎం పాలనలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. రైతులకు ఆర్థిక భరోసా,యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, పేదలకు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో 2026సంవత్సరం రాష్ట్రానికి స్వర్ణయుగంగా మారుతుందని,సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తంచేశారు.

# 'వైకుంఠ' దర్శనానికి కొనసాగుతున్న భక్తులు

### - ఆన్‌లైన్ టోకెన్ ఉన్నవారికే దర్శనం కల్పిస్తున్న టిటిడి



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా రెండవరోజు బుధవారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో ఇడిప్ స్లాట్ టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగు రాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు కూడా ఉన్నారు. వీరంతా ఆయారోజుల దర్శనాలకు సంబంధించి తిరుమలకు చేరు కుంటున్నారు. ఇలా కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చక్కగా ఏర్పాట్లు చేశారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజువారీగా 70వేలమందివరకు భక్తులకు దర్శనం చేయించేలా టోకెన్లు,విఐపి బ్రేక్ దర్శనాలు సదుపాయం కల్పించినా సరాసరి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని వైకుంఠద్వారంలో దర్శించుకోగలుగు తున్నారు. బుధవారం సాయంత్రం వరకు 41వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా ఆలయ వర్గాలు చూశారు. జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరంలో కూడా (నేడు)తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వారం తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తుల సంఖ్యను గమనిస్తే పదిరోజులపాటు సరాసరి 7.50లక్షలమందికిపైగా వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా స్పష్టమవుతోంది. ఇంకా తిరుమలలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డుసభ్యులతో కలసి ఆలయంలోపల క్యూలైన్‌లో భక్తులను పలకరించి దర్శనం వివరాలు, కంపార్టుమెంట్లలో కల్పించిన సౌకర్యాలు, లడ్డూ కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ లైన్లు తనిఖీ చేశారు. స్వయంగా భక్తులతో మాట్లాడి సౌకర్యాలపై, సేవలపై అడిగి తెలుసుకున్నారు. భక్తులు సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు 4.80లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామని, భక్తులకు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు. భక్తులు సంయమనంతో స్వామివారి దర్శనం.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వాదశిన చక్రత్తాళ్వార్‌కు పవిత్ర చక్రస్నానం

### - పుణ్యస్నానాలతో పునీతులైన భక్తులు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠద్వాదశి పర్వదినాన బుధవారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్ చక్రస్నాన మహోత్సవం జరిపించారు. బుధవారం తెల్లవారు జామున విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలా చరించారు. శ్రీభూవరాహ స్వామి ఆలయం ముఖమండపంలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం చేశారు. అనంతరం వివిధ పాశురాలను చిన్నజియ్యర్‌స్వామి పఠించారు. చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. శేషాచలంలోని 66కోట్ల తీర్థాలలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనది.ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు పాల్గోన్నారు.

# రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు



**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దర ఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటి కప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసి లకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడిలేమల్లెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం. 114/2025-26, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 24.12.2025
అనకాపల్లి (R&B) డివిజన్‌లో రూ.15.10 లక్షల మొత్తానికి 01 పని నిమిత్తం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 05.01.2026 మ.3.00 గం. నుండి 22.01.2026 మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి
DIPR.No.18597/CL/Advt/1/1/2022-23, తేది: 31.12.2025

PUB/1674
పత్రికా ప్రకటన
భారత ప్రభుత్వం
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
రైల్వే భద్రతా కమిషన్
29.12.2025న విజయవాడ (BZA) డివిజన్ యొక్క VSKP BZA సెక్షన్‌లో ఎలమంచిలి (YLM) స్టేషన్ వద్ద TR NO. 18189 (TATA-ERS) UP ఎక్స్‌ప్రెస్‌పై అగ్ని సంఘటనకు సంబంధించిన విషయమై చట్టబద్ధమైన విచారణ చేపట్టబడుతుంది.
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి సికింద్రాబాద్, దక్షిణ మధ్య రైల్వే రైలు భద్రతా కమిషనర్ శ్రీమతి మాధవి, పై సంఘటనకు సంబంధించిన చట్టబద్ధమైన విచారణను 31.12.2025 మరియు 01.01.2026న "ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (ETTC), విజయవాడ" వద్ద నిర్వర్తిస్తారు.
పై ప్రమాదానికి సంబంధించిన ఎరుకగల ప్రజానీక సభ్యులు మరియు అక్కడితో సంబంధించిన ఆ విషయాలతో తెలిసినవారు మరియు సాక్ష్యం ఇవ్వదలచిన కోర్కెగల వారు విచారణ యొక్క తేదీన పై ప్రదేశం వద్ద ఆ విధంగా చేయవచ్చును. లేదా ఈ క్రింది అధికారయుత చిరునామాకు ఆమెకు లిఖితపూర్వకంగా వ్రాయవచ్చును.
ది కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, సౌత్ సెంట్రల్ సర్కిల్, రైల్ నిర్మాణ్ భవన్, సరోజినీ దేవీ రోడ్, సికింద్రాబాద్ 500025 లేదా వారిని ఫోన్ నంబర్ 040-27820104 పై కాంటాక్ట్ చేయవచ్చును.
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
వారిచే జారీ చేయబడింది
దక్షిణ మధ్య రైల్వే
A2130

# ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే 'కౌశలం'

### 24 లక్షల మందికి ఉపాధి కల్పించే దిశలో పోర్టల్

### నాలుగు నెలల్లోనే ఉద్యోగాలు లభించే అవకాశం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.ఇంజినీరింగ్ పూర్తి వచ్చే విద్యార్థులకు,ఇప్పటికే ఇంజినీరింగ్ చేసి ఉన్నవారికి నాలుగు నెలల్లో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా ఒక ఐటీ శాఖ ప్రణాళిక రూపొందించింది. అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు, జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా కౌశలం పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. కౌశలంపై ప్రచారానికి జనవరి మొదటి వారంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పుణె, ఢిల్లీ నగరాల్లో రోడ్ షోలు నిర్వహిస్తాం. ఐటీ కంపెనీలు, అగ్రిగేటర్లకు పోర్టల్ గురించి వివరిస్తాం. ఆయా కంపెనీల హెచ్‌ఆర్ మాడ్యూల్, ఐటీ శాఖ మాడ్యూల్‌ను అనుసంధా నిస్తున్నాం. తద్వారా పోర్టల్‌లో డేటాను కంపెనీలు సులువుగా వాడుకోవచ్చు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) డేటాతోనూ పోర్టల్‌ను అనుసంధానిస్తాం. దీనివల్ల కౌశలం పోర్టల్‌లో నమోదైన వారికి ఏదైనా కంపెనీ, అగ్రిగేటర్ ఉద్యోగం కల్పిస్తే, ఆ సమాచారం అందుతుంది' అని ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని తెలిపారు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ఇంజినీరింగ్ పూర్తిచేసి, చిరుద్యోగులుగా, నిరుద్యోగులుగా నిరుద్యోగులుగా ఉన్నవారిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. సాంకేతిక నైపుణ్యాలు లేనివారికి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. స్కిల్ కంపెనీలనూ పోర్టల్‌కు అనుసంధానించి, వారిద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానంలో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తారు. రానున్న 4 నెలల్లో ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపట్టనుంది. తర్వాత వారికి కంపెనీలతో నేరుగా మాట్లాడుకునేలా చూస్తుంది. పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత ఐటీ జాబ్ ఫెయిర్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కౌశలం డేటాబేస్‌లోని అభ్యర్థులకు ఈ ఫెయిర్‌లోనే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించవచ్చు. అర్హులకు అక్కడికక్కడే ఉద్యో గాలు ఆఫర్ చేయొచ్చు. ఉన్న సుమారు 24 లక్షల మంది సమస్త సమాచారాన్ని అందులో ఉంచింది. నిరుద్యోగ యువత వివరాలను ఆర్టీజీఎస్‌లోని డేటాలేక్ ద్వారా సేకరించి, క్షేత్రస్థాయిలో అధికారులు ఇప్పటికే పరిశీలించారు.రాష్ట్రంలో ఇంజినీరింగ్ పూర్తిచేసి, ఎక్కడా ఉపాధి లభించని, ఒకవేళ ఉద్యోగం చేస్తున్నా అర్హతకు తగని వృత్తి(అండర్ ఎంప్లాయిమెంట్)లో ఉన్నవారిని ఐటీ శాఖ గుర్తించింది. ఆ వివరాలను కౌశలంలో అందుబాటులో ఉంచింది. ప్రైవేటు కంపెనీలు తమ అవసరాలకు సరిపడా స్కిల్స్ ఉన్నవారిని అందులోంచి ఎంపిక చేసుకోవచ్చు. ఉద్యోగాలు కల్పించే కంపెనీలు, నైపుణ్య శిక్షణ ఇచ్చే సంస్థలు, టెస్టింగ్ ఏజెన్సీలు, అభ్యర్థులు, అగ్రిగేటర్లను ఒకే వేదికపైకి తెచ్చేలా ప్రభుత్వమే ఓ సంస్థను ఏర్పాటు చేయడం విశేషం. పోర్టల్‌లో ఇంకా నమోదుకాని వారుంటే, నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చు. పోర్టల్‌లో నమోదైన ప్రతి ఒక్కరికీ ఐటీ శాఖ ఒక లాగిన్‌ను కల్పించింది. అందులో వారికి ఓ వెబ్‌పేజీ ఉంటుంది. లాగిన్ కాగానే సిస్టమ్ జనరేటెడ్‌గా వచ్చే హోంపేజీలో అభ్యర్థి, తండ్రి పేరు, కమ్యూనికేషన్ అడ్రస్, ఈమెయిల్ అడ్రస్, ఫోన్ నంబర్, విద్యార్హతలు, ధ్రువీకరణ పత్రాలు, కోర్సు ఉత్తీర్ణులైన సంవత్సరం.

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
Kakinada Municipal Corporation
'e' PROCUREMENT TENDER NOTIFICATION
Roc.No. 8977/2025/E4, Dt: 30-12-2025
Tenders invited through ap e procurement platform for **28 works with an estimated cost value of Rs. 411.61 Lakhs** from the eligible contractors.
**Last date and time for downloading for 13 works: Dt 20-01-2026 upto 10-00 AM**
**Last date and time for downloading for 15 works: Dt 27-01-2026 upto 10-00 AM** Further details can be seen at 'e' procurement market place @ **www.apeprocurement.gov.in**
**Request for Proposal (RFP) - Offline Tenders**
Kakinada Municipal Corporation invites offline tender Request for proposal from interested Agencies/Firms/Companies/ Individuals for
1 Beautification, Operation and Maintenance of Street Lighting Infrastructure and Traffic Safety Works for Jagannaickpur and NTR Bridges under Build-Operate- Transfer (BOT) Model in Kakinada Municipal Corporation.

| | |
|---|---|
| RFP issue Start Date and Time | : 01-01-2026 11.00 AM |
| Pre-Bid Meeting Date and Time | : 05-01-2026 at 04.30 PM |
| RFP issue End Date and Time | : 07-01-2026 up to 5.00 PM |
| RFP document receiving Date and Time | : 08-01-2026 up to 5.00 PM |
| Opening of Technical Bids Date and Time | : 09-01-2026 at 11.00 AM |

2. Development, Operation, Training and Skill Development for Water Sports, Kayaking Club and Allied Activities in the Boat Club Park of Kakinada Municipal Corporation under Public Private Partnership (PPP) Mode
3. Development, Operation, Training and Skill Development for Water Sports, Kayaking Club and Allied Activities in the Vivekananda Park of Kakinada Municipal Corporation under Public Private Partnership (PPP) Mode
4. Development, Operation & Maintenance of Theme Park (Sri Inti Satyanarayana Memorial Park) in Kondayyapalem Stretch Kakinada, under Public-Private Partnership (PPP) Mode in Kakinada
5. Development, Operations & Maintenance of Convertible Indoor Stadium and Park at Suresh Nagar, Kakinada on Public Private Partnership (PPP) mode in Kakinada Municipal Corporation
6. Establishment, Operation & Maintenance of Kayaking Club and Water Sports Training Centre with Allied Activities in an extent of four (04) Acres at NTR Beach, Kakinada on Public Private Partnership (PPP) mode at Suryaraopeta in Kakinada Rural.

Interested agencies who is having financial capability and technical competency to perform this assignment may offer their bid and the detailed Request for Proposal (RFP) document can be obtained from the 0/0 Superintending Engineer, Kakinada Municipal Corporation by paying Rs.10,000/- for each individual work in **Sl No. 1 to 5** which is non- refundable in the form of DD drawn in favor of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Kakinada., for work in **Sl No.6** pay Rs. 10,000/- non-refundable in the form of DD drawn in favor of The Managing Director, Kakinada Smart City Corporation Limited.

| | |
|---|---|
| RFP issue Start Date and Time | : 01-01-2026 11.00 AM |
| Pre-Bid Meeting Date and Time | : 12-01-2026 at 04.30 PM |
| RFP issue End Date and Time | : 20-01-2026 up to 5.00 PM |
| RFP document receiving Date and Time | : 21 -01-2026 up to 5.00 PM |
| Opening of Technical Bids Date and Time | : 22-01-2026 at 11.00 AM |

For any Queries Contact: 0/0 Superintending Engineer, Kakinada Municipal Corporation in working hours.
**Mobile No: 9959799135, 9849906516, Mail: kmcengineeringsection@gmail.com**
Sd/- xxxxxx,
Commissioner(FAC), Municipal Corporation, Kakinada

# టిటిడి కొనుగోళ్ల వ్యవహారాలపై అవగాహన లేదు

### - నెయ్యిసరఫరాలో అవకతవకలపై ఎలాంటి సమాచారం లేదు : టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో తాజాగా సిబిఐ సిట్ అధికారులు మళ్ళీ దర్యాప్తు కొనసాగిస్తున్నారు .కల్తీ నెయ్యి వ్యవహారంలో బుధవారం ఉదయం నెల్లూరులోని ఆమె నివాసంలో సిట్ అధికారులు వెళ్ళి ఎంఎల్ఎ, టిటిడి బోర్డు సభ్యురాలు(గత పాత బోర్డులోనూ సభ్యురాలుగా కొనసాగిన)వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని విచారణ చేశారు. సుదీర్ఘంగా ఆమెను పలు అంశాలపై విచారణ చేసి సమాచారం రాబట్టారనేది తెలుస్తోంది. గత బోర్డులో నాలుగునెలలపాటు టిటిడి కొనుగోళ్ళ కమిటీలో సభ్యురాలిగా ఆమె కొనసాగారు కూడా. తనకు టిటిడి కొనుగోళ్ళకు సంబంధించిన వ్యవహారంలో పూర్తిగా అవగాహన లేదని చెప్పినట్లు సమాచారం. ఇప్పుడు కల్తీనెయ్యి వ్యవహారంలో మళ్ళీ దర్యాప్తు జోరుగా మొదలుపెట్టారు. సిట్ అధికారులు బుధవారం ఉదయం నెల్లూరులోని ఆమె ఇంటికి చేరుకుని ప్రత్యేక బృందం పూర్తిగా రోజంతా సుదీర్ఘంగా ప్రశ్నలు సంధించారు. టిటిడిలో ఆమె బోర్డు సభ్యురాలుగా పాత్ర, కొనుగోళ్ళ విధా నాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆమె బోర్డు సభ్యురాలుగా కొనసాగి కొనుగోళ్ళ కమిటీలోనూ నాలుగునెలలుపాటు సభ్యురాలిగా ఉన్నట్లు తేల్చారు. ఆ సమయంలో కమిటీ పనితీరు, మిగిలిన సభ్యులు గురించి ఆరాతీసి కొంత సమాచారం రాబట్టినట్లు తెలిసింది. కొనుగోళ్ళపై ఎవరి నిర్ణయాలు మేరకు ఆమోదం తెలిపేవారని సమాచారం సేకరించడం విశేషం. టిటిడిలో కొనుగోళ్ళ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో తాను కలుగజేసుకోలేదని, అవగాహన లేదని చెప్పినట్లు తెలిసింది. ఆరున్నరేళ్ళక్రిందట జరిగిన విషయాలను ఇప్పుడు గుర్తుచేసుకోవడం కష్టమని కూడా ఆమె సిట్ అధికారులకు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. నెయ్యి సరఫరాలో అవకతవకలు గురించి అప్పట్లో తనకు ఎలాంటి సమాచారం అందలేదని స్పష్టం చేయడం విశేషం. ఇప్పుడు సిట్ దర్యాప్తులో ఇంకెందరి పేర్లు తెరపైకి రానున్నాయనేది మాత్రం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

## సిఎం చంద్రబాబు ఎసిబి కోర్టు తీర్పు పత్రాలు వెల్లడించాలంటూ హైకోర్టులో పిటిషన్

### - కేసు వివరాలను సమర్పించమని రాష్ట్ర సిఐడికి హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో నమోదైన కేసుల తీర్పు ప్రతులను పొందేందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించమని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది. అనంతరం, విచారణను వారం రోజుల వరకు వాయిదా వేసింది. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్ సంబంధిత కేసులు నమోదు చేసింది. వీటిలో ఫైబర్ నెట్ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు రద్దు చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కూడా సీఐడీ మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్‌ని కారణంగా చూపుతూ నోటీసు జారీ చేసింది.

## ఎస్వీగోశాలకు ఎండు గడ్డి విరాళం

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ఎస్వీగోశాలలో ఉన్న గోవులకు అవసరమైన ఎండుగడ్డిని టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ విరాళమిచ్చారు. 8లారీల ఎండుగడ్డిని ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవిఎస్ శివకుమార్‌కు బుధవారం అందజేశారు. తన కుటుంబసభ్యులతో కలసి జ్యోతులనెహ్రూ పశుగ్రాసాన్ని ఎస్వీగోశాల డైరెక్టర్‌కు అందించి, మూగజీవులకు ఆహారం అందించాలనే సంకల్పంతో కాకినాడ నుండి పశుగ్రాసాన్ని శ్రీనివాసా సేవాట్రస్ట్, జ్యోతుల నెహ్రూ ట్రస్ట్ నుండి తీసుకువచ్చి ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. టిటిడికి చెందిన మూడు గోశాలలకు ఎండుగడ్డిని త్వరలో అందజేస్తామని తెలిపారు. పలమనేరులోని గోశాలకు కూడా పంపాలని కోరారు.

## నరేగా చట్టాన్ని మార్చి కేంద్రం పేదల పొట్టకొడుతోంది: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషితో, కాంగ్రెస్ హయాంలో ఈ చట్టానికి బీజం పడిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని ప్రధాని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గత 20 ఏళ్లలో ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు వచ్చాయని, పేదలకు అండగా నిలిచిన ఈ పథకానికి మోదీ ప్రభుత్వం ఖివీబీ జీ రామ్ జీఖి పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం తూట్లు పొడుస్తోందని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టానికి, బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధిని హక్కుగా కాకుండా, కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్చారని ఆమె మండిపడ్డారు. గ్రామసభలకు ఉండాల్సిన నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టారని, 100 రోజుల పని దినాలను కుదించి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 60 రోజులు పని లేకుండా చేయడం, ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పించడం వంటి నిబంధనలు పేదలకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తెచ్చిందని విమర్శించారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
విశాఖపట్నం బ్రాంచ్ :- సవిత ఎడిఫిస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అలెన్ సొల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003.
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
ఇది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క అనుగుణంగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీ(లు)న సంబంధిత రుణగ్రహీత/లు ప్రతీ ఖాతా ఎదురుగా పేర్కొన్న రుణ బాకీ సొమ్మును సదరు నోటీస్/లు అందిన తేదీ నోటీస్(లు) నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేసారు. రుణగ్రహీత/లు రుణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొనబడిన తేది(లు) ప్రకారం సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ల క్రింద అతనికి/ఆమెకు సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తి(లు) స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు) ప్రత్యేకంగానూ మరియు సాధారణ ప్రజానీకానికీ ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించినా రుణం ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్మును దాని వడ్డీతోసహా PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జికి లోబడి ఉండునని తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా ఆస్తి/లు యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| HOU/VSKP/0919/746451, B.O:: విశాఖపట్నం | శ్రీమతి ఆదిమూలం విజయలక్ష్మి D/o. ఎ. కామరాజు డి.నెం. 10 31 47, బానోజీ నగర్, రామాలయం దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530002. వద్ద కూడా అందుబాటులో: D.No. 47 10 20/26,3వ అంతస్తు ద్వారకా ప్లాజా, రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. శ్రీ చొక్కాకుల ప్రసాద్ రావు H/o. ఆదిమూలం విజయలక్ష్మి డి.నెం. 10 31 47, బానోజీ నగర్, రామాలయం దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530002. వద్ద కూడా అందుబాటులో: శ్రీ అయ్యప్ప ఎ మొబైల్ మార్ట్, సీతమ్మపేట దగ్గర, సెనెరా స్టోర్స్ పక్కన, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. ఇద్దరూ వద్ద కూడా అందుబాటులో: ఫ్లాట్ నెం 202, మొదటి అంతస్తు, వసుంధర ఆర్కేడ్ 2, లక్ష్మీపురం, గొల్లపిల్లాసిపాలెం, డి.నెం 96 25, LIC కాలనీ, హనుమాన్ దేవాలయం దగ్గర, లక్ష్మీపురం గ్రామం, సుజాతా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530051. | 10.10.2025 | రూ. 37,28,110.20 (రూపాయలు ముప్పై-ఏడు లక్షల ఇరవై-ఎనిమిది వేల ఒక వంద పది మరియు ఇరవై పైసలు మాత్రమే) 09.10.2025 నాటికి | 29.12.2025 (సింబాలిక్‌గా స్వాధీనం) | విశాఖపట్నం, పెందుర్తి SRO మరియు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలో LIC కాలనీ, గొల్లపిల్లా పాలెం. ఏరియా వద్ద ఉన్న లక్ష్మీపురం గ్రామం యొక్క సర్వే నం.93/3వ కవర్ "వసుంధర ఆర్కేడ్-2" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో, 80 చ.అ. కొలత కార్ పార్కింగ్ మరియు అసెట్ నం. 1086478940, ఇ.నం.8-96/25 కలిగిన మొదటి అంతస్తులో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలిపి) 1350 చ.అ. యొక్క బిల్టప్ ఏరియాతో ఫ్లాట్ నం.202తో కలిపి మొత్తం విస్తీర్ణం యొక్క 478.22 చ.గ.లలోని అవిభాజ్య అనిర్దేశిత వాటా అయిన 46.27 చ.గ. లేదా 40.359 చ.మీ. యొక్క విస్తీర్ణం కొలత స్థలం మొత్తం ఆరంతా. మరియు మొత్తం ఆస్తి సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: VUDA అనుమతి గల 30 అ. రోడ్, దక్షిణం: ప్రస్తుతం ఉన్న వసుంధర ఆర్కేడ్-1, పడమర: పార్క్ స్థలం, ఉత్తరం: పార్క్ స్థలం, మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.202 యొక్క సరిహద్దులు: తూర్పు: మెట్లవరుస, కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం: బహిరంగం, పడమర: బహిరంగం, ఉత్తరం: బహిరంగం |

ప్రదేశం:- విశాఖపట్నం, తేది: 29.12.2025 అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

మనం ఎప్పుడూ ఏదో ఒకటి ఆశిస్తూనే ఉంటాం. ఆశ నెరవేరినా నెరవేరకపోయినా మనిషిలో ఆశ చావదు. ఒక ఆశ నెరవేరితే మరొకటి ఉంటుంది. జీవితమే ఆశల వల. అదే దు:ఖానికి కారణం.

-సెసిల్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం

బాధపడుదే తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళన బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధపడతారే తప్ప తమను దగాచేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా సకాలంలో యూరియా లాంటిఎరువులు సరఫరా చేయడంలో పాలకపెద్దలు విఫలమైనా నకిలీ, నాసిరకం క్రిమిసంహారక మందులతో మోసపోయినా తమ కర్మకు తాము బాధపడుతూ మనోరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.అవి అక్కడక్కడ సమస్యలు వచ్చినప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సంఘటనలు లేవనే చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చిన పంటను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దేశవ్యాప్తంగా పరిశీలించినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచిఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్లు ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లోనూ దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకమో అయితే రైతులు కుప్పకూలిపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను దగా చేసిన వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తేలేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటలా వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాది యేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారులు దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా వాణిజ్య పంటలైన పత్తి, మిరప లాంటి విత్తనాలతో మోసపోయినప్పుడు రైతులు కోలుకోలేకపోతున్నారు. కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లోకి తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడంలేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బహిరంగంగానే జరుగుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా భారీఎత్తున ఈ నకిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచాయి. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈనకిలీ వ్యాపారులపై ఆధారపడడం తప్పడం లేదు. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ శాఖ అధికా రులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకుఇతర కారణాల కంటే అసలు విత్తన చట్టమే రైతులకంటే దళా రులకే ప్రయోజనకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. ఎట్టకేలకు ఇటీవల కేంద్రప్రభుత్వం ఈ చట్టంలో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా అభిప్రాయాలు సేకరిస్తున్నది. వాస్తవంగా మన దేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తననియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరీక్షించాల్సిన చట్టం 1986లో తీసుకువచ్చారు. ఎన్నిచట్టాలు తెచ్చినా, మరెన్ని నిబంధనలు విధించినా అవి విత్తన కంపెనీలకు, మరికొందరు దళారులకు ప్రయోజనకరంగా ఉన్నాయనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. మన దేశంలో అసలు విత్తనాలు ఎలా తయారు చేస్తున్నారు? వారికున్న వనరులు ఏమిటి? సిబ్బంది ఎంత?తదితర వివరా లేమీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, పర్యవేక్షించకపోవడంతో ఈ దురదృష్టపు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు, రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు లేకుం డాపోయాయి. ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతం విత్తనాల్లో మోసపోయినవారే ఉన్నారు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యమే కాదు కావల్సింది చేతల్లో చూపాలి. అందుకు ముందుగా రైతులకు రక్షణగా ఉండే విత్తన చట్టమే ఈ సంక్షోభానికి కొంత పరిష్కారం.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నాడ్ షా

# ప్రజావాక్కు



## ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ

**కోవిడ్**లాంటి విపత్కర పరిస్థితులలోను గ్రామీణ రైతులకు, పని చేసేవారికి బువ్వ పెట్టింది ఉపాధి. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు ఉపాధిహామీనే ఒకముఖ్యమైన మూల స్తంభంగానిలిచింది అయితే ఇప్పుడు తెచ్చిన బిల్ రాష్ట్రాల పైన కొంత భారం మోపుతున్నాయి. వాటిని తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఎలా ఎదురుకోవాలి? అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందు ఒక సలహా సంఘాన్ని ఫామ్ చేయాలి. అంత మాత్రమే కాదు గ్రామాలలో ఎక్కువగా కమ్యూనిటీ మొక్కల పెంపకంను చేపట్టాలి. దీనివల్ల ఎక్కువమంది ఒకే దగ్గరపనిచేయడానికి వీలు అవుతుంది. ఆ కమ్యూనిటీ స్థలాలలో పండ్ల తోటల పెంపకం, కురాగాయాల పెంపకం చేపట్టాలి.చిన్నగ్రామ పంచాయతీలకుఆర్థికదన్నుగా అదిఉపయోగపడుతుంది. ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణం చేసి, చేపల పెంపకం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగామ

## నిబంధనలతో ఎండిపోతున్న రైతు

**వ్యవసాయాన్ని**ఆదుకోవాలనే లక్ష్యంతోరూపొందిన మద్దతు ధరవ్యవస్థే నేడు రైతుకు భారంగా మారుతోందాఅన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సోయాబీన్‌రైతుల విషయంలో నాఫెడ్ అమలు చేస్తున్న నాణ్యతా నిబంధనలు ఈ సందేహాలకు బలం చేకూరుస్తున్నాయి.అకాలవర్షాల కారణంగా పంట తడిసి రంగు మారిందన్న కారణంతోనే ప్రభుత్వ కొనుగోళ్ల నుంచి రైతులను దూరం పెట్టడం ఎంతవరకు సమంజసం?రైతు పంటను పండిస్తాడుగానీ వర్షాన్ని ఆపలేడు. ప్రకృతి ప్రతికూల పరిస్థితుల వల్ల వచ్చిన నష్టానికి రైతునే బాధ్యుడిగా చేయడం విధానపరమైన లోపమే. వ్యవసాయం లాభసాటిగా లేకపోతే రైతు వ్యవసాయాన్ని వదిలివేయడం తప్ప మరొక మార్గం ఉండదు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## తీవ్ర శిక్షలు పడాలి

**ఇండియాలో** ప్రతిఎనిమిది నిమిషాలకు ఒకచిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా. వాళల్లో చాలా మంది ఆచూకీ ఎప్పటికీ తెలియట్లేదు. అభం శుభం తెలియని పిల్లలను అపహరించి సొమ్ము చేసుకుంటూ, కన్నవారికి గర్భశోకం మిగుల్చుతున్న కిరాతకుల్ని కనిపెట్టి, కటకటాల వెనక్కి నెట్టి, తీవ్ర శిక్షలు పడేలా చేయాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

## ప్రమాదకరంగా ప్లాస్టిక్

**ప్రస్తుత** కాల వాతావరణం, పర్యావరణ రక్షణకు ప్లాస్టిక్,పాలిథిన్ సంచుల విపరీత వినియోగం చాలా ప్రమాదకరంగా ఉన్నది.ప్రభుత్వం లేక సంస్థలు వాటివాడకం తగ్గించాలని ప్రచారం బాగానే ఉంటోంది. విక్రయాల్లో వాడిన వారు వారి వ్యాపారం కోసం వాడకం జరుగుతున్నది. ప్రజలు సదుపాయం కోసం తెలిసినా వాడుతున్నారు. సంచుల విషయంలో ప్రత్యామ్నాయ ఇతర పదార్థాలతో చేసిన ఉత్పత్తులను కేవలం కొన్ని చోట్ల స్వల్పంగా ప్రదర్శనలేక పరిచయం వరకే పరిమితం అవుతున్నది. పూర్తి స్థాయిలో పరిష్కారంకోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ కొత్తరకం సంచులు లేక మెటీరియల్ తయారీని దేశస్థాయిలో పెంచాలి. ఉత్పత్తి కోసం పరిశ్రమలను ముందుకు వచ్చే వారికి ప్రోత్సహిస్తూ వారికి అమ్మకం కోసం రాష్ట్రప్రభుత్వాలు ద్వారా మార్కెట్‌ను పెంచాలి. దీనికి ఇతరశాఖల ద్వారా ప్రజాప్రకటన ఇస్తే తప్పనిసరిగా ప్రజలు వాటినేకొంటారు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

## కాలుష్య కోరల్లో ఢిల్లీ

**దేశరాజధాని** ఢిల్లీ మరోసారి వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుంది. ప్రతి ఏడాది శీతాకాలం ప్రారంభంలో పొగమంచు, వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక వ్యర్థాలు, పంట అవశేషాల దహనం కలిపి నగరాన్ని ముసిరేస్తాయి. ఈసారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. పంజాబీ బాగ్ వద్ద ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)మార్క్ దాటటం ద్వారా హాజర్డస్ స్థాయికి చేరింది. అంటే, ఈగాలి పరిస్థితుల్లో సర్వసాధారణ ప్రజలు మాత్రమేకాదు, ఆరోగ్యవంతులైనా ఊపిరిపీల్చడం కష్టమవుతుంది. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు శ్వాససంబంధ వ్యాధులున్న వారికిది ప్రాణాంతకమని వైద్య నిపుణులు హెచ్చ రిస్తున్నారు.

- కె.సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

## ప్రైవేట్ బస్సులను నియంత్రించాలి

**ప్రస్తుతం** రోడ్లపై ప్రైవేట్ బస్సుల సంఖ్య పెరుగుతున్నందున వాటిపై కఠినమైన నియంత్రణ అవసరం. ప్రభుత్వం, రవాణా శాఖలు ప్రైవేట్ బస్సుల లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు, బీమా పత్రాలు వంటి అంశాలను నిరంతరం తనిఖీ చేయాలి. డ్రైవర్లు సరైన అర్హతలు, అనుభవం కలిగి ఉండాలి. బస్సుల సాంకేతిక స్థితి, టైర్లు, బ్రేకులు,లైట్లుమొదలైన వాటిని సమయానుకూలంగా పరిశీలించాలి.అలాగే బస్సుల్లో అధిక వేగం, ఓవర్‌లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను కఠినంగా నిషేధించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు?

*అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలు కాకుండా 450 అధ్యాపకుల పోస్టుల్ని మాత్రమే భర్తీ చేస్తారని పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అది కూడా కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులను మిన హాయించి అంటే ఇక నిరుద్యోగులకు మిగిలే పోస్టులుఎన్ని? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో మరొకసారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలకు నాణ్య మైన విద్యను అందించినట్లు అవుతుంది. కేంద్రం,యూజీసీ నుండి రావాల్సిన నిధులు కూడా సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా, ఆశ్రిత పక్షపాతం లేకుండా యూనివర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు చేప ట్టాలన్న నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అదేవిధంగా ఇటీవలజరిగిన పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరి గాయన్న అంశంపై యూనివర్సిటీ అధికారులు స్పందించి అర్హులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలి.*

యం.అర్జున్

ఓయూ అంటేనే అనేక సామాజిక ఉద్యమాలకు పురిటిగడ్డ. వందేమాతర ఉద్యమం నుండి మొదలుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు సాగిన మలిదశ ఉద్యమానికి సారథి. ఇక్కడ చదివే విద్యార్థుల్లో ఎక్కువ శాతం బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన వారే. రాష్ట్రంలోని నలుమూలల నుండి నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తుంటారు. అటువంటి యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయక పుష్కర కాలం దాటింది.దాదాపు 75 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, త్వరలో నియామకాలు ఉంటాయన్న వార్తలు నిత్యకృత్యం అయ్యాయి. కానీ కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే ఉస్మానియా యూనివర్సిటీలో పార్ట్ టైమ్ అధ్యాపకుల కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. అందులో విధి విధానాలపై స్పష్టత లేదు. ఏదో నోటిఫికేషన్ ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు ఉంది. సిలబస్ లేకుండా పరీక్షల్ని నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా నిర్వహించిన పరీక్షల్లో అభ్యర్థికి వచ్చిన మార్కుల ఆధారంగా కాకుండా, హాజరైన ప్రతి ఒక్కర్ని ఇంటర్వ్యూకు పిలవడం జరిగింది. అసలు పెట్టిన పరీక్షకు ఎన్ని మార్కులు కేటాయించారు.? పీజీ, పీహెచ్‌డితో పాటు నెట్,సెట్ లాంటి వాటికి ఎన్ని మార్కులను కేటాయించారో స్పష్టత లేదు. వాస్తవానికి యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టుల్ని యూజీసీ నియమ, నిబంధనల ప్రకారం భర్తీ చేయాల్సి ఉంటుంది. కానీ వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. చాలా డిపార్ట్మెంట్లల్లో పీహెచ్‌డి పూర్తి చేసి నెట్/ సెట్ వంటి వాటిల్లో అర్హత సాధించిన వారికి కాకుండా సామాజిక సమీకరణల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఉందని పలువురు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఓయూ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పలు హామీలు ఇవ్వడం జరిగింది. అందులో ప్రధానంగా ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని దాన్ని కాపాడుకోవాలని చెప్తూ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల్ని మంజూరు చేస్తూ జీవోను కూడా విడుదల చేశారు. దీంతో పాటు నియామకాల్ని బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం లేకుండా, కుల, మతాలకు అతీతంగా చేపట్టాలని తెలిపారు. రెగ్యులర్ పోస్టులు దేవుడెరుగు..కనీసం పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్ని కూడా కుల, మత, వర్గ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారంటే ముఖ్యమంత్రిమాటలకు తను నమ్మిన యూనివర్సిటీ అధికారులు ఇచ్చే విలువ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీకి జీవో నం.21 తీసుకు వచ్చింది. ఈ జీవోలో వంద మార్కులకు గాను డిగ్రీ, పీజీలతోపాటు పీహెచ్‌డికి కూడా మార్కుల్ని కేటాయించారు.



వివిధ సబ్జెక్టుల్లో జాతీయ స్థాయిలో నెట్ ఉత్తీర్ణతకు, రాష్ట్ర స్థాయిలో సెట్ ఉత్తీర్ణతకు కూడా మార్కుల్ని కేటాయించారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నెట్‌లో ఉత్తీర్ణత సాధించడం, రాష్ట్రస్థాయిలో నిర్వహించే సెట్‌తో పోల్చితే కొంత కఠినంగా ఉంటుంది. కనీసం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో 21 ప్రకారం పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల భర్తీ చేయకపోవడం శోచనీయం. నియామకాలు పారదర్శకంగా, పోటీ ఆధారంగా జరగాలి. ఇలా జరగకుంటే యూజీసీ నిబంధనల ప్రకారం నెట్/సెట్, పీహెచ్‌డి వంటి అర్హతలు సాధించిన అభ్యర్థులకు అవకాశాలులేకుండా పోతాయి. తెలంగాణలో వేలాది మంది అభ్యర్థులు జేఆర్ఎఫ్, నెట్ ఉత్తీర్ణతతో పాటు పీహెచ్‌డి పూర్తి చేసి అధ్యాపక ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. వారికి కాదని ఇంటర్వ్యూ ప్యానెల్లో ఉన్న వారు మా కులంవాడని, మా మతం వాడని,మా ప్రాంతం వాడని, లేదా మా భావ జాలం వాడని ఇష్టం వచ్చినట్టు అభ్యర్థుల్ని ఉద్యోగాలకు ఎంపిక చేస్తే ఇక మెరిట్ సాధించిన వారి పరిస్థితి? ఇది ఇలా ఉంటే ప్రభుత్వం రెగ్యులర్ అధ్యాపకుల భర్తీ కోసం తీసుకువచ్చిన జీవో 21లో కొన్ని మార్పులు చేయాలని ఉద్యోగార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి సూచనలకు సానుకూలంగా స్పందించి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేస్తే వేలాది మంది అభ్యర్థులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. తెలంగాణ యూనివర్సిటీలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడాలంటే, అత్యుత్తమ ప్రతిభావంతులైన అధ్యాపకులను భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే ప్రభుత్వ యూనివర్సిటీలు రాజకీయ నిరుద్యోగ పునరావాస కేంద్రాలుగా మిగిలే ప్రమాదంఉంది. ఇంతవరకు అన్ని వర్సిటీల్లో పూర్తి స్థాయి పాలక మండళ్లు కొలువుతీరలేదు. అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలు కాకుండా 450 అధ్యాపకుల పోస్టుల్ని మాత్రమే భర్తీ చేస్తారని పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి అది కూడా కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను మిన హాయించి అంటే ఇక నిరుద్యోగులకు మిగిలే పోస్టులుఎన్ని? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో మరొకసారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. కేంద్రం,యూజీసీ నుండి రావాల్సిన నిధులు కూడా సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా,ఆశ్రిత పక్షపాతం లేకుండా యూనివర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు చేపట్టాలన్న నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అదేవిధంగా ఇటీవలజరిగిన పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న అంశంపై యూనివర్సిటీ అధికారులు స్పందించి అర్హులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలి. ●

# ప్రశాంత కుటుంబాలే విశ్వశాంతికి పునాదులు!

బి.మధుపాళి

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుధైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి, అంతర్జాల వలయంతో అనుసంధానించబడుతూ ప్రపంచమే ఒకకుటుంబం వలే పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి.అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వశాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు. కుటుంబాలు పలు రకాలుగా ఉంటాయి.ఉమ్మడి కుటుంబం, న్యూక్లియర్ కుటుంబం, ప్యాట్రిలోకల్ కుటుంబం (భార్య భర్త కుటుంబానికి చేరడం), మ్యాట్రిలోకల్ కుటుంబం (భర్త భార్య కుటుంబానికి చేరడం), ఎక్స్‌టెండెడ్ కుటుంబం(పలు తరాల వ్యక్తులు ఉన్న కుటుంబం), బైలోకల్ కుటుంబం (దంపతులు ఇద్దరు ఇరువురి కుటుంబాల్లో జీవించడం), నియోలోకల్ కుటుంబం (డిజిటల్ యుగపు దంపతుల స్వంత కుటుంబం) అనబడే వివిధ రకాల కుటుంబాలు ఉన్నాయి. కుటుంబ విలువలు పలుచబడితే సమగ్రాభివృద్ధి కుంటుబడుతుంది. విశ్వంలో శాంతి కొలువు తీరాలంటే కుటుంబంలో ప్రశాంతత నెలకొనాలి. నేటి డిజిటల్ యుగంలో కుటుంబ విలువలు తరుగుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీలు పుట్టుకొస్తున్నాయి. అమ్మనాన్నల వెతలు పెరుగుతూ, అనాథాశ్రమాలు పుట్టుకొస్తున్నాయి. తోబుట్టువుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఆస్తి పంపకాలు రక్తసిక్తం అవుతున్నాయి. ఈ విషయాలను గుర్తించినఐరాస 1994 ఏడాదిని అంతర్జాత కుటుంబాల సంవత్సరంగా ప్రకటించింది. దీనితోపాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూ



చించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు/ విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుంచి ప్రతి ఏటా 01 జనవరి రోజును ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డేగా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం 2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం,శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగుతుంది. భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున ప్రపంచ కుటుంబ దినం వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. ప్రపంచ కుటుంబ దినం 2026 ఇతివృత్తంగా 'ఐక్య కుటుంబాలతో సుస్థిర భవిష్యత్తు వైపు' అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతియుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మూడవ ప్రపంచ యుద్ధ ఆలోచనలను మట్టుపెట్టడం, మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. కుటుంబం మన ఆస్తి పాస్తుల కన్న మిన్న అంటూ నినదించాలి. కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుధైక కుటుంబ భావనలకు కట్టుబడిఉంటుంది. ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు అని నమ్మాలి.శాంతి,ఐక్యతే మానవాళి నిత్యమంత్రం కావాలి. ●

# 'ఉపాధి'కి దూరమవుతున్న కొత్త పథకం!

బొల్లిముంత సాంబశివరావు

ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసి చివరికి రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. నిధులు పెంచకుండా చేసి ఇప్పుడు ఆ పథకాన్నే రద్దుచేసే విధానాలు అమలు చేస్తున్నది. అందులో భాగమే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ జీరామ్జీ (గ్యారంటీ ఫర్రోజ్గార్ అండ్ ఆజీవక్మిషన్గ్రామన్) గాపేరుపెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును 16.12.25 పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఎటువంటి చర్చలేకుండానే నిరసనల మధ్య 18.12.25న బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టంగా ఆమోదింప చేసింది. ఈ బిల్లులో పంచాయతీల ద్వారా పనులు అమలు, పనిదినాలను 100 నుచి 125 రోజులకు పెంపు, వ్యవసాయ సీజన్లో కూలీల కొరతలేకుండా ఉపాధి పనులను 60 రోజుల వరకు తాత్కాలిక నిలిపివేత,వికసిత భారత లక్ష్యాలకు అనుగుణంగారాష్ట్ర, జిల్లా, బ్లాకాల స్థాయిలో పనులు, ప్రణాళికలు, వారానికి ఒకసారి కూలి చెల్లింపు, ఏబీసీలు గ్రామపంచాయతీల విభజన, కేంద్ర నిర్ధారించిన పారామీటర్స్ ఆధారంగా రాష్ట్రాల వారీగా ఉపాధి పనుల కేటాయింపు, కేటాయింపులకు అదనంగా నిధులు ఖర్చుచేస్తే దాన్ని రాష్ట్రాలే భరించడం,ఉపాధి పనుల కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం నిధుల కేటాయింపు ఈ బిల్లులోప్రధాన అంశాలుగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి తగ్గి,నిరుద్యోగం పెరగడం, ఉపాధికోసం గ్రామీణపేదలు పట్టణాలకు వలస బాటపట్టటం, ప్రభుత్వం వెడల గ్రామీణ పేదల్లో వ్యతిరేకత వ్యక్తం కావడం దృష్టిలో పెట్టుకుని,ఆ వ్యతిరేకతను చల్లార్చేందుకు యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకం తేవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో నికరమైన ఆదాయ కల్పన, వనరుల ఉత్పాదక,అభివృద్ధి లక్ష్యాలుగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకం లక్ష్యంగా ప్రకటించింది. 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా యూపీఏ ప్రభుత్వం పథకం పేరు మార్చింది. ఈ పథకం కింద జాబ్‌కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పిస్తామని చెప్పింది. 2024 నాటికి దేశంలో జాబ్‌కార్డులు పొందిన కుటుంబాలు 9 కోట్ల, 2 లక్షలుగా ఉన్నాయి. ఉపాధి పథకం ప్రారంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు కుటుంబాలకు వందరోజుల పని కల్పించడంలో పాలక ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 40.70 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని లభిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 6.74 లక్షల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని లభించింది. యూపీఏ ప్రభుత్వ పాలనలోనే పథకాన్ని నీరుగార్చే విధానాలు ప్రారంభమై నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో అది తీవ్రమైంది. అందుకు అనుగుణంగానే పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించడం లేదా పెంచకపోవడం జరిగింది.4కోట్ల,57లక్షల జాబ్ కార్డులు తొలగించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 జాబ్‌కార్డులు తొలగించి 100 రోజులు పని కల్పించడంలో విఫలమైంది. ఈ విషయాన్ని కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ 9.12.2025న పార్లమెంట్‌కు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 లక్షల జాబ్



కార్డులు తొలగించింది. 2019-20, 2024-25 మధ్య అత్యధికంగా తొలగించబడిన జాబ్‌కార్డుల సంఖ్య కోటి, 4 వేలమంది.రాష్ట్రాల వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 11మంది జాబ్‌కార్డులు తొలగించబడ్డాయి. తెలంగాణలో 3,45,445, ఒడిశాలో 80,896, ఉత్తరప్రదేశ్లో 91.48 లక్షలు జాబ్‌కార్డులు తొలగించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచడంలేదు. 2020-21 వార్షిక బడ్జెట్లో 63 వేలు కేటాయించిన తర్వాత కోవిడ్ రావడంలో పట్టణాలకు వలసవెళ్లిన ప్రజలందరూ తిరిగి గ్రామాలకు రావడంలో వారికి ఉపాధి సమస్యగా మారడం, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు రావడంతో, గ్రామీణజాతీయ ఉపాధి పథకానికి 63వేల కోట్ల నుంచి 1,11,170 కోట్లకు నిధులు కేటాయింపు జరిగింది. ఆమరుసటి ఆర్థిక (2022-23) సంవత్సరం బడ్జెట్ కేటాయింపు మాత్రం 73 వేల కోట్లకే పరిమితమైంది. 2024-25 బడ్జెట్లో 60వేలకోట్లు కేటాయించి,ఆ తర్వాత 86 కోట్లుగా ప్రకటించింది.2025-26వార్షిక బడ్జెట్లో 89,153.73 కోట్లు ప్రకటించింది. గత బడ్జెట్ కన్నా పెంపుదల 3వేలు మాత్రమే. దీన్ని పెంపుదల అనలేం. కోవిడ్ సమయంలో తప్ప ఉపాధి పథకానికి నిధుల పెంపుదల జరగలేదు. వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లులో ప్రతిపాదించిన సెక్షన్ 5(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాలను నోటిఫై చేస్తుందో, అక్కడ మాత్రమే ఈ పథకం అమలు జరుగుతుంది. కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లో మాత్రమే నైపుణ్యంలేని పనిచేయడానికి ముందుకు వచ్చే కుటుంబాలకు 125రోజులకు తగ్గకుండా గ్యారంటీ పనిని రాష్ట్రప్రభుత్వ కల్పిస్తుంది. నోటిఫై చేయని ప్రాంతాల్లో పేద కుటుంబాలకు కొత్తపథకంలో పని లభించదు.కొత్త పథకంలోని సెక్షన్ 5(1) రాష్ట్రాల హక్కులను హరిస్తుంది. ఇంతకు ముందు ఉపాధి చట్టంలో పనులు ఏప్రాంతాల్లో నిర్ణయించాలన్నది రాష్ట్రప్రభుత్వాలు ఉండేవి. ఇప్పుడు కొత్త ఉపాధి పథకం రాష్ట్రాల హక్కును తొలగించి, కేంద్ర ప్రభుత్వానికి కట్టబెట్టింది. కేంద్రప్రభుత్వం, తనకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో పనుల కేటాయింపులలో వివక్షకు అవకాశం ఉంది. ఉపాధి వేతనాల్లో ఖర్చులో కూడా గతంలో ఉన్న కేంద్రం 90 శాతం, రాష్ట్రాల 10శాతం నిధులను 60:40 నిష్పత్తిలో పంచుకోవాలి. ఇది రాష్ట్రాలపై భారం మోపడమే. ఈ భారాన్ని ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాలు భరించలేక ఉపాధి పనులను గణనీయంగా తగ్గిస్తాయి.ఫలితంగా జాబ్ కార్డు పొందిన కుటుంబాలకు పని లభించదు.ఉపాధి హామీ పథకంలో రోజు కూలీ 307రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.వాస్తవ రూపంలో రూ.240లకు మించి రావడం లేదు.వ్యవసాయ,వ్యవసాయేతర పనుల్లోనూ రోజు కూలి రూ.500గా ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి పథకం కూలి ఎంత తక్కువగా ఉందో తెలుస్తుంది. వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి పనులు ఉండవని తాజా బిల్లులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లాంటి కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ పనుల్లో యంత్రాల వినియోగం వల్ల గ్రామీణ పేదలకు లభించే ఉపాధిలో80శాతం తగ్గిపోయింది.గ్రామీణ ఉపాధి పనులే వారికి ఆధారం. వ్యవసాయ సీజన్ పేరుతో ఉపాధి పథకం పనులు నిలిపివేస్తే పేదకుటుంబాలు పనులు దొరక్క తీవ్ర సంక్షోభంలో పడతాయి. ఉపాధి పనుల కూలీలకు వారం రోడుల్లోనే వేతనాలు చెల్లించాల్సిఉండగా,నెలల తరబడి వారికి కూలిడబ్బులు అందకపోగా ఉపాధి బకాయిలు మాత్రం పేరుకుపోతున్నాయి. ఉపాధి పనులకు చెల్లించాల్సిన బకాయిల మొత్తం దేశవ్యాప్తంగా 1,340 కోట్లు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధికంగా 402.93 కోట్ల బకాయిలు ఉన్నాయి. కేరళలో 339.87కోట్లు, తమిళనాడులో 220.13కోట్లు, మధ్యప్రదేశ్ 131 కోట్లు బకాయిలున్నాయి.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథక లక్ష్యం అనుగుణంగా పనిచేయకపోయినా, అవకతవకలు, అవినీతితో నిండిఉన్నా గ్రామీణ, ఆదివాసీ ప్రజలకు పథకం కొంతమేరకు ఉపశమనంగా ఉంది. దీన్ని కూడా వారికి లేకుండా చేసేందుకే కేంద్ర నాయకత్వాన ఉన్న ఎన్‌డియే ప్రభుత్వం తెచ్చిన కొత్తగ్రామీణ ఉపాధి చట్టం. ఉపాధి పొందడం ప్రజల హక్కు. అది భిక్షకాదు. ●

01-1Pg5.qxd:01-1Pg5.qxd 1/1/02 6:10 AM Page 1



# రెండు ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు కేంద్రం ఓకే

- రూ.19,142కోట్లతో నిర్మాణం
- నాసిక్ - షోలాపూర్ కారిడార్ కర్నూలు - కడప - చెన్నై వరకు విస్తరణ
- నాసిక్ - షోలాపూర్ 6 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం
- కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం
- వొడాఫోన్- ఐడియాకు ఉపశమన ప్యాకేజీ ప్రకటన
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రుల కమిటీ రూ.19,142 కోట్లతో రెండు నేషనల్ హైవే ప్రాజెక్టుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. అలాగే వొడాఫోన్- ఐడియాకు ఉపశమన ప్యాకేజీ ప్రకటించింది. మంత్రివర్గ సమావేశ వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. మహారాష్ట్రలోని నాసిక్-షోలాపూర్ - అక్కల్‌కోట్ మార్గాన్ని ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా నిర్మించడంతోపాటు నాసిక్- షోలాపూర్ కారిడార్‌ను కర్నూలు, కడప మీదుగా చెన్నై వరకు విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. నాసిక్ -షోలాపూర్ - అక్కల్‌కోట్ మార్గం 6 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే దాదాపు 374 కిలోమీటర్లు నిర్మించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.19,142 కోట్లు, ఎన్‌హెచ్ఎఐ రూపొందించిన ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కెబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. 374 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టును బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ (బిఒటి) టోల్ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద భారతదేశ సమగ్ర రవాణా మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ ప్రాంతీయ, అంతర్ రాష్ట్ర కనెక్టివిటీని మెరుగుపరచడం లక్ష్యంలో భాగంగానే ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

**వొడాఫోన్- ఐడియాకు ఉపశమన ప్యాకేజీ**

రుణాల భారం, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాకు కేంద్ర ప్రభుత్వం ఉపశమన ప్యాకేజీని ప్రకటించింది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఎజిఆర్) బకాయిలను రూ.87,695 కోట్లకు సర్దుబాటు చేసి స్తంభింపచేసింది. 2032-41 ఆర్థిక సంవత్సరాల మధ్య రూ.87,695 కోట్ల బకాయిలను చెల్లించేలా వెసులుబాటు కల్పించింది. ఏజీఆర్ సంబంధిత అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పునః పరిశీలించాలని 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో 20 కోట్ల మంది వొడాఫోన్ ఐడియా వినియోగదారుల ప్రయోజనాలకు రక్షణ ఏర్పడుతుందని, టెలికం రంగం మనుగడ, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు ఒక లైఫ్‌లైన్ అవుతుందని అంచనా వేస్తున్నారు.



## టోంక్‌లో 150 కిలోల అమ్మోనియం నైట్రేట్ స్వాధీనం

- కారు, పేలుడు సామగ్రి, ఫ్యూజువైర్లు కూడా ...
- ఇద్దరు నిందితుల అరెస్టు

**జైపూర్, డిసెంబరు 31:** రాజస్థాన్‌లో భారీ మొత్తంలో పేలుడు పదార్థాన్ని సీజ్ చేశారు. ఆ రాష్ట్రంలో టోంక్ ప్రాంతంలో ఓ కారును స్వాధీనం చేసుకున్నారు. మారుతీ కారులో సుమారు 150 కిలోల అమోనియం నైట్రేట్ తీసుకెళ్తున్నారు. యూరియా బస్తాల్లో అమోనియం నైట్రేట్‌ను తరలిస్తున్నట్లు తెలిసింది. దీంతో పాటు సుమారు 200 ఎక్స్‌ప్లోజీవ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైరును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితుల్ని అరెస్టు చేశారు. ఒకర్ని సురేంద్రగా, మరో వ్యక్తిని సురేంద్ర మోచీగా గుర్తించారు. టోంక్ పోలీసుల జిల్లా స్పెషల్ టీమ్ డిఎస్పీ 200 క్యాట్రిడ్జిలు, ఆరు బండిళ్లలో ఉన్న ఫ్యూజ్‌వైర్‌ను కూడా సీజ్‌చేసారు. సురేంద్ర పట్వా, సురేంద్రమోచిలను అదుపులోకి తీసుకున్నామని, వీరిద్దరూ కూడా బుండి జిల్లాకు చెందినవారని డిఎస్పీ పోలీసులు తెలిపారు. బరోని పోలీస్ స్టేషన్ ప్రాంతంలో వీరిని వెంబడించింది. యూరియా బస్తాల్లో దాచి అమ్మోనియం నైట్రేట్‌ను తీసుకెళుతున్నట్లు డిఎస్‌పి మృత్యుంజయ్ మిశ్రా వెల్లడించారు. ఈ పేలుడు సామగ్రి బుండినుంచి టోక్‌లో సరఫరాకోసం తీసుకెళుతున్నట్లు నిందితులు తెలిపారు. నిందితులు ప్రయాణిస్తున్న కారు, మొత్తం సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. ఈ రవాణా అక్రమ కార్యకలాపాలకోసమా లేక మైనింగ్‌కోసమా అన్నది నిందితులను ప్రశ్నిస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు.

## ఖలీదాకు కన్నీటి వీడ్కోలు

- ఢాకాలో భర్త సమాధి పక్కనే అంత్యక్రియలు
- లక్షలాది ప్రజలు తరలిరావడంతో జనసంద్రంగా మారిన మానిక్ మియా అవెన్యూ
- భారత్ తరపున హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్



**ఢాకా, డిసెంబరు 31:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) ఛైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా అంత్యక్రియలు బుధవారం ఢాకాలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఆమెకు కడసారి వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అభిమానులు, ప్రజలు తరలిరావడంతో మానిక్ మియా అవెన్యూ జనసంద్రంగా మారింది. ఈ అంత్యక్రియలకు భారత ప్రభుత్వం తరపున విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ హాజరయ్యారు. ఢాకాలోని జాతీయ పార్లమెంట్ భవనం సమీపంలో ఉన్న మానిక్ మియా అవెన్యూలో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్ఎజనజా) నిర్వహించారు. అనంతరం, ఆమె భర్త, మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహామాన్ సమాధి పక్కనే షేర్‌ఎబంగ్లా నగర్‌లోని చంద్రినా ఉద్యాన్‌లో ప్రభుత్వ లాంఛనాలతో ఖననం చేశారు. ఈ కార్యక్రమానికి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌తో పాటు పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవుల ప్రతినిధులు హాజర య్యారు. ప్రత్యేక విమానంలో ఢాకా చేరుకున్న జైశంకర్ ఖలీదా జియా కుమారుడు, బీఎన్పీ యాక్టింగ్ చైర్మన్ తారిక్ రెహామాన్‌ను కలుసుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పంపిన వ్యక్తిగత సంతాప సందేశాన్ని ఆయనకు అందజేశారు. భారత ప్రభుత్వం, ప్రజల తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు జైశంకర్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మంగళవారమే ఓ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఖలీదా జియా (80) మంగళవారం ఉదయం ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె లివర్ సిర్రోసిస్, ఆర్థరైటిస్, దయాబెటిస్ వంటి పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బంగ్లాదేశ్‌కు తొలి మహిళా ప్రధానిగా ఆమె చరిత్రకెక్కారు. మూడుసార్లు ప్రధానిగా ఆమె సేవలందించారు.

## గిగ్‌వర్కర్ల మెరుపు సమ్మె

### ప్రోత్సాహకాలు పెంచుతున్న స్విగ్గీ, జొమాటో



**ముంబయి, డిసెంబరు 31:** నూతన సంవత్సర వేడుకల ఉత్సాహంలో ఉన్న ప్రజలకు, ముఖ్యంగా ఆన్‌లైన్ ఆర్డర్లపై ఆధారపడే వారికి గిగ్‌వర్కర్లు షాక్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది గిగ్ వర్కర్లు అంటే డెలివరీ బాయ్స్ బుధవారం సమ్మెకు పిలుపునిచ్చారు. జొమాటో, స్విగ్గీ, బ్లింకిట్, జెప్టో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల్లో పనిచేస్తున్న డెలివరీ భాగస్వాములు ఈ నిరసనలో పాల్గొంటున్నారు. దీనివల్ల ఇయర్ ఎండ్ వేడుకల సమయంలో ఫుడ్ డెలివరీలు, క్విక్ కామర్స్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫారమ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్‌బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ (ఐఎఫ్ఏటీ) సంయుక్తంగా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. సంస్థలు చెల్లించే పారితోషికం (పే అవుట్స్) దారుణంగా పడిపోవడం, పని గంటలు విపరీతంగా పెరగడం, కనీస సామాజిక భద్రత లేకపోవడమే ఈ నిరసనకు ప్రధాన కారణమని యూనియన్ నేతలు పేర్కొంటున్నారు. ఇన్సూరెన్స్ లేకపోవడం, కంపెనీలు విధిస్తున్న భారీ జరిమానాలు తమను ఇబ్బందుల్లోకి నెడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఏడాదిచివరిరోజు 31న ఫుడ్, గ్రాసరీ డెలివరీలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అయితే డెలివరీ బాయ్స్ సామూహికంగా యాప్‌ల నుంచి లాగ్‌ఆఫ్ అవ్వడం వల్ల హైదరాబాద్, బెంగళూరు, పూణె, ఢిల్లీ వంటి నగరాల్లో ఆర్డర్లు క్యాన్సిల్ అవ్వడం లేదా డెలివరీ సమయం విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. తమ నిరసన కస్టమర్లను ఇబ్బంది పెట్టడానికి కాదని, సమస్యల పట్ల ప్రభుత్వం, కంపెనీలు స్పందించేలా చూడటమే తమ లక్ష్యమని కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. ఇదిలా ఉంటే ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలు జొమాటో, స్విగ్గీ సంస్థలు తమ డెలివరీ భాగస్వాములకు ప్రోత్సాహకాలను పెంచుతున్నట్లుప్రకటించాయి. పండుగ సీజన్లలో అనుసరించే విధానం వర్తింపచేస్తామని దీనివల్ల గిగ్‌వర్కర్లకు ప్రోత్సాహంగా ఉంటుందని సంస్థలు ప్రకటించాయి. జొమాటో రూ.120 నుంచి రూ.150వరకూ ఒక్కొక్క బుకింగ్‌కు పీక్ అవర్స్‌లో ఇస్తామని ప్రకటించింది.

## సొరంగం తవ్వి జర్మనీ బ్యాంకులో చోరీ

**రూ.300 కోట్ల విలువైన నగలు, నగదు తస్కరణ**

**బెర్లిన్, డిసెంబరు 31:** జర్మనీలోని ఓ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. వరుస సెలవులతో మూసి ఉన్న బ్యాంకులో దొంగలు పడి సుమారు రూ. 300 కోట్ల విలువైన నగలు, నగదు, వస్తువులను ఎత్తుకెళ్లారు. బ్యాంకు పక్కనే ఉన్న పార్కింగ్ గ్యారేజ్ నుంచి సొరంగం తవ్వి బ్యాంకు లోపలికి వెళ్లిన దొంగలు 3 వేలకు పైగా లాకర్లను తెరిచి ఖాతాదారులు దాచుకున్న సొమ్మును కాజేశారు. హాలీవుడ్ సినిమా ఓషియన్స్ ఎలెవన్ సినిమా తరహాలో ఈ చోరీ జరిగింది. జర్మనీ బ్యాంకుల రూల్స్ ప్రకారం ఖాతాదారులు తమ లాకర్లకు ఇన్సూరెన్స్ చేయించడం తప్పనిసరి. ఈ ఇన్సూరెన్స్ వివరాల ఆధారంగా 3 వేలకు పైగా లాకర్లలో దాదాపు 300 కోట్ల విలువైన నగలు, వస్తువులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. నార్త్ రైన్‌వెస్ట్‌ఫాలియా రాష్ట్రంలోని గెల్సెన్‌కిర్చెన్ సిటీలో ఈ భారీ దొంగతనం జరిగింది. క్రిస్మస్ సందర్భంగా గురు, శుక్రవారాలు బ్యాంకుకు సెలవు కాగా శని, ఆదివారాలు జర్మనీలోని బ్యాంకులకు సాధారణ సెలవు దినాలు. నాలుగు రోజులు బ్యాంకు సెలవులను తమకు అనుకూలంగా మలుచుకున్న దొంగలు పక్కాగా ప్లాన్ చేసి భారీ పనిముట్లతో రంగంలోకి దిగారు. గ్యారేజ్ లో నుంచి బ్యాంకులోకి సొరంగం తవ్వారు. లోపలికి వెళ్లి లాకర్ రూంలోని 3,250 లాకర్లలో 3 వేలకు పైగా లాకర్లను తెరిచారు. అందులోని విలువైన వస్తువులు, నగలను ఎత్తుకెళ్లారు. ఉదయం ఫైర్ అలారం మోగడంతో బ్యాంకులో చోరీ విషయం బయట పడింది. చోరీ సమాచారం తెలిసి వందలాది మంది ఖాతాదారులు బ్యాంకు వద్దకు చేరుకున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తుండడంతో బ్యాంకును అధికారులు మూసివేశారు. కాగా, శుక్రవారం ఉదయం బ్యాంకు పక్కనే ఉన్న గ్యారేజ్ లో నుంచి కొంతమంది ముసుగులు ధరించిన వ్యక్తులు ఆడి కారులో వెళ్లడం చూసినట్లు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు ఆరా తీయగా.. దొంగలు పక్కా ప్లాన్ తో ముందుగా ఒక కారును దొంగిలించారు.

### ఇరాన్ కరెన్సీభారీ పతనంతో

## ప్రజల తిరుగుబాటు!



**టెహ్రాన్, డిసెంబరు 31:** ఇరాన్ రాజధాని టెహ్రాన్ ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొట్టుమిట్టాడుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం, కరెన్సీ రియాల్ విలువ గతంలో ఎన్నడూ లేనంతగా పడిపోవడంతో వ్యాపారులు, సామాన్య ప్రజలు తిరుగుబాటు చేపట్టారు. డాలర్‌కు 1.42 మిలియన్ల రియాల్స్‌గా కొనసాగుతోంది. టెహ్రాన్‌లోని ప్రధాన వాణిజ్య కేంద్రాలు, మొబైల్ మార్కెట్లు, చారిత్రక గ్రాండ్ బజార్లు మూతపడ్డాయి. జంహూరీ ఏరియాలో వేలాది మంది వ్యాపారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో టెహ్రాన్ వీధులు రణరంగాన్ని తలపించాయి. ఇరాన్ దుస్థితికి కేవలం కరెన్సీ పతనం మాత్రమే కారణం కాదు. 2025 జూన్‌లో ఇజ్రాయెల్, అమెరికా జరిపిన 12 రోజుల వైమానిక దాడులు దేశాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ దాడుల్లో వెయ్యి మందికి పైగా మరణించడమే కాకుండా, కీలక అణు కేంద్రాలు, సైనిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అమెరికా విధిస్తున్న కఠినమైన ఆర్థిక ఆంక్షలు, తీవ్రమైన నీటి ఎద్దడి, ఇంధన సంక్షోభం ఆ దేశాన్ని కోలుకోలేని దెబ్బ తీశాయి. ద్రవ్యోల్బణం 50 శాతానికి చేరువలో ఉండగా, ప్రభుత్వం పన్నులను 62 శాతం పెంచడం ప్రజల ఆగ్రహానికి ఆజ్యం పోసింది. ప్రజల నిరసనలు మిన్నంటడంతో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. కరెన్సీ పతనానికి బాధ్యత వహిస్తూ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ మహమ్మద్ రెజా ఫర్జిన్ రాజీనామా చేయగా, ఆయన స్థానంలో కొత్త గవర్నర్‌ను నియమించారు. ప్రజల డిమాండ్లు న్యాయమైనవేనని అంగీకరించిన అధ్యక్షుడు నిరసనకారుల ప్రతినిధులతో చర్చలు జరపాలని అంతర్గత వ్యవహారాల మంత్రిని ఆదేశించారు. అయితే, ఒకవైపు పశ్చిమ దేశాల ఒత్తిడి, మరో వైపు దేశవ్యాప్త అసమ్మతి మధ్య ఇరాన్ ప్రభుత్వం ఈ సంక్షోభం నుంచి ఎలా బయట పడుతుందనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## కలుషిత జలాలతో 1,100 మందికిపైగా అస్వస్థత

**ఆసుపత్రుల్లో 150 మందికి చికిత్స,**

### ఏడుగురు మృతి

**స్వచ్ఛనగరం ఇండోర్‌లో కలుషిత జలాల సమస్య**

**ఇండోర్, డిసెంబరు 31:** రాష్ట్రంలోని ఇండోర్‌లో కలుషిత జలాలు సేవించడంవల్లసుమారు వెయ్యిమంది అస్వస్థతకు లోనయ్యారు. ఇండోర్‌నగరంలోనే ప్రభుత్వపరిధిలోనిమంచినీటి పైప్‌లైన్‌ద్వారా సరఫరాచేసిన మంచినీటిని తాగి అస్వస్థతకు గురయినట్లు తేలింది. భగీరథ్‌పురాకు చెందిన వీరందరిని నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చేర్పించారు. కేంద్ర ప్రభుత్వం ఇండోర్ నగరాన్ని వరుసగా ఎనిమిదోసారి అత్యంత స్వచ్ఛనగరంగా అవార్డు ఇచ్చిన తరుణంలో ఇలా కలుషిత జలాల సరఫరాపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీరందరికీ వాంతులు విరేచనాలు జ్వరం వంటివి రావడంతో వైద్యులు డయేరియాగా నిర్ధారించారు. ఇండోర్‌మేయర్ మాట్లాడుతూ ఏడుగురుచనిపోయారని 150మందికిపైగా అస్వస్థతకు గురయినట్లు వెల్లడించారు. గడచిన వారంరోజులుగా భగీరథ్‌పురలో సుమారు 1100 మందికిపైగా కలుషిత జలాల బారినపడ్డారని, వైద్యులు చెపుతున్నారు. వీరిలో అత్యంత విషమంగా ఉన్న 150 మందిని ఆసుపత్రుల్లో చేర్పించామని చెప్పారు. ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ మాట్లాడుతూ ఏడుగురుచనిపోయారని, 150 మందికి చికిత్స జరుగుతోందన్నారు. ఇండోర్ జిల్లామేజిస్ట్రేట్ శివమ్ వర్మ మాట్లాడుతూ మొత్తం 27 ఆసుపత్రుల్లో 149 మంది చికిత్సపొందుతున్నారని వారి ఆరోగ్యస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నట్లు చెప్పారు.



## డిఆర్‌డిఓ మరో రికార్డు

**ఒకే లాంచర్ నుంచి 2 ప్రళయ్ క్షిపణుల ప్రయోగం**

**దేశీయంగా సెమీ బాలిస్టిక్ క్షిపణి ప్రళయ్ తయారీ**

**డిఆర్‌డిఓ అధికారులను ప్రశంసించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** దేశ రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న డిఆర్‌డిఓ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) మరో రికార్డు సాధించింది. ఒకే లాంచర్ నుండి రెండు ప్రళయ్ క్షిపణులను ప్రయోగించి చరిత్ర సృష్టించింది. ఒడిశా తీరం చండీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఒకే లాంచర్ నుండి రెండు ప్రళయ్ క్షిపణులను డిఆర్‌డిఓ విజయవంతంగా ప్రయోగించింది. ట్రాకింగ్ సెన్సార్ల ద్వారా నిర్ధారించబడిన గగనతల లక్ష్యాలను చేరుకోవడానికి రెండు క్షి పణులు ఉద్దేశించిన పథాన్ని అనుసరించాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. టెర్మినల్ ఈవెంట్‌లను షిప్‌లో ఇన్‌స్టాల్ చేయబడిన టెలిమెట్రీ సిస్టమ్‌లు నిర్ధారించాయి, ఇంపాక్ట్ పాయింట్ల దగ్గర మోహరించబడ్డాయి. ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి అత్యాధునిక మార్గదర్శకత్వం, నావిగేషన్‌ను ఉపయోగించే స్వదేశీంగా అభివృద్ధి చేయబడిన ఘన చోదక క్వాసీబాలిస్టిక్ క్షి పణి. ఈ క్షి పణి వివిధ లక్ష్యాలకు వ్యతిరేకంగా బహుళ రకాల వార్‌హెడ్‌లను మోయగలదు. ఈ క్షి పణిని ఇతర డిఆర్‌డిఓ ప్రయోగశాలల సహకారంతో హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్(ఆర్ఐఇ) అభివృద్ధి చేసింది. ఈ పరీక్షలను డిఆర్‌డిఓ సీనియర్ శాస్త్రవేత్తలు, భారత వైమానిక దళం, భారత సైన్యం నుండి వినియోగదారుల ప్రతినిధులు అలాగే అభివృద్ధి కమ్ ప్రొడక్షన్ భాగస్వాములతో సహా పరిశ్రమ ప్రతినిధులు వీక్షి ంచారు. క్షి పణులను త్వరితగతిన విజయవంతంగా ప్రయోగించడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డిఆర్‌డిఓ, భారత వైమానిక దళం, భారత సైన్యం, రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలను ప్రశంసించారు. ప్రళయ్ క్షి పణి సాల్వో ప్రయోగం విజయవంతంగా పూర్తి చేయడం వల్ల క్షి పణి

## తల్లికి అంత్యక్రియలు.. శ్మశానవాటికలో ఉండగా చేతికి నామినేషన్ పేపర్లు!

**ముంబయి, డిసెంబర్ 31:** మహారాష్ట్రలో ఓ అనూహ్య ఘటన జరిగింది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు నగారా మోగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తన తల్లికి అంత్యక్రియలు నిర్వహిస్తోన్న సమయంలో శివసేన నాయకుడు యోగేష్ గొన్నాడేకి ఎలక్షన్ టికెట్ లభించింది. శ్మశానవాటికలో ఉండగా తన అభ్యర్థిత్వానికి పార్టీ నుంచి ఆమోదం లభించడంపై ఆయన ఉద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్రలో 29 మున్సిపల్ కార్పొరేషన్లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న యోగేష్ గొన్నాడే తల్లి మరణించింది. దీంతో పోటీ చేయాలనుకున్న ఆశను వదులుకున్నారు. అయితే పార్టీ మాత్రం ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. నామినేషన్‌కు చివరిరోజు కావడంతో పార్టీ నేతలు నామినేషన్ పత్రాలతో హుటాహుటిన శ్మశానవాటికకు చేరుకున్నారు. గొన్నాడే తల్లి అంత్యక్రియలు జరుగుతుండగానే వారు ఆయనకు నామినేషన్ పత్రాలు అందచేశారు. అంత్యక్రియలు ముగిసిన అనంతరం చివరి నిమిషంలో నామినేషన్ దాఖలు చేశారు.

## సంక్షిప్తంగా..

### హిజాబ్ వివాదం.. విధుల్లో చేరని డాక్టర్ నుస్రత్ పర్వీన్




**పాట్నా, డిసెంబర్ 31:** ఇటీవల బీహార్‌లో జరిగిన ఉద్యోగ నియామక పత్రాల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఓ వైద్యురాలి హిజాబ్‌ను తొలగించడంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఆ ఘటనతో ఇబ్బందిపడిన వైద్యురాలు నుస్రత్ పర్వీన్ ఇంకా విధుల్లో చేరలేదని స్థానిక అధికారులు వెల్లడించారు. నియామక పత్రాలు అందుకున్న వైద్యులు పోస్టింగ్‌లో చేరడానికి ఇచ్చిన డెడ్‌లైన్ నేటితో ముగుస్తుందని సబల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధుల్లో చేరాల్సిన ఆమె నుంచి ఎటువంటి సమాచారం లేదని అధికారులు వెల్లడించారు. ఈ రోజు రిపోర్టు చేయకపోతే ఆమె అపాయింట్‌మెంట్‌ను రద్దు చేయాల్సి ఉంటుందని అన్నారు. కాగా హిజాబ్‌వివాదం తర్వాత పర్వీన్ కుటుంబం పాట్నా నుంచి కోల్‌కతాకు మారినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి.

### కదులుతున్న కారులో సామూహిక లైంగిక దాడి



**ఫరీదాబాద్, డిసెంబరు 31:** హర్యానాలోని ఫరీదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న వ్యాన్‌లో 28 ఏళ్ల ఓ యువతిపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘాతుకం జరిగింది. బాధిత మహిళ రాత్రి ఇంటికి వెళ్లేందుకు వాహనం కోసం వేచి చూస్తుండగా ఓ వ్యాన్ ఆమె వద్ద ఆగింది. ఇంటి దగ్గర దింపుతామని నమ్మించి ఇద్దరు యువకులు ఆమెను వాహనంలోకి ఎక్కించుకున్నారు. అనంతరం వ్యాన్‌ను గుర్గావ్ రోడ్డు వైపు మళ్లించి, సుమారు రెండున్నర గంటల పాటు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలు ఎంత వేడుకున్నా వినిపించుకోకుండా బెదిరింపులకు దిగారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఎస్‌జీఎమ్ నగర్‌లోని రాజా చౌక్ సమీపంలో ఆమెను కదులుతున్న వ్యాన్ నుంచి బయటకు తోసేశారు. ఆమె ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి.

### రైతు కళ్లల్లో కారం కొట్టి రూ. 25 లక్షలు చోరీ

**తమోయిచక్(ఎంపి)డిసెంబరు 31:** మధ్యప్రదేశ్‌లోని అశోక్ నగర్ జిల్లాలో దొంగలు రెచ్చిపోయారు. దారి కాచి ఓ రైతు కండ్లలో కారం కొట్టి అతని నుంచి రూ.లక్షలు దోచుకున్నారు. ఈ ఘటన తమోయియా చక్ గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన 47 ఏండ్ల రైతు ల ఖ్వీందర్ అశోక్‌నగర్‌లోని బంధువుకు ఇవ్వడానికి రూ.25 లక్షలు తీసుకొని బైక్‌పై ఇంటి నుంచి బయల్దేరాడు. మార్గం మధ్యలో ముగ్గురు దొంగలు రైతును అడ్డగించారు. రైతుతో మాటలు కలిపారు. కాసేపటికి తమ వెంట తెచ్చుకున్న కారం ఖ్వీందర్ కండ్లలో కొట్టి అతని వద్ద ఉన్న రూ.25 లక్షల నగదు బ్యాగును తీసుకొని అక్కడి నుంచి ఉడాయించారు. తమోయియా చక్‌మోహ్రి గ్రామాల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది.

### అమెరికా ట్రక్కుడ్రైవర్లకు ఊరట!



**వాషింగ్టన్, డిసెంబరు 31:** అమెరికాలోని ప్రవాస ట్రక్ డ్రైవర్లకు తాత్కాలికంగా ఊరట లభించింది. గడువు తేదీల్లో సమస్యలు ఉన్నాయంటూ కాలిఫోర్నియా ప్రభుత్వం 17 వేల కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ లను రద్దు చేసింది. దీనిపై ట్రక్ డ్రైవర్లు కోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. 2026 మార్చి వరకూ ఈ లైసెన్స్ లు చెల్లుబాటు అవుతాయని ప్రకటించింది. చట్టబద్ధంగా లైసెన్స్ పొందినవారు అప్పటివరకు వాటిని కొనసాగించవచ్చని వెల్లడించింది. లైసెన్స్ లను రద్దు చేస్తూ ఇటీవల కాలిఫోర్నియా ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనపై ప్రవాస ట్రక్కు డ్రైవర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ట్రక్కు డ్రైవర్లు కోర్టును ఆశ్రయించారు. రవాణా ఏజెన్సీ తప్పులే లైసెన్సుల రద్దుకు కారణమని పౌర హక్కుల సంఘాలు కూడా ఆరోపించాయి. వీటిని సరిదిద్ది, లైసెన్స్‌లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశాయి.

1-1Pg6exHMNWJQE.qxd:1-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:10 AM Page 1





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఆనం

## ఏఎస్‌పేటలో అభివృద్ధి కార్యక్రమాల జాతర

**• మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్సీ బీద**

అనుమసముద్రంపేట (నెల్లూరు), డిసెంబరు 31 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా అనుమసముద్రం పేటలో రూ.4.50 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం వారు శ్రీశ్రీశ్రీ ఖాజా నాయబ్ రసూల్, దొరసాహెబ్బుల దర్గాలో సమాధుల వద్ద చాదర వస్త్రాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా దర్గా కమిటీ సభ్యులు స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల శేషవస్త్రాలను బహూకరించారు. అనంతరం వారు ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.42 లక్షలతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీలు ప్రారంభించారు. రూ.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి రూ.27 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.50.50లక్షల తాగునీటి పథకానికి వారు శంకుస్థాపన చేశారు. రూ.2.12 కోట్లతో నిర్మించనున్న జెబివి జూనియర్ కాలేజీ భవనాలకు శ్రీకారం చుట్టారు. రూ.43 లక్షలతో ల్యాబ్ భవనాల గదులకు కూడా శంకుస్థాపన చేశారు. మోడల్ స్కూల్లో రూ.15 లక్షలతో మరమ్మత్తు పనులకు మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీలు శ్రీకారం చుట్టారు. ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, రాష్ట్ర పాఠశాల మరియు సంక్షేమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు, రాజవోలు సొసైటీ చైర్మన్ కాంటరెడ్డి నారసింహారెడ్డి టిడిపి మైనార్టీ నాయకుడు, సర్పంచ్ భర్త షేక్ జలానీబాషా, జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు ఏలూరి మాల్యాద్రి నాయుడు, మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా పింఛన్ల వెలుగులు

**• మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి**



నెల్లూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త- వైద్యం: వృద్ధాప్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సిఎం చంద్రబాబునాయుడు అండగా నిలిచారని తెలిపారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలో 54వ డివిజన్‌లోని భగత్ సింగ్ కాలనీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. ఒక్క రోజు ముందే మంత్రి నారాయణ ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. వృద్ధులు, వికలాంగుల బాగోగుల స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మంచును సైతం లెక్కచేయకుండా తెల్లవారుజామునే ఆ ప్రాంతానికి వచ్చిన మంత్రి నారాయణ, కమిషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మసీదులో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. పెన్షన్ దారులు కళ్ళలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. రేపు నూతన సంవత్సరం కావడంతో సిఎం ఆదేశాలతో ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. పెన్షన్ 3 వేల నుంచి 4 వేలకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం అమలు చేస్తున్నామని, రైతులకు రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో మరో 70 అన్నా క్యాంటీన్ల త్వరలో ప్రారంభిస్తామన్నారు. పరిశ్రమల స్థాపనకు సీఎం చంద్రబాబు యువనేత లోకేష్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నేతలు ఓర్వలేకున్నారని, విమర్శలు చేయటమే పనిగా పెట్టుకొన్నారని ధ్వజమెత్తారు. మంచి పనిని కూడా చేదుగా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఒక రోజు ముందుగా అందించారన్నారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించుకునే విధంగా పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. నగర ఇన్‌చార్జి మేయర్ రూపు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేదవాళ్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెన్షన్లను రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ నందన్, 54వ డివిజన్ కార్పొరేటర్ సఫియా, డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి జహీర్, కో ఆప్షన్ మెంబర్ జమీర్, 54 డివిజన్ ప్రెసిడెంట్ షాహిద్, యూనిట్ ఇన్‌చార్జి ఖాదర్ భాషా, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఐఎస్‌వో గుర్తింపు పత్రాలను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

## కాణిపాకం ఆలయానికి ఐఎస్‌ఓ త్రీ స్టార్ గుర్తింపు

కాణిపాకం, డిసెంబరు 31 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో పరిపాలనా పరంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలకు భారతీయ ప్రమాణాల సంస్థ (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) మూడు రకాల త్రీస్టార్ గుర్తింపు పత్రాలను ఆలయ అధికారులకు బుధవారం అందజేసింది. రాష్ట్రం లోని ఆలయాలు, సంస్కృతీ, సంప్రదాయాలు గురించి ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి ఆలయాలకు ఐఎస్‌ఓ గుర్తింపు పత్రాలను అందిస్తోంది. ఈమేరకు కాణిపాకం దేవస్థానంలో పరాపాలనాపరంగా అమలువుతున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఐఎస్‌ఓ ప్రతినిధులు ఈ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈమేరకు ఆలయంలో పరిపాలనా విభాగంలో అమలు చేస్తున్న లడ్డుపోటు, ప్రసాదాల నాణ్యత, అన్నదాన భవన్‌లో భోజనం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి ఐఎస్‌ఓ త్రీస్టార్ గుర్తింపు పత్రాలను అందజేశారు. దేవస్థానంలో క్యూలైన్లు నిర్వహణ, పారిశుద్య నిర్వహణ, లడ్డూ ప్రసాదాలను, అన్న ప్రసాదాల నాణ్యత వంటి వాటిని పరిశీలించిన ఐఎస్‌ఓ ఈపత్రాలను అందజేసింది. క్యూలైన్లు నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, లడ్డూ ప్రసాదాలను,అ న్న ప్రసాదాల నాణ్యత వంటివి ఐఎస్‌ఓ మార్గదర్శకాలకు అనుగుణంగా వున్నాయా? లేదా? అని పరిశీలించిన అనంతరం దేవస్థానంకు ఈగుర్తింపు పత్రాలను అందజేశారు. ఈపత్రాలను ముందుగా ఆలయం ఎదుట వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభం వద్ద ఐఎస్‌ఓ సీఈఓ శివయ్య పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లకు అందజేశారు. ఈసందర్భంగా సంస్థ సీఈఓ శివయ్య మాట్లాడుతూ ఆలయంలో పరిపాలనాపరంగా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహించి ఈపత్రాలను అందజేసినట్లు తెలిపారు. అలాగే ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు మాట్లాడుతూ దేవస్థానంకు ఐఎస్‌ఓ త్రీస్టార్ గుర్తింపు రావడం సంతోషంగా వుందన్నారు. గుర్తింపు పత్రాలు రావడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, పాలకమండలి సభ్యులు నాగరాజునాయుడు, కృష్ణవేణి, స్థానిక టిడిపి నాయకులు గిరిధర్ బాబు, నాగేశ్వర చౌదరి తదితరులు పాల్గొనా న్నరు.

# పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు

## ఎపిలో 22 మంది మృతి

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్ల లోనూ ఏటా వేయికి పైగా కేసులు వచ్చినా, అధికారికంగా మరణాలు నమోదు కాలేదు. కానీ ఈ సారి ఏకంగా పాజిటివ్ కేసుల్లో మరణాల సంఖ్య 22కి చేరింది. అన్ని జిల్లా ల్లోనూ కేసులు గుర్తిస్తున్నా గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో 2023లో 548 పాజిటివ్ కేసులు రాగా, 2024లో 514, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 491వరకు నమోదయ్యాయి. 2023లో తిరుపతి జిల్లాలోనూ 276, 2024లో 184, ఈ ఏడాది 99 కేసులు బయటపడ్డట్టు అధికారుల నివేదికలు తెలుపుతున్నాయి. ఈ ఏడాది కేసుల తీవ్రతలో కాకినాడ (198), విశాఖపట్నం (158) జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నట్లు అధికారులు వివరిస్తున్నారు. స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆసుపత్రుల్లో చేరుతుండ టంతో ప్రాణాల మీదకు వస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పరిసరాల అపరి శుభ్రత, జాగ్రత్తలపై అవగాహన లేమి సమస్యగా మారుతున్నాయన్నారు. చిగ్గర్ అనే చిన్న పురుగు కుట్టడం వల్ల శరీరంపై నల్ల పొక్కు వస్తుంది. పురుగు కుట్టిన వారం రోజుల్లో చలిజ్వరం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాలతో శరీరంపై నల్లని పొక్కు ఉంటే స్క్రబ్ టైఫస్‌గా నిర్ధరించు కోవచ్చని వైద్యులు చెబుతున్నారు. శరీరంపై ఎలాంటి మచ్చ లేకుండా ఈ లక్షణాలు కనిపిస్తే ఎలైసా పరీక్ష నిర్వహించి స్క్రబ్ టైఫస్‌ను తెలుసుకోవచ్చు. శుభ్రత లేమి, తేమ ఉన్న పొదలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) సంచారం ఎక్కువ. ఇది కొత్తగా పుట్టుకొచ్చిన కీటకం కాదని, ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నా కీటకం ప్రమాదకరంగా రూపాంత రం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదంటున్నారు దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మర ణాలు నమోదవుతుండటం కలవరానికి గురి చేస్తోంది. ఈ ఏడాది మొత్తం 11,271 పరీక్షలు నిర్వహించగా.. 2,150 మంది పాజిటివ్ గా నమోదైంది. అయితే, అంటువ్యాధుల కట్టడికి జాతీయ వైద్యసంస్థలు, కీలక రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది. ఏపీలోని చిత్తూరు, తిరుపతి, కాకినాడ, విశాఖపట్టణంలో కేసులు అధికంగా నమోదవుతున్నాయి.

స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆస్పత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాలమీదకు వస్తోందన వైద్యులు పేర్కొంటున్నారు. ఈ వ్యాధి నిర్ధారణ జరిగితే సాధారణ యాంటిబయాటిక్స్ తో నయం అవుతుందని, అస్వస్థతకు గురవ్వగానే నిరక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించు కోవాలని వైద్యులు సూచించారు. అయితే, ఈ స్క్రబ్ టైఫస్ కీటకం కొత్తగా పుట్టుకొచ్చింది కాదు. ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నారు. కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదుకావడం కలవరపెడుతోంది. వ్యాధి పూర్వాపరాలపై లోతుగా అధ్యయనానికి, బ్యాక్టీరియాలో రకాలు గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

## పండగలా ప్రజాసేవలో ప్రభుత్వం

**• టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిది: ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.. ఆ పార్టీ నేతలకు సూచించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులపై ఉందని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డిసెంబరు 31, జనవరి ఒకటో తేదీల్లో ప్రజలకు వివరించాలన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లతో పాటు మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని, అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. మై టిడిపి యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలన్నారు.

## నూతనోత్తేజంతో సరికొత్త ప్రయాణానికి నాంది పలకాలి

**రాష్ట్ర ప్రజలకు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి కొత్త సంవత్సర శుభాకాంక్షలు**



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాత వార్త ప్రతినిధి: గత సంవత్సరపు మధుర జ్ఞాపకాలను మదిలో గుర్తు తెచ్చుకుంటూ సరికొత్త ప్రయాణానికి సిద్ధమ వుతున్న వేళ.. రాష్ట్ర ప్రజ లందరికీ నూతన సంవత్సర శుభా కాంక్షలు.. ఎన్నో ఆశలు, ఆశయాలతో, నూతనోత్తేజంతో సరికొత్త ప్రయాణానికి నాంది పలికే తరుణంలో.. ప్రతి ఒక్కరి కలలు సాకారం చేయాలని ఆ భగవం తుణ్ని ప్రార్థిస్తూ... కొత్త ఏడాది మీ జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను.. నూతన సంవత్సరంలో ప్రజలంతా చిరునవ్వులతో, సిరి సంపదలతో తులతుగాలని ఆకాంక్షి స్తున్నా.. స్వర్ణాంధ్ర రూపశిల్పి, నవ్యాంధ్ర రథసారథి.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కొత్త ఏడాది 2026వ సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధి దిశలో మరింత బలమైన అడుగులు పడాలని ఆశిస్తున్నా.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా.. అభివృద్ధి - సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా, సుపరిపాలన అందించేందుకు మా కూటమి ప్రభుత్వం అనుక్షణం ఆలోచిస్తోంది. అంటూ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్‌టిఆర్ వైద్యవిశ్వవిద్యాలయం ఉద్యోగులకు
# సిపిఆర్‌పై అవగాహన



విజయవాడ (గన్నవరం), డిసెంబరు 31 ప్రభాతవార్త: అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే సిపిఆర్ విధానంపై విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య విశ్వవిద్యా లయం ఉద్యోగులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించా రు. విశ్వ విద్యాలయంలోని ఆలోచన హాల్‌లో ఈకార్యక్ర మాన్ని విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్ పి.చంద్ర శేఖర్ ప్రారంభించారు. ఈసంద ర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేవలం వైద్య వృత్తి నిపుణులకు మాత్రమే కాకుండా సామన్య ప్రజలకు సిపిఆర్‌పై అవగాహన కల్పించటం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడేందుకు వీలవుతుందన్నారు. అకస్మాత్తుగా గుండె ఆగిపోవటం (కార్డియాక్ అరెస్ట్)కు గురైన వ్యక్తికి సత్వరమే సిపిఆర్ చేయటం ద్వారా సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. దేశంలోని ప్రతిపౌరునికి ఈవిధానం పట్ల అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసందర్భంగా సిపిఆర్ చేసే విధానాన్ని డమ్మీపై చేసి చూపించటంతో పాటు, ఉద్యోగులతోనూ చేయించారు. ఈకార్యక్రమంలో ఐఆర్‌సిఎఫ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్‌ఎస్‌సి. చక్రరావు, ఎన్‌టిఆర్ వైద్యవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ప్రొఫెసర్ సుశీల తదితరులు ప్రసంగించారు.




## ఉద్యోగవిరమణ చేసిన ఇంటెలిజెన్స్ అధికారికి సన్మానం

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త: రాష్ట్ర పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగంలో సీనియర్ ఎనలిటికల్ అధికారిగా పనిచేసి ఉద్యోగవిరమణ చేసిన అల్లంశెట్టి భానోజీరావును ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం ఇంటె లిజెన్స్ అదనపు డిజి మహేష్‌చంద్ర లడ్డా కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో మహేష్‌చంద్ర లడ్డా భానోజీ రావు, హేమలత దంపతులను సత్కరించారు. గత 28 సంవత్సరాలుగా ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన భానోజీరావు ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కమీషనర్ కార్యాలయంలో 1992లో విధుల్లో చేరి 1997 నుండి ఇంటెలిజెన్స్ విభాగంలోకి మారారు. పలువురు ఉద్యోగులు భానోజీరావును పూలమాలలతో సత్కరించారు.



## గణనాధుని సన్నిధిలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, డిసెంబరు 31 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి వారిని బుధవారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌కుమార్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు కుటుంబసమేతంగా వేర్వేరుగా దరి ్శంచుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారి వెంట సూపరింటెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు బాలాజినాయుడు, రవి, ఎస్ఐ నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గుడిమల్లం ఆలయం యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

## గుడిమల్లం అలయ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

శ్రీకాళహస్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని కొండ కోనల్లో జలపాతాల మధ్య వెలసిన దివ్యక్షేత్రం గుడిమల్లం. ఈ ఆలయాన్ని ప్రస్తుతం పురావస్తుశాఖ పర్యవేక్షణలో సాగుతుంది. ఈ ఆలయానికి సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ 'యూట్యూబ్ చానల్‌ను' ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిమల్లంలో ఉన్న పరశురామేశ్వరుని ఆలయం భారతదేశంలోనే అత్యుత్తమమైనదని, శివాలయాల్లో ప్రసిద్ది చెందిన అతి పురాతనమైన ఆలయమని వివరించారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు వచ్చి భక్తులకు బస సదుపాయాలు, మధ్యాహ్నం భోజన వసతుల కల్పనకు నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మించుటకు ప్రణాళికా బద్దంగా ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఆలయానికి విస్తృత ప్రచారం నిర్వహించుటకు యూట్యూబ్ చానల్‌ను ఏర్పాటు చేసుకోవటం అభినందనీయం అన్నారు. శ్రీకాళహస్తి, తిరుపతి పుణ్యక్షేత్రాల చెంత ఉన్న గుడిమల్లం ఆలయాన్ని అభివృద్ధి పరచుటకు రాష్ట్ర పర్యాటక శాఖ తమ బస్సులను నడుపుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గిరినాయుడు, ఇఓ రామచంద్రారెడ్డి, తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు నాయుడు, ధనుంజయులు నాయుడు, వేమూరి బాలాజి, కమిటి సభ్యుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టెంపో డ్రైవర్ సజీవదహనం

**• రంగారెడ్డిపల్లిలో రోడ్డు ప్రమాదం • వాహన యజమానికి గాయాలు**

**• ప్రకాశం జిల్లా రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి వద్ద ఘటన**



రాచర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త: ప్రకాశం జిల్లా రాచర్ల మండలం రంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలోని నంద్యాల- ఒంగోలు జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఎర్రిస్వామి(50) సజీవ దహనం కాగా డ్రైవర్ ప్రక్క ఉన్న వాహన యజమాని కన్నంపల్లి జయరామిరెడ్డికి గాయాలయ్యాయి. ముందున్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రమాద తీరును బట్టి తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే ఎపి02 టిహెచ్ 4111 నంబర్ గల వాహనం జీడిపప్పు లోడుతో తుని నుండి అనంతపురం వెళ్తున్నది. బుధవారం తెల్లవారుజామున 5:45గంటల ప్రాంతంలో రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి సమీపంలోకి రాగానే డ్రైవర్ నిద్ర మత్తు కారణం లేదా ప్రమాదవశాత్తు ముందున్న, లేదా వెళ్తున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో డ్రైవర్ వాహన క్యాబిన్‌లో స్టీరింగ్, సీట్ మధ్యలో ఇరుక్కుపోయి బయటపడే వీలు లేకపోవడంతో సజీవ దహనమయ్యాడు. డ్రైవర్ ప్రక్కన ఉన్న వాహన యజమాని స్వల్ప గాయాలతో బయటపడగా 108 వాహనం ద్వారా అతనిని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిఐ పి చంద్రశేఖర రావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమవుతున్న వాహనం మంటలను ఆర్పివేశారు. రాచర్ల ఎస్ఐ పి కోటేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాటుచేసి, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని యడవల్లి వీఆర్వో ఎస్ రంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# వక్ఫ్‌బోర్డు సమావేశం... ముతావలీల నియామకం



విజయవాడ (గన్నవరం), డిసెంబరు 31 ప్రభాతవార్త: వక్ఫ్‌బోర్డు సమావేశంలో పలు మేనేజింగ్ కమిటీలు, ముతావల్లిలను నియమించారు. వక్ఫ్‌బోర్డు 11వ సమావేశం బుధవారం విజయవాడ కాళేశ్వరావు మార్కెట్‌లోని ఏపివక్ఫ్‌బోర్డు కార్యాలయంలో చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 28జిల్లాల ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లతో జిల్లాల, శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులు, ఫిర్యాదులు, పాత ఉత్తర్వుల అమలుపై చర్చించారు. మెమొలు క్లియర్ చేయటంపై జరుగుతున్న ఆలస్యంపై చైర్మన్ అధికారులను వివరణ కోరారు. ఫేస్-1 ఉమీద్ పోర్టల్ నమోదు 100శాతం పూర్తిచేసినందుకు ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లను అభినందించారు. ఈస్ఫూర్తితో ఫేస్-2 నమోదును సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. పెండింగ్ పనుల్లో నిర్లక్ష్యం వీడి పనులను వేగవంతం చేయాలని, నిర్దిష్టగడువు నిర్దేశించుకుని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బోర్డుసభ్యులు ఎమ్మెల్సీ రూహుల్లా, ఎమ్మెల్యే మొహమద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్‌బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, బేపారి జాకిర్ అహ్మద్, సీఈఓ మొహమద్ ఆలీ, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.



# బర్డ్ ఆస్పత్రిలో త్వరలో వైద్యులు భర్తీ

**మోకాలిమార్పిడి శస్త్రచికిత్సల రోగులకు చెన్నై ట్రస్ట్ ఉదారత**

తిరుమల, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ భారతదేశంలోనే పేరెన్నికగన్న ప్రముఖ ఆర్థో ఆస్పత్రి టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో ఖాళీలను భర్తీచేయడానికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. ఇప్పటికే అవసరమైన వైద్యుల నియామకం, ఖాళీల భర్తీపై మరింతమంది డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది నియామకం కానున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులు కలిగిఉండి, మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్న రోగులలో ఏటా వందమంది నుండి 150మంది రోగులకు అయ్యే పూర్తి ఖర్చును భరించడానికి చెన్నైకి చెందిన గువీ హెల్త్‌కేర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను వినియోంచుకోవడంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, టిటిడి బోర్డు సభ్యులు జానకిదేవి, నరేశ్‌కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.



శ్రీవాసుదేవానంద సరస్వతి జీకి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మవారి సేవలో శ్రీవాసుదేవానంద సరస్వతి జీ

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 31 ప్రభాతవార్త: శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లోని ముఖ్యమైన ధర్మకర్తలలో ఒకరైన పూజ్య శ్రీ స్వామి వాసుదేవానంద సరస్వతి జీ మహారాజ్ (ప్రయాగ్‌రాజ్) బుధవారం దుర్గమ్మవారి దర్శనానికి రాగా ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామిజీ శ్రీఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**దుర్గమ్మవారి ఆలయానికి విరాళాలు:**

దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బెంగళూరుకు చెందిన మద్దూరి శ్రీనివాసరావు, వీర వెంకట శ్రీ లక్ష్మి ్మ దంపతులు, వారి పిల్లలు సాన్వి, షైవి రూ. 1 లక్ష విరాళం అందించారు. విశాఖపట్నంకు చెందిన వంగపండు తిరుపతి, సత్యవతి దంపతులు శ్రీ కనకదుర్గ దేవస్థానం డెవలప్‌మెంటల్ ట్రస్ట్ పథకం కింద ఆలయానికి రూ. 1,00,116/ విరాళంగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు అందించారు. ఆలయ అర్చకులు, అధికారులు దాతలకు అమ్మవారి శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు.

# పవర్ చాలా కీలకం

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్
- ఎపి పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరణ

విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: అన్ని రంగాల్లోకన్న విద్యుత్తు రంగం చాలా కీలక మైనదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ అన్నారు. 24 గంటలూ విద్యుత్తు సరఫరా చేయడం అనేది మన లక్ష ్యమన్నారు.ఏపీ పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరణ, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ 6వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె.విజయానంద్ పాల్గొన్నారు. విజయానంద్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోకన్న విద్యుత్తు రంగం చాలా కీలకమైనదని 24 గంటలూ విద్యుత్తు సరఫరా చేయడం అనేది మన లక్ష ్యమన్నారు. నాణ్యతతో కూడిన విద్యుత్ నిరంతర సరఫరాతో ప్రజల్లో సంతృప్తి స్థాయి ప్రభుత్వంపై గౌరవం పెరుగుతాయన్నారు. విద్యుత్ రంగ సెక్టార్ లో అనేక అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. దేశంలో సాంకేతికతను వినియోగించుకునే సంస్థల్లో విద్యుత్ రంగ సంస్థ కూడా ఒకటన్నారు. విద్యుత్ సరఫరాలో తక్కువ స్థాయిలో అనగా 9.6 శాతం మాత్రమే విద్యుత్ లాస్‌తో సరఫరా చేసే రాష్ట్రంగా మనం గుర్తింపు పొందామన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నాణ్యతను మెరుగు పరుస్తూ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా మన సంస్థ చర్యలు తీసుకుంటుం దన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ ఆర్థిక సంస్థల సహకారంతో పూర్తి స్థాయిలో నూరు శాతం రాష్ట్రాన్ని విద్యుదీకరించుకున్నామన్నారు. కొండ ప్రాంతా లు గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో విద్యుత్ రంగం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యుత్ శాఖలో క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకూ ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించడం మనకు గర్వకారణం అన్నారు. ప్రజలకు సేవ చేయడం లో విద్యుత్ రంగ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రి ఫేస్ విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ రంగానికి ఉచితంగా 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి యూనిట్ కాస్ట్ 4 రూపాయల 60 పైసలు ఉండేలా అదేవిధంగా 2029 నాటికి కాస్ట్ అఫ్ పవర్ రూ.4 లక్ష్యంతో ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలని సిఎస్ కె. విజయానంద్ అన్నారు.

ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ఏపీ సీపీడీసీఎల్ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక సాంకేతికథ వినియోగించుకొని విద్యుత్ సరఫరాలో లాస్ తగ్గిస్తూ మెరుగైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలు చేస్తూ సాంప్రదాయేతర వనరులు వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి తదితర రంగాలపై దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని నాగలక్ష్మి ్మ అన్నారు.



ఎపి పవర్ యుటిలిటీస్ డైరీ 2026 ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

నెడ్ క్యాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎం కమలాకర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించుకున్న ఇంధన లక్ష్యాలను, ముఖ్యంగా సోలార్, విండ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో సాధించాల్సిన ప్రగతిని వివరించారు.. 2029 నాటికి నిర్దేశించుకున్న ఇంధన సామర్థ్య లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఏపీ సిపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎపిసిపిఎల్ కంపెనీని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి ఎంతో కష్ట పడుతున్నారని రాబోయే కాలంలో కూడా ఇలాగే పని చేయాలన్నారు.. పీఎం సూర్యఘర్‌ను ప్రతి ఇంటిపైన ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం కోసం కృషి చేస్తున్నామన్నారు. గతంలో 6062 ఉన్న ప్రజాభిప్రాయం, డిసెంబర్ నాటికి 75 కి చేరింది. దీనిని 85కి తీసుకెళ్లడమే లక్ష ్యం అని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్, సరైన వోల్టేజ్ అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు.చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను అరికట్టి భద్రతా ప్రమాణాలను పాటించడంపై దృష్టి సారించా మన్నారు. రాష్ట్రాన్ని విద్యుత్ ప్రమాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం, "100 సేఫ్టీ 0 యాక్సిడెంట్స్" అనే లక్ష్యాన్ని చేరుకోవడం మన విధి అన్నారు. విద్యుత్ ప్రమాదాల సంఖ్యను తగ్గించ దానికి ప్రజల్లో అవగాహన కల్పించడం ఒక ఉద్యమంలా జరగాలన్నారు. ప్రతి ఇంట్లోనూ మెయిన్ డిస్ట్రిబ్యూషన్ బాక్స్‌లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇది షార్ట్ సర్క్యూ ట్, లీకేజ్ కరెంట్ మరియు ఫాల్ట్ వైరింగ్ వంటి సమ స్యల నుండి రక్షణ ఇస్తుందని విజయలక్ష్మి ్మ అన్నారు.

జేఎండి (హెచ్ఆర్‌డి) జేఎండి (విజిలెన్స్) సూర్యసాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ గత ఏడాది సుమారు 130 కిలోమీటర్ల సర్క్యూట్ లైన్లను మరియు 1200 మెగా వాట్ల అదనపు ట్రాన్స్మిషన్ సామర్థ్యాన్ని జోడించడం జరిగిందన్నారు. డిస్కామ్ల పరిధిలో కొత్తగా 27 సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. గత ఏడాది దాదాపు 80,000 మిలియన్ యూనిట్ల విద్యుత్తును సరఫరా చేయగా, గరిష్ట డిమాండ్ 13,120 మెగావాట్లకు చేరుకుందన్నారు. రాష్ట్ర విద్యుత్ సామర్థంలో సుమారు 40 వాటా సోలార్ మరియు విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులదే అని సూర్య సాయి ప్రవీణ్ చంద్ అన్నారు. అనంతరం విద్యుత్ రంగ సంస్థలకు చెందిన 2026 నూతన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐ పృథ్వీతేజ్, సిజియంలు, జియంలు, సిఇలు, ఎస్ఇలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

## వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, నేరాలు పెరిగాయని వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని తెలిపారు. బాధిత మహిళలకు వైసిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. శాంతిభద్రతల్లో జాతీయ స్థాయిలో రాష్ట్రం అట్టడుగున ఉందన్నారు. శాంతిభద్రతల వైఫల్యంపై సిఎం చంద్రబాబుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లేఖ రాశారని, కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్వయంగా తెలిపారని వివరించారు. జగన్ హయాంలో దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటుచేసి మహిళలకు అండగా ఉన్నామన్నారు. ఇక యాప్ పేరుతో సచివాలయ ఉద్యోగులను వేధించడం సరికాదని, వాట్సాప్ గవర్నెన్స్ ఫెయిలైతే ఆ నెపం సచివాలయ ఉద్యోగులపై పెడితే ఎలాగని వైసిపి ఉద్యోగుల విభాగం నాయకులు చంద్రశేఖరరెడ్డి విమర్శించారు. మనమిత్ర యాప్ పేరుతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ సేవలను 68 శాతం మంది ప్రజలు ఉపయోగించడం లేదని ప్రభుత్వ సర్వేలో వెల్లడైందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థ బాగుందని అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలపై బలంగా రుద్దారన్నారు.

**ప్రసాదంలో నత్త ఉందన్న వారిపై కేసు: నాగార్జున యాదవ్**

సింహాచలం ఆలయంలోని పులిహోరలో నత్త వచ్చిందని ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే కేసు నమోదు చేశారని వైసిపి అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అన్నారు. పులిహోరలో నత్త ఉందని యాత్రికులు ఫిర్యాదు చేస్తే ప్రసాదాన్ని లాక్కుని దిక్కున్నచోట చెప్పుకోవాలన్నారని, సోషల్ మీడియాలో పెడితే వారిపై అన్యాయంగా కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీనియర్ రెసిడెంట్లుగా 784 మంది స్పెషలిస్టులకు పోస్టింగులు

- మానవ జోక్యానికి చెక్
- ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానంలో పిజి వైద్యులకు ఆటోమేటిక్‌గా ఉత్తర్వులు
- 6 నెలల అనంతరం మరో ఆస్పత్రిలో విధులు
- మార్కుల ప్రాతిపదికన పారదర్శకంగా పోస్టింగులు
- వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలోని సెకండరీ/ టీచింగ్ ఆసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్‌గా ఏడాదిపాటు పనిచేసేలా పీజీ మెడికల్ వైద్యులకు పోస్టింగులు ఇచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మానవ ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ కౌన్సె లింగ్ ద్వారా మొత్తం 23 డిపార్ట్మెంట్లలో పోస్టింగులు ఇచ్చినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్టింగులు పొందిన వైద్యులు జనవరి 5వ తేదీలోగా సదరు ఆసుపత్రుల్లో విధుల్లో జాయిన్ కావాలని స్పష్టం చేసారు. 202223 విద్యా సంవత్సరంలో రాష్ట్ర కన్వీనర్ కోటాలో, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో ప్రవేశాలు పొంది, పీజీ పూర్తిచేసిన వైద్యులు ఏడాదిపాటు తప్పనిసరిగా ప్రాంతీయ, సామాజిక, జిల్లా, బోధనాసుపత్రుల్లో పనిచేసే విధానం అమల్లోకి వచ్చింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గత వారం జారీచేసిన నోటిఫికేషన్ అనుసరించి కన్వీనర్ కోటాలో 784 మంది ప్రవేశాలు పొందారు. వీరిలో 8 మంది మినహా మిగిలిన వారు ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 348 మందికి (13 డిపార్ట్మెంట్‌లు) జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనిక్, పిడియాట్రిక్, ఇతర స్పెషాలిటీల్లో పనిచేసేలా సెకండరీ (సీహెచ్‌సీ, ఏరియా, డిస్ట్రిక్ట్) ఆసుపత్రుల్లో పోస్టింగులు ఇచ్చారు. మిగిలిన వారిని బోధనాసుపత్రులకు కేటాయించారు. ప్రతి వైద్యుడు 6 నెలలపాటు ఒక బోధనాసుపత్రి, మరో 6 నెలలపాటు సెకండరీ ఆసుపత్రిలో పనిచేయాల్సి ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు వెల్లడించారు. ప్రస్తుతం వైద్యులకు అందజేసిన పోస్టింగు ఉత్తర్వుల్లోనే 6నెలల అనంతరం ఏ ఆసుపత్రిలో పనిచేయాలో కూడా స్పష్టంగా తెలిపినట్లు పేర్కొన్నారు. నాన్ క్లినికల్ (ఆరు బ్రాంచ్‌లు) వైద్యులు బోధనాసుపత్రుల్లోనే పనిచేయాలి. అలాగే రేడియోషన్ ఆంకాలజీ వంటి బ్రాంచెస్ వారికీ కూడా టీచింగ్ ఆసుపత్రులోనే పోస్టింగులిచ్చారు.


మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎంబీబీఎస్, పీజీ, ఇతర ప్రవేశాల్లో అనుసరించిన ఆన్లైన్ కౌన్సె లింగ్ విధానాన్నే సీనియర్ రెసిడెంట్స్‌కు పోస్టింగులు ఇవ్వడంలోనూ అనుసరించినట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ తెలిపారు. పీజీ వైద్య విద్య పరీక్షల్లో సాధించిన మార్కుల ప్రతిపాదికన ప్రాధాన్యతా క్రమంలో పోస్టింగులు ఇచ్చామన్నారు. పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగిందని పేర్కొన్నారు. కౌన్సె లింగ్‌లో పాల్గొనని వారికి ఒరిజనల్ డిగ్రీ పట్టాల జారీ జరగదని, లేదంటే జరిమానా కింద రూ.40 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశాను. 784 మందిలో 8 మంది ఆప్షన్లు ఇవ్వలేదని చెప్పారు. నిబంధనల ప్రకారం వీరికి కూడా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పీజీ వైద్య విద్య పూర్తిచేసిన వారు 18 నెలల్లోగా ఏడాదిపాటు ప్రభుత్వ సర్వీసులో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

# రాజస్థాన్ ఓపియం స్మగ్లర్ల బెయిల్ రద్దు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అమాయకులను మాదకద్రవ్యాల వ్యసనపరులుగానూ, చిన్నపాటి స్మగ్లర్లుగా మార్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్న రాజస్తాన్‌కు చెందిన ముగ్గురు ఓపియం స్మగ్లర్లకు నాంపల్లి కోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను హైకోర్టులో ఈగల్ పోలీసు లు రద్దు చేయించారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా బుధవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జాలోర్‌కు చెందిన సావ్‌లారాం బిష్ణోయ్, హపురాం బిష్ణోయ్, లాలారాం బిష్ణోయ్‌లు ఈ ఏడాది జూలై నెలలో రాజస్తాన్ నుంచి భారీగా ఓపియం తె స్తూ ఈగల్ పోలీసులకు హైదరాబాద్‌లో పట్టుబడ్డారు. వీరిని అరెస్టు చేసి విచారించగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. అమాయకులను ఓ పియం వ్యసరప రులుగా వీరు మారుస్తున్నట్లు తేలింది. శృంగార సామర్థ్యం పెంచేందుకు ఓపియం వాడాలని యువతను పాడు చేస్తున్నట్లు తేలింది, ఓపియంకు అలవాటుపడిన వారు ఆ తరువాత శారీరకంగా బలహీనంగా మారి అనా రోగ్యం పాలై చివరకు చనిపోతున్నట్లు తేలింది. ఈ ముగ్గురి కారణంగా అనేక మంది వ్యసనపరులుగా మారగా కొందరు స్మగ్లర్లుగా మారారు. వీరిని చంచల్‌గూడ జైలులో నిర్బంధించగా నాంపల్లి కోర్టు వీరికి ఇ టీవలే బెయిల్ ఇచ్చింది. కాగా బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితులు మళ్లీ ఇదే దందాను మొదలు పెట్టడంతో నాంపల్లి కోర్టు నిర్ణయాన్ని ఈగల్ పోలీసులు హైకోర్టులో సవాల్ చేసి ముగ్గురి బెయిల్‌ను తాజాగా రద్దు చేయించారు. అనంతరం ముగ్గురిని మళ్లీ అరెస్టు చేసి జైలుకు తరలించారు.

# మహారాష్ట్ర డిజిపిగా సదానంద్ దాతే

## ముంబయి ఉగ్రదాడుల ఏరివేత హీరోకు అత్యున్నత పదవి



**ముంబయి, డిసెంబరు 31:** మహారాష్ట్ర కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి, 26/11 ముంబై ఉగ్రదాడుల హీరో సదానంద్ వసంత్ దాతే నియమితులయ్యారు. ప్రస్తుత డిజిపి రష్మీ శుక్లా జనవరి 3న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆమె స్థానంలో దాతేను నియ మిస్తూ మహారాష్ట్ర హోం శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. 1990 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన సదానంద్ దాతే, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తూ ఇటీవలే మహారాష్ట్ర కేడర్‌కు తిరిగి వచ్చారు. 2008 నవంబర్ 26న ముంబైపై ఉగ్రవాదులు దాడి చేసినప్పుడు, అప్పటి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా ఉన్న దాతే చూపిన ధైర్యసాహసాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. కామా అండ్ అల్బెస్ ఆసు పత్రిలో ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్‌లతో ఆయన ముఖాముఖి తలపడ్డారు. ఈ క్రమంలో ఉగ్ర వాదులు విసిరిన గ్రెనేడ్ పేలడంతో తీవ్రంగా గాయ పడినప్పటికీ, ఆయన వెనక్కి తగ్గకుండా పోరాటం కొనసాగించారు. ఆయన సాహసానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి శౌర్య పతకంతో సత్కరించింది. సదానంద్ దాతే తన కెరీర్‌లో అనేక కీలక పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. మహారాష్ట్ర ఏటీఎస్ చీఫ్‌గా, ముంబై జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్, క్రైమ్ బ్రాంచ్‌లోనూ పని చేశారు. మీరాభయం దర్, వసాయి విరార్ (ఎంబీవీవీ) పోలీస్ కమిషనరేట్‌కు తొలి కమిషనర్‌గా కూడా ఆయనే వ్యవహరించారు. కేంద్ర సర్వీసుల్లో భాగంగా సీబీఐలో డీఐజీగా, సీఆర్పీఎఫ్‌లో ఐజీగా కూడా సేవలం దించారు. విద్యాపరంగా కూడా ఆయన ఉన్నత అర్హతలు కలిగి ఉన్నారు. పుణే యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడమే కాకుండా, క్వాలిఫైడ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌గా కూడా గుర్తింపు పొందారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఎంప్యానెల్‌మెంట్ కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన నియా మకాన్ని ఖరారు చేసింది. జనవరి 3న బాధ్యతలు స్వీకరించ నున్న సదానంద్ దాతే, సుమారు 2 లక్షల మంది సిబ్బంది ఉన్న మహారాష్ట్ర పోలీస్ దళానికి నేతృత్వం వహించనున్నారు.

# జనవరి 10, 11 తేదీలలో ఫ్లెమింగో ఫెస్టివల్

- అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- పండుగ వాతావరణంలో చేపడుతాం
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ




సూళ్లూరుపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త: జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూళ్లూరుపేటలోని స్థానిక టీవీ ఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జూ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట శ్రీకాళహస్తి ఆర్‌డిఓలు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి,పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డిఎస్పీలతో కలిసి కోఆర్డినేషన్ మీటింగును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ... జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా, ప్రజారంజకంగా నిర్వహించాలన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం మూడు రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్ ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు ఏడు ప్రాంతాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సూళ్లూరుపేట, నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్, శ్రీ సిటీ, ఉబ్బల మడుగు జలపాతం తదితర ప్రాంతాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమని, అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేపట్టాలన్నారు. గత సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా రాజకీయ నాయకులు, మీడియా సహకారంతో విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందుకు తగిన విధంగా అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. బీవి పాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్లాన్ చేస్తున్నామన్నారు.ఇరుకం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలలో అవసరమైనరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో చేపడుతామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. గతంలో నిర్వహించిన ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని అదే రీతిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను అధికారులందరూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. నేలపట్టు, బీవీ పాలెం వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు బ్యాంకుల్లో 13.40 కోట్లు

## పైరసీ లావాదేవీల్లో ఐబొమ్మరవి సంపాదన

## ఇంకా బహిర్గతంకాని పలు వివరాలు

## 12 రోజులు విచారణ జరిపిన పోలీసులు




**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి మూడవ దఫా కస్టడీ విచారణ కు సంబంధించిన రిమాండు రిపోర్టులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. 12 రోజుల పాటు ఇతన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించి సినీ పైరసీకి సంబంధించి కీలక విషయాలను వెలుగులో కి తేవడం తెలిసిందే. దీనిపై సైబర్ క్రైం పోలీసులు బుధవారం నాంపల్లి కోర్టులో రిమాండు రిపోర్టును సమర్పించారు. సినిమా పైరసీ కోసం రవి రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను కొన్నాడని ఇందులో నార్మల్ దానికి 100డాలర్లు, హెచ్‌డి ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడని పోలీసుల రిమాండు రిపోర్టులో వుంది. ఈ సందర్భంగా జరిగిన లావాదేవీలలో సంపాదించిన డబ్బులను దాచుకునేందుకు రవి మొత్తం ఏడు బ్యాంకు ఖాతాలను వాడినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో మొత్తం 13.40 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు తేలిందని పోలీసుల రిమాండు రిపోర్టులో వుంది. దీంతో పాటు పైరసీ సినిమాలను బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసినందుకు మరో 1.78 కోట్ల రూపాయలను రవి సంపాదించాడని పోలీసులు రిమాండు రిపోర్టులో తెలిపారు. ఇలా సంపాదించిన సొమ్ము నుంచి 90 లక్షల రూపాయలను రవి తన సోదరి చంద్రికకు పంపినట్లు పోలీసులు తేల్చారు. కాగా ఈ నగదు లావాదేవీలన్నీ రవి డాలర్ల రూపంలోనే జరిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. తన స్నేహితుడు రాకేష్ ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్ పైరసా నిర్వహించి వీటి ద్వారా సంపాదించిన సొమ్మును రవి తన జల్సా జీవితానికి వాడినట్లు పోలీసులు తేల్చా రు. సైబరాబాద్ పరిధిలోని కూకట్‌పల్లిలోనే రవి తన కార్యాలయం నడిపినట్లు పోలీసుల విచా రణలో తేలింది. విదేశాలలో కరేబియన్ దీవులు, నెథర్లాండ్స్ లో కార్యాలయాలు నిర్వహించాడు. అక్రమాల ద్వారా సంపాదించిన సొమ్ములో పది కోట్ల రూపాయలను రవి జల్సాగా జీవిం చేం దుకు ఖర్చు చేసినట్లు తేలింది. ఖరీదైన పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలో పార్టీలు చేసుకునేవాడని పోలీసు లు తేల్చారు. రవి ఖాతాలలో ప్రస్తుతం మూడు కోట్ల రూపాయలు వున్నాయని, వీటిని జప్తు చేసినట్లు పోలీసులు కోర్టుకు తెలిపారు.

# 'నా అన్వేషణ్ణ యూట్యూబ్ ఛానెల్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాత వార్త:** నా అన్వేషణ యూ ట్యూబ్ ఛానెల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం సోషల్ మీడియా ద్వారా నా అన్వేషణ యూ ట్యూబ్ ఛానెల్ మత విద్వేషాలను రెచ్చగొడుతున్న ఆరోపణలపై సినీనటి కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నా అన్వేషణ పేరుతో కొనసాగుతున్న యూ ట్యూబ్ ఛానెల్ ద్వారా నిందితుడు అన్వేష్ హిందూ సమాజం, హిందూ మతం, దేవతలు, సంప్రదాయాలపై దూషణాత్మక, అభ్యంతరకర, రెచ్చగొట్టే వ్యాక్యలు చేస్తూ వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలను అవమానించడం, పురాణాలను వక్రీకరించడం, మత విద్వేషాలను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

1-01 pg10exH.qxd:1-01 pg10exH.qxd 1/1/02 6:11 AM Page 1



## మహిళల ఫుట్‌బాల్ లీగ్‌లో
# సెసాపై ఈస్ట్ బెంగాల్ విక్టరీ



**న్యూఢిల్లీ:** భారత మహిళల లీగ్ (ఐడబ్ల్యూఎల్)లో భారత్ మహిళల ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ గగులోత్ సౌమ్యతో పాటు, ఫాజిలా ఇక్వాపుట్ విజృంభించి హ్యాట్రిక్ సాధించారు. లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ తరపున ఆడుతున్న సౌమ్య, ఫాజిలా కూడా హ్యాట్రిక్ గోల్స్ కొట్టడంతో భారత్ మహిళల లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ రికార్డు విజయం ఖాతాలో వేసుకుంది. ఈ లీగ్‌లో భాగంగా నాలుగో రౌండ్ మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు 9-0 గోల్స్ తేడాతో సెసా ఫుట్‌బాల్ అకాడమీపై విజయం సాధించింది. సౌమ్య (65వ నిముషం, 54,86) మూడు గోల్స్‌తో సత్తా చాటగా, ఫాజిలా ఇక్వాపుట్ (9, 22, 25, 72) నాలుగు గోల్స్‌తో దుమ్ము రేపింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఈస్ట్ బెంగాల్ జట్టు తమ స్థాయిని ప్రదర్శిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. మ్యాచ్ ఆరంభమైన ఆరో నిముషంలోనే సుష్మిత ప్రత్యర్థి పోస్ట్‌పై దాడి చేయగా, అక్కడున్న గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి గోల్ చేసి బెంగాల్ ఖాతా తెరచింది. మరో మూడు నిముషాల తర్వాత సుష్మిత ఇచ్చిన పాస్‌ను షాజిలా మరో గోల్‌తో జట్టు స్కోరును రెట్టింపు చేసింది. ఇక్కడ నుండి బెంగాల్ పదే పదే దాడులతో రెచ్చిపోగా వాటిని అడ్డుకోవడంతో సెసా జట్టు విఫలమైంది. ఈ క్రమంలో మూడు నిముషాల వ్యవధిలో మరో 2 గోల్స్ కొట్టిన ఫాజిలా హ్యాట్రిక్ పూర్తి చేసుకోగా, సులాజన రౌల్, రెస్టి చెరో గోల్ సాధించారు. దీంతో హాఫ్ టైమ్ ముగిసే సరికి బెంగాల్ 6-0తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ద్వితీయార్థంలో సౌమ్య మరో 2 గోల్స్, ఫాజిలా మరో గోల్ చేసింది. దీంతో ఈస్ట్ బెంగాల్ భారీ విజయాన్ని చవిచూసింది.

## పురుషుల హాకీ
## ఛాంపియన్‌గా పంజాబ్



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా-2025 రౌండ్‌గ్లాస్ పంజాబ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో, రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ ఎస్‌జిపిసి హాకీ అకాడమీపై 4-0 తేడాతో నిర్ణయాత్మక విజయం సాధించి టైటిల్‌ను గెలుచుకుంది, సుఖ్‌ప్రీత్ సింగ్ (27వ నిముషంలో), జర్మాన్ సింగ్ (35), సుఖ్‌మన్‌ప్రీత్ సింగ్ (51), మరియు అమన్‌దీప్ (56) గోల్స్ చేసి తమ ఛాంపియన్‌షిప్‌ను ఖాయం చేసుకున్నారు. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో, నామ్‌ధారి 11 జట్టు ఘుమన్‌హెరా రైజర్స్ అకాడమీపై 7-0 తేడాతో ఘన విజయం సాధించింది. బిహారా సింగ్ (23), (52) రెండుసార్లు గోల్స్ చేశాడు, మరియు గురుదయాల్ సింగ్ కూడా (30) మరియు (58) రెండు గోల్స్ చేశాడు. విక్రమ్ (26),నిఖిల్ (41), సెహాజ్‌ప్రీత్ సింగ్ (53) ఒక్కొక్క గోల్ చేశారు. అంతకు ముందు పంజాబ్ మరియు ఎస్‌జిపిసి హాకీ క్లబ్ 3వ హాకీ ఇండియా జోన్స్ ఎ, బి జోన్ల సెమీఫైనల్ మ్యాచ్‌లను గెలుచుకుని ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొదటి సెమీఫైనల్లో పంజాబ్ ఘుమన్‌హెరా రైజర్స్ అకాడమీపై 8-1 స్కోరుతో విజయం సాధించింది. ప్రిన్స్ సింగ్ (7, 58) రెండుసార్లు. అమన్‌దీప్ (11, 47) రెండుసార్లు గోల్స్ చేశారు. జర్మాన్ సింగ్ (25, 59) బ్రేస్ సాధించాడు. వరీందర్ సింగ్ 2 నిమిషాల్లోనే స్కోరింగ్‌ను ప్రారంభించగా, ఉత్కర్ష్ 13 నిమిషాల్లో ఒక గోల్ చేశాడు. హితేష్ కటారియా రైజర్స్‌కి (47) ఏకైక గోల్ చేశాడు. రెండవ సెమీఫైనల్‌లో, ఎస్‌జిపిసి నామ్‌ధారి 2-1 తేడాతో విజయం సాధించింది.

## 2025 ప్రపంచ క్రీడల్లో..
# మహిళల ఆధిపత్యం

### భారత్ అథ్లెట్లదే రాజ్యం



**న్యూఢిల్లీ:** భారత మహిళా అథ్లెట్లు ప్రపంచ క్రీడా రంగాలను జయించిన సంవత్సరంగా 2025 నిలిచింది. భారత మహిళా అథ్లెట్లు కేవలం కేవలం అగ్రస్థానంలో రాణించి పతకాలు గెలవడమే మాత్రమే కాదు చెస్, ప్రపంచ ఛాంపియన్ బాక్సర్ల నుండి అంధ క్రికెటర్లు, స్కీయర్లు, ఐస్ హాకీ ఆటగాళ్ళు, కబడ్డీ డిఫెండర్లు, వికలాంగ ఆర్చర్లు మరియు ప్రాథమిక గుర్తింపు కోసం ఇప్పటికీ పోరాడుతున్న ఫుట్‌బాల్ క్రీడాకారుల వరకు వివిధ రంగాలలో ఇది ప్రత్యేకంగా నిలిచింది. దివ్య దేశ్‌ముఖ్ 2025 ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. 15వ సీడ్‌గా టోర్నమెంట్‌లోకి ప్రవేశించిన దివ్య ప్రపంచంలోని అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణులను మట్టికరిపించింది. అలాగే నవంబర్ 23న, భారత మహిళా అంధుల క్రికెట్ జట్టు తొలి మహిళల టి20 అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. శ్రీలంక, అమెరికా, పాకిస్తాన్, ఆస్ట్రేలియా ఓడించిన భారత్ ఫైనల్‌లో నేపాల్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తుచేసి టోర్నమెంట్‌ను అజేయంగా ముగించింది. ఇక దశాబ్దాలుగా, ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ భారత క్రికెట్ కథలో కనిపించని అంశంగా ఉంది. నవంబర్ 2న నవీ ముంబైలో అది మారిపోయింది. దక్షి ణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి మహిళల వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. భారతీయ మహిళలు బాక్సింగ్ రింగ్‌ను సొంతం చేసుకున్నప్పుడు 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో, ప్రతి భారతీయ పతకాన్ని ఒక మహిళ గెలుచుకుంది. క్రొయేషియాలో జరిగిన ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తొలిసారి ఆంటిమ్ పంగల్ మహిళల 53 కిలోల విభాగంలో 21 ఏళ్ల ఆమె కాంస్యం గెలుచుకుంది. ఛాంపియన్‌షిప్‌లలో ఇది భారతదేశానికి ఏకైక పతకం. మహిళల ఆసియా కప్‌లో భారత మహిళల ఐస్ హాకీ జట్టు మలేషియా, కిర్గియాజన్ వంటి జట్లను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. సౌత్ అమెరికా కప్‌లో భవాని 5 కి.మీ ఈవెంట్‌లో కాంస్యం సాధించి క్రాస్‌కంట్రీ స్కీయింగ్‌లో అంతర్జాతీయ పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా నిలిచింది. నవంబర్‌లో, చెన్నైకి చెందిన 23 ఏళ్ల అనుపమ రామచంద్రన్, ప్రపంచ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా నిలిచింది. ఢాకాలో జరిగిన మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టైటిల్‌ను భారత మహిళలు విజయవంతంగా నిలబెట్టుకున్నారు. శీతల్ దేవితో వరల్డ్‌లోనే ప్రపంచ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా చేతులు లేని ఆర్చర్‌గా నిలిచింది.



# టెస్ట్‌ల్లో బుమ్రా నం.1

### టాప్ 10లో శుభ్‌మాన్ గిల్

**న్యూఢిల్లీ:** ఐసిసిటెస్ట్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో శుభ్‌మాన్ గిల్ టాప్ 10లోకి ప్రవేశించాడు. బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఒక స్థానం మెరుగుపరుచుకుని కొత్త ప్రపంచ నంబర్ 2 టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ సందర్భంగా రెండు ఇన్నింగ్స్‌లలో నలుగురు ఇంగ్లీష్ బ్యాటర్లను ఔట్ చేసిన ఎడమచేతి వాటం బౌలర్ 843 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాడు. భారత్‌కు చెందిన్ బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. అహ్మదాబాద్‌కు చెందిన 32 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ ర్యాంక్‌లో 879 రేటింగ్ పాయింట్లతో నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ 2025-26 సిరీస్‌లో ఒకే ఒక టెస్ట్ ఆడిన పాట్ కమ్మిన్స్ రెండు స్థానాలు దిగజారి ఇప్పుడు 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన గస్ అట్కిన్సన్ 4 స్థానాలు మెరుగుపరుచుకుని ఇప్పుడు 12వ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఐదు పరుగులతో మెల్‌బోర్న్‌లో ఇంగ్లాండ్ విజయానికి కారణమైన జోష్ టంగ్యూ 13 స్థానాలు ఎగబాకి 30వ స్థానానికి చేరుకున్నాడు. ఇక టెస్ట్ బ్యాట్స్‌మన్ ర్యాంకింగ్స్‌లో హ్యారీ బ్రూక్ మూడు స్థానాలు ఎగబాకి రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ రెండు స్థానాలు దిగజారి ఐదవ స్థానంలో ఉన్నాడు. ఎంసిజి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలోనూ రాణించకపోవడంతో అలెక్స్ కారీ కూడా 4ర్యాంకులు దిగజారాడు. అయితే, కారీ ఓటమి భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్‌కు సహాయపడింది. అతను టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం ఎగబాకి 10వ స్థానానికి చేరుకున్నాడు.

## విజయ్ హజారే ట్రోఫీలో వరుస శతకాలతో పడిక్కల్, రుతురాజ్

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025లో టీమిండియా యువ బ్యాటర్, కర్నాటక స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. నాలుగు మ్యాచ్‌లో 3 శతకాలతో శతక మోత మోగించాడు. బుధవారం పుదుచ్చేరితో జరిగిన మ్యాచ్‌లో 116 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 113 పరుగులు చేసిన అతను జార్ఖండ్ (147), కేరళపై (124) కూడా శతకాలు బాదాడు. తాజా శతకంతో లిస్ట్-ఏ క్రికెట్‌లో పడిక్కల్ శతకాల సంఖ్య 12కి చేరింది. పడిక్కల్ కేవలం ఇన్నింగ్స్‌లోనే 12 శతకాలు, 12 అర్ధ శతకాలతో 80కి పైగా సగటుతో 2,300 పైచిలుకు పరుగులు చేశాడు. పుదుచ్చేరితో మ్యాచ్‌లో పడిక్కల్‌తో పాటు, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (132) కూడా సెంచరీలతో చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కర్నాటక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 363 పరుగుల భారీ స్కోర్




చేసింది. కర్నాటక ఇన్నింగ్స్‌లో పడిక్కల్, మయాంక్ సెంచరీలకు కరుణ్ నాయర్ (62) మెరుపు అర్ధ సెంచరీ కూడా తోడైంది. అలాగే బుధవారం నాటు జరిగిన మరో మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్, మహారాష్ట్ర స్టార్ ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్ (113 బంతుల్లో 124, 12 ఫోర్లు, 3 సిక్సులు) కూడా అద్భుత శతకంతో కదంతొక్కాడు. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ ఈశతకం బాదాడు.జట్టు కష్టాల్లో ఉన్నపుపడు (50-3) రుతురాజ్ బ్యాట్ నుండి ఈ క్లాసిక్ సెంచరీ వచ్చింది. రుతురాజ్ శతకం కారణంగా తొలుత బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర భారీ స్కోర్ (331-7) చేసింది. ఈ సెంచరీతో రుతురాజ్ తన లిస్ట్-ఏ శతకాల సంఖ్య 19కి పెంచుకున్నాడు. రుతురాజ్ ఇటీవలే దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలోనూ సెంచరీ చేశాడు.

# మూచువల్ ఫండ్స్ అసెట్ బేస్ రూ.81 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** మూచువల్ ఫండ్స్‌లోని ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ పథకం సిప్స్ పెరగడంతో ఈ ఏడాది 14 లక్షలకోట్లు ఫండ్స్‌లో అసెట్‌బేస్ పెరిగింది. ఫండ్స్ నిర్వహణ ఆస్తులు మొత్తం నవంబరు చివరినాటికి 81 లక్షలకోట్ల రూపాయలుగా ఉన్నట్లు అసోసియేషన్ ఆఫ్ మూచువల్‌ఫండ్స్ ఆంఫీ తెలిపింది. సంస్థ సిఇఒ వెంకట్ చలసాని మాట్లాడుతూ ఫండ్స్ తీరు సానుకూలంగా ఉందని, సిప్ పట్టుబడులు పెరుగుతుండటం, విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసినా సిప్ పెట్టుబడులు భర్తీచేసినట్లు చెప్పారు. దీనితో మార్కెట్లలో ఫండ్స్ సానుకూలంగా కొనసాగాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను కీలకంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లు ఎక్కువగా లార్జ్‌క్యాప్, విభిన్న రంగాలకు విస్తరించడంతోపాటు హైబ్రిడ్ వ్యూహాలు అనుసరించారు. 2025 కూడా పెట్టుబడరలు ఏడు లక్షలకోట్లు వచ్చాయి. ఇన్వెస్టర్ల బేస్ కూడా 3.36 కోట్లకు పరిగింది. సిప్ విభాగం ఒక్కటే రూ.3 లక్షలకోట్లను రాబట్టాయి. అ పెట్టుబడుల రాకతోనే ఆంఫీ నిర్వహణ ఆస్తులు 21శాతంపెరిగి 2024లో ఉనన 61 లక్షలకోట్ల రూపాయలనుంచి రూ.81 లక్షలకోట్లకు చేరుకున్నట్లు వెంకట్ వివరించారు.
దీర్ఘకాలిక పెట్టుబడుల ట్రెండ్‌మాత్రం పటిష్టంగా ఉందని, 2022లో ఏడుశాతం వృద్ధి ఉందని, 2021లో 22శాతం వ1ద్ధి నమోదుచేసి సమిష్టిగా అసెట్‌బేస్‌కు రూ.50 లక్షలకోట్లు జతచేసినట్లు తేలింది. రెండేళ్లపాటు క్షీణించిన తర్వాత 13వ సారి వరుసగా వార్షిక పద్ధతిలో నిర్వహణ ఆస్తులుపెరిగాయి. ఎక్కువగా దీర్ఘకాలిక పెట్టుబడులకే మొగ్గుచూపించారు. ఈ మొత్తంలో 3.22 లక్షల కోట్లు ఈక్విటీ ఆధారిత స్కీమ్‌లలోకి వచ్చాయి. 3 లక్షలకోట్లు డెట్ పథకాల్లోకి మళ్లాయి.

# నష్టాలనుంచి సెన్సెక్స్, నిఫ్టీ రికవరీ




**ముంబయి, డిసెంబరు 31:** దేశీయ ఈక్విటీ సూచీలు బుధవారం కొంతమేర లాభాల్లోనే ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 545.52 పాయింట్లు పెరిగి 85,220.60 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 190.75 పాయింట్లుపెరిగి 26,129.60 పాయింట్లకు చేరింది. గడచిన నాలుగు సెషన్లలో 0.91శాతం నష్టపోయింది. జెఎస్ డబ్ల్యు స్టీల్4.88శాతంపెరిగిగే రిలయన్స్ 1.9శాతం, టైటాన్ కంపెనీ 1.86 శాతం చొప్పున నిఫ్టీలో పెరిగాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.01శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.19 శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా చూస్తే బిఎస్‌ఇలో 2799 కంపెనీల షేర్లు పెరిగితే 1413 షేర్లు క్షీణించాయి. 169 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. సెన్సెక్స్ ఈ యేడాది ఇప్పటివరకూ 9.06 శాతంపెరిగింది. నిఫ్టీ 50 సూచీ కూడా 10.51శాతం పెరిగినట్లు తేలింది. ప్రత్యేకించి బ్యాంక్ నిఫ్టీ 17.15 శాతం

### స్టీల్ కంపెనీల షేర్లు పైపైకి

పెరిగింది. ఇక మిడ్‌క్యాప్‌సూచీ 1.1శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 6.62శాతం చొప్పున 2025లో పెరిగినట్లు తేలింది. పదేళ్ల ఫెడరల్ బాండ్లు 0.02శాతంపెరిగి 6.577కి చేరాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 89.85వద్ద ఊగిసలాడింది. ముందురోజు 89.75వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు సెటిల్‌మెంట్ నాటికి 0.82శాతం క్షీణించి రూ.1,35,542కి చేరాయి.
కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్ ముడిచమురుదరలు మార్చి సెటిల్‌మెంట్లకుగాను 11 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 61.44డాలర్లుగా కొనసాగింది. ఇక స్టాక్స్‌పరంగా హెచ్‌పిసిఎల్ 6.56శాతం, గుజరాత్ గ్యాస్ 5.63శాతం, గుజరాత్ పెట్రోనెట్ 4.26శాతం, బిపిసిఎల్ 3.78శాతం, ఆయిల్ ఇండియా 3.29శాతం ఐఒసి 2.95శాతంచొప్పున పెరిగాయి. ఒఎన్‌జిసి 2.46శాతం, మహానగర్ గ్యాస్ 2.22శాతం, క్యాస్ట్రాల్ ఇండియా 2.09శాతం, ఏజీస్ లాజిస్టిక్స్ 2శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.90శాతం, ఇంద్రప్రస్థ గ్యాస్ 1.76శాతం, పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జి 1.52శాతం, గెయిల్ ఇండియా 0.80శాతం ఆదాని టోటల్‌గ్యాస్ 0.35శాతం చొప్పున పెరిగాయి. ఉక్కు దిగుమతులపై సుంకాలు 12శాతం పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించడంతో స్టీల్‌కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. జెఎస్‌డబ్ల్యుస్టీల్ 4.89శాతం, జిందాల్‌స్టీల్ 2.75శాతం, టాటాస్టీల్ 2.45శాతం, జిందాల్‌స్టెయిన్‌లెస్‌స్టీల్ 0.15శాతం పెరిగాయి.

## ఆర్థికలోటు
# రూ.9.77 లక్షల కోట్లు!
### బడ్జెట్ అంచనాల్లో 62.3%




**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రభుత్వ ఆర్థికలోటు ఏప్రిల్ నవంబరు మధ్య కాలంలో రూ.9.77 లక్షలకోట్లకు చేరింది. అంటే బడ్జెట్ అంచనాల్లో 62.3 శాతానికి చేరింది. ఏటికేడాది 28శాతం చొప్పున పెరిగినట్లు కాగ్ ప్రకటించింది. స్థూల పన్ను రాబడులు 3.3శాతం పెరిగాయి. అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 3.3శాతం పెరిగాయి. నికర పన్ను రాబడులు అదే కాలంలో 3.4 శాతంతగ్గాయి. బడ్జెట్ అంచనాల్లో 49.1 శాతం మేర చేరుకున్నట్లు కాగ్ వివరించింది. అంతకుముందు యేడాది ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలో అయితే 56శాతం బడ్జెట్ అంచనాలను చేరుకున్నట్లు కాగ్ గుర్తించింది. పన్నేతర రాబడులు 20.8 శాతంగా పెరిగాయి. బడ్జెట్ అంచనాల్లో 88.6శాతంకు చేరాయి. అదే గత ఏడాది బడ్జెట్ అంచనాల్లో కేవలం 78శాతంమాత్రమే లక్ష్యాలు సాధిం చాయి. ఐజిఎస్టీ సెటిల్‌మెంట్లు కూడా కొంత స్థూల పన్నురాబడులకు విఘాతం కలిగించాయి. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.5 లక్షలకోట్లు కొరత ఉండవచ్చని కూడా ఇక్రా ఆర్థికవేత్త అదితినాయర్ అన్నారు. ఇక మొదటి ఎనిమిదినెలల్లో మూలధనవ్యయంరూ.6.58 లక్షలకోట్లకు చేరింది. అంటే బడ్జెట్ అంచనాల్లో 59శాతంగాఉంది. అంతకుముందు యేడాది ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలోచూస్తే కేవలం 49శాతంమాత్రమే లక్ష్యాలు సాధిం చాయి. ప్రభుత్వ రెవెన్యూవ్యయం బడ్జెట్ అంచనాల్లో 57.5 శాతంగా ఉంది. గతయేడాది 60శాతంగాఉన్న ఈవ్యయం కొంత మేర తగ్గింది. కార్పొరేట్లు ముందస్తుపన్నులు చెల్లింపులు కొంతమేర భర్తీ చేసాయి. ఎందుకంటే హేతుబద్ధీకరణతో జీఎస్టీ రాబడులు కొంతమేర తగ్గాయి.

# 'ఎక్స్-ఎఐ' విస్తరణకు మస్క్ భారీ వ్యూహం



**న్యూయార్కు, డిసెంబరు 31:** టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తన ఎఐ సామ్రాజ్యాన్ని మరింత వేగంగా విస్తరిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు ఆయన స్థాపించిన ఎక్స్‌ఎఐ సంస్థ అమెరికాలో మరో భారీ భవనాన్ని కొనుగోలు చేసింది. ఇప్పటికే మెమ్ఫిస్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ కొత్త భవనానికి మాక్రోహార్డం అని పేరు పెట్టినట్లు మస్క్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. ఈ కొనుగోలుతో తమ ఎఐ ట్రైనింగ్ కంప్యూటింగ్ సామర్థ్యం దాదాపు 2 గిగావాట్లకు చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా ఒక గిగావాట్ విద్యుత్ సుమారు 7.5 లక్షల ఇళ్లకు సరిపోతుంది. దీన్ని బట్టి మస్క్ ఎఐ డేటా సెంటర్ల సామర్థ్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న కొలోసస్ 2 ఫెసిలిటీకి ఆనుకుని ఉంది. ఇప్పటికే మస్క్ మెమ్ఫిస్‌లో కొలోసస్ పేరుతో ఒక డేటా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించాలన్నది మస్క్ లక్ష్యం. భవిష్యత్తులో 5.50 లక్షల ఎన్విడియా చిప్‌లను వినియోగించనున్నట్లు గతంలోనే ప్రకటించారు. మరోవైపు, ఎక్స్‌ఎఐ సంస్థ విలువను 230 బిలియన్ డాలర్లుగా లెక్కగడుతూ భారీగా నిధుల సమీకరణకు మస్క్ చర్చలు జరుపుతున్నారు. ఇటీవల కోర్టు తీర్పుతో టెస్లా స్టాక్ ఆప్షన్లు తిరిగి మస్క్ చేతికి రావడంతో ఆయన సంపద ఏకంగా 750 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించే దిశగా మస్క్ దూసుకుపోతున్నారని ఫోర్బ్స్ అంచనా వేసింది. ఇదే సమయంలో వికీపీడియాపై మస్క్ మరోసారి సెటైర్లు వేశారు. వికీపీడియా పక్షపాత ధోరణితో ఉందని, దానికి ప్రత్యామ్నాయంగా తాము తీసుకొస్తున్న గ్రోకిపీడియా మరింత కచ్చితత్వంతో, విస్తృత సమాచారంతో ఉంటుందని కితాబునిచ్చుకున్నారు.



# చైనా ఉక్కు దిగుమతులపై సుంకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ ఉక్కు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక ఉక్కు ఉత్పత్తులే లక్ష్యంగా ఈనిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలుఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది. దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈసుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది. కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది. స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డిజిటిఆర్) తెలిపింది.

# యేడాది చివరలో తగ్గిన వెండి బంగారం ధరలు

### తులం బంగారం రూ.1,36 లక్షలు
### కిలో వెండి రూ.2,39,395లు



**ముంబయి, డిసెంబరు 31:** యేడాది చిట్టచివరి ట్రేడింగ్ రోజున బులియన్ మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. రికార్డు స్థాయులకు చేరిన బంగారం, వెండి ధరలు ఇన్వెస్టర్లు భారీగా లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఈరోజు తగ్గు ముఖం పట్టాయి. ముఖ్యంగా వెండి ధరల్లో ఈ పతనం ఎక్కువగా నమోదైంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్‌లో మార్చి 2026 వెండి ఫ్యూచర్స్ ఏకంగా 4.63శాతం పతనమై కిలో రూ.2,39,395 వద్ద ట్రేడవుతోంది. ఫిబ్రవరి 2026 బంగారం ఫ్యూచర్స్ 0.51 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.1,35,973 వద్ద కొనసాగుతోంది. ఈ ఏడాది ఆద్యంతం బంగారం, వెండి ధరలు పరుగులు పెట్టాయి. 2025లో దేశీయంగా స్పాట్ గోల్డ్ ధరలు ఏకంగా 76 శాతం పెరగగా, అంతర్జాతీయ మార్కెట్లో 70 శాతం లాభపడ్డాయి. 1979 తర్వాత బంగారం ఇంతలా పెరగడం అంటే ఇదే అత్యుత్తమ వార్షిక ప్రదర్శన కావడం విశేషం. ఇక, వెండి అయితే డిసెంబర్‌లోనే 24 శాతం పెరిగి, ఏడాదిలో మొత్తంగా 135 శాతం లాభపడింది. మెహతా ఈక్విటీస్ వైస్‌ప్రెసిడెంట్ రాహుల్‌కలంత్రీ స్పందిస్తూ.. రష్యా-ఉక్రెయిన్, వెనిజులా-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, చైనా నావికా విన్యాసాల కారణంగా సురక్షిత విభాగాల్లో పెట్టుబడులకు ఆకర్షణ పెరిగింది. అయితే, వచ్చే ఏడాది వడ్డీ రేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ అంచనాలు తగ్గడంతో లాభాలకు కళ్లెం పడిందని విశ్లేషించారు. వెండికి రూ.2,42,780 వద్ద మద్దతు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మోతీలాల్ ఓస్వాల్ నివేదిక ప్రకారం.. గ్లోబల్ హబ్‌లలో నిల్వలు తగ్గడం, డెలివరీ ఒత్తిళ్లు వెండిలభ్యత కొరతను స్పష్టంగా సూచిస్తున్నాయని వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

## ముందస్తు పెన్షన్లతో పండగ వాతావరణం




ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

## దిబ్బపాలెం ప్రీమియం లీగ్-4 విజేతలకు బహుమతులు



గాజువాక, డిసెంబర్ 31, ప్రభాతవార్త
స్టీల్ ప్లాంట్ కృష్ణ గ్రౌండ్స్‌లో దిబ్బపాలెం స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దిబ్బపాలెం ప్రీమియం లీగ్ సీజన్-4 10వ పేజిలో

## 2025 - విశాఖపట్నం అభివృద్ధికి పునాది

### జిల్లాకి అనేక కీలకమార్పులు, అభివృద్ధి కార్యక్రమాలతో గుర్తుండిపోయే ఏడాది



విశాఖపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార్త
విశాఖపట్నం అభివృద్ధికి 2025 ఏడాది పునాది పడింది. విశాఖపట్నంనికి ఎంపీ శ్రీ భరత్ శక్తి వచ్చిన లేకుండా తన వంతు కృషి చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ - పునరుజ్జీవన దిశగా కీలక అడుగులు జనవరి 2025లో విశాఖ స్టీల్ ప్లాంట్కు సుమారు రూ.11,440 కోట్ల పునరుజ్జీవన ప్యాకేజీనిసాధించగలిగాం. ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ, ఒక్కో సమస్యను అధిగమిస్తూప్లాంట్ మళ్లీ స్థిరత్వం దిశగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం శ్రీ మనీష్ రాజ్ గుప్త నూతన ఏడాది గురువారం నుండి ఇన్చార్జి సీఎండీగా బాధ్యతలు స్వీ కరించను న్నారు. కూటమి 10వ పేజిలో

## ఇకపై.. ఇరగదీసేస్తాం..

### కొంగొత్త ఆశలు ఆశయాలతో 2026కి స్వాగతం




కొంగొత్త ఆశలు ఆశయాలతో మరో ఏడాదికి స్వాగతం పలుకుతున్న ప్రతి ఒక్కరి మదిలో మెదిలే ఆలోచనలకు అక్షర రూపం ఇది.. ఎంత కష్టపడి అయినా ఇష్టాన్ని పెంచుకొని మరీ చదువులో ముందుండాలన్నది విద్యార్థి సంకల్పం... వ్యసనాలకు దూరంగా ఉండడం లేదా వీలైనంతగా తగ్గించి నలుగురితో శభాష్ అనిపించుకుంటానన్నది వ్యసనపరుడి ఆవేశం.. కసరత్తులతో కండలు పెంచేయాలని, సిక్స్ ప్యాక్ సాధించేయాలని, ఊబకాయాన్ని తగ్గించుకోవాలన్నది జిమ్మర్ల ఉబలాటం... ఈయాడాదైనా చురుకేన పాత్ర పోషించి ఉద్యోగంలో రాణించి అందరికన్నా ఒక మెట్టు పైన ఉండాలన్నది ఒక ఉద్యోగి దృఢచిత్రం... అదనపు గంటలు శ్రమించైనా కుటుంబాన్ని మరింత ఉన్నత స్థితిలో ఉంచాలన్నది కుటుంబ పెద్ద ఆరాటం... ఇలా అన్ని వర్గాల వారు నూతన సంవత్సరంలో ఏడాది పొడుగునా పాటించాల్సిన పద్ధతులపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు... ఇకపై ఇరగదీసేస్తామని చెప్పుకునే వాళ్లలో అధిక శాతం మంది బొక్క బోర్లా పడి బ్రతుకుతూ రాజీ పడిపోతూ యధావిధిగా కాలంతో కుస్తీ పడుతుంటారు.. జీవన ప్రయాణాన్ని ఎప్పటి మాదిరిగానే నెట్టుకుంటూ వచ్చేస్తుంటారు.



(ప్రభాతవార్త-గోపాలపట్నం)
నూతన సంవత్సరంలో ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేసేసుకోవడం, వాటిని తూచా తప్పకుండా పాటించేయాలని మనసులో నిశ్చయించేసుకోవడం పరిపాటి. అప్పటివరకు ప్రయత్నం లోపం వల్ల తామేదో కోల్పోయామని, ఇకపై ఎట్టి పరిస్థితులలోనూ రాజీ పడేది లేదని గట్టిగా నిర్ణయం చేసుకుంటారు. అధిక శాతం మాత్రం ఆచరణలో సఫలం కాలేక బతుకులు ఎప్పటి మాదిరిగానే కొనసాగించేస్తుండడం గమనార్హం. గత ఏడాది అనేక కారణాలవల్ల చదువులో వెనుకబడిపోయానని, ఈ ఏడాది మాత్రం కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలని విద్యార్థులు అధిక శాతం మంది మనసులో దృఢంగా నిశ్చయం చేసుకొని ఆ మేరకు తల్లిదండ్రులకు హామీ ఇచ్చేస్తుంటారు. ఆచరణలో మాత్రం యధావిధిగా చదువులు కొనసాగిస్తూ గత రికార్డులను అందుకుంటే చాలనుకుంటూ సరిపెట్టుకుంటారు. రోజుకు వర్కౌట్ సమయాన్ని పెంచైనా సరే సిక్స్ ప్యాక్ సాధించాలని, కండలు పెంచేయాలని, ఊబకాయాన్ని తగ్గించేయాలని 10వ పేజిలో

### జిల్లా కేంద్రంగా రంపచోడవరం

## అందుబాటులో పాలనా సౌలభ్యం

-కొత్త జిల్లాలో మరో నియోజక వర్గం ఏర్పాటు..?
-నేటి నుంచి కొత్త జిల్లాల్లో ప్రభుత్వ పాలన




## అభివృద్ధి దశగా విశాఖ పరుగులు

కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం :విశాఖ ఎంపీ శ్రీభరత్
-శ్రీభరత్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తే.. నేను ఎంపీగా చేస్తా : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా



(ప్రభాతవార్త-విశాఖపట్నం)
రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విశాఖ ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు. విశాఖ అభివృద్ధి దశగా పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. బుధవారం ఉదయం పాండురంగాపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వంశీ కృష్ణ శ్రీనివాస్, కోళ్ల లలిత కుమారి, ఎమ్మెల్సీ చిరంజీవి రావులతో కలిసి శ్రీభరత్ మాట్లాడారు. విశాఖలో 10వ పేజిలో




నేటి సంచికతో పాటు వార్త క్యాలెండర్‌ను అందుకోగలరు.. (విశాఖపట్నం - ప్రభాతవార్త)

## లేబర్ కోడ్‌లను రద్దు చేయండి

### సిఐటియు అఖిల భారత మహాసభ తీర్మానం




## సింహాచలం దేవస్థానం పులిహోర ప్రసాదంపై దుష్ప్రచారం

వాస్తవాలను వెల్లడించిన ఆలయ యంత్రాంగం
విచారణకు పోలీసులకు ఫిర్యాదు

గోపాలపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త
సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో భక్తులకు అందజేసే పులిహోర ప్రసాదంపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కేవలం అవాస్తవాలని, దురుద్దేశపూర్వకమని దేవస్థాన అధికారులు స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పులిహోర తయారీలో వాడే ప్రతి వస్తువును (మిర్చి, 10వ పేజిలో

## విశాఖ పోర్ట్‌లో అగ్నిమాపక వాహనం, రోడ్ స్వీపింగ్ మెషిన్ ప్రారంభం




## అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభం



ఎస్.రాయవరం, ప్రభాతవార్త
నూతనంగా ఏర్పాటు చేసిన అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ భవిష్యత్‌లో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కీలకం కానుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం సచివాలయ అదనపు భవనంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణతో కలసి ప్రారంభించారు. నూతన డివిజన్‌కు ఇంచార్జి రెవిన్యూ డివిజనల్ అధికారిగా నియమించబడ్డ నర్సీపట్నం ఆర్డిఒ వీవి. రమణ జిల్లా కలెక్టర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు కలలు నెరవేరిన రోజు ఇది అని, ప్రజల కోరిక మేరకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన 10వ పేజిలో






## నూతన ఏడాదికి ఆలయాలు ముస్తాబు



విశాఖపట్నం, డిసెంబర్ 31
ప్రభాతవార్త
నూతన ఏడాది స్వాగతం పలికేందుకు పలు ఆలయాలు ముస్తాబయ్యాయి. గత ఏడాది తమ ఇష్ట దైవం అనుగ్రహంతో సుఖ సంతోషాలతో భక్తులు నూతన యాడాదిలో కూడా భగవంతుడు తమను ఆశీర్వదించాలని కోరుకుంటూ ఆలయాలు చేరుకుం టూరు. వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఆలయాలు శోభాయమానంగా అలంకరించారు. ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయంతోపాటు సంపత్ వినాయక ఆలయం, సీతమ్మధార సాయిబాబా గుడి ఆలయాలు అర్ధరాత్రి 12 గంటల నుండి భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు.


## జిల్లా కేంద్రంగా రంపచోడవరం




**పాడేరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త**

రాష్ట్రంలో జిల్లాలు పునర్విభజనలో భాగంగా రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలంల నుండి కొత్తగా ఏర్పడిన పోలవరం, మార్కాపురం జిల్లాలతో 28 జిల్లాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపాంతం చెందింది. కొత్త జిల్లాలు సౌలభ్యంతో ప్రభుత్వ పాలన అన్నివర్గాల ప్రజలకు అందుబాటులోకి రానుంది. వైసిపి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామ రాజు జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజక వర్గాలుగా ఉంటూ ఈ జిల్లా పరిధి 22 మండలాలకు విస్తరించడంతో జిల్లా కేంద్రం పాడేరులో ఉండటంతో చింతూరు రంపచోడవరం పరిధిలో ఉన్న గిరిజనులకు ఈ సమస్య వచ్చినా జిల్లా కేంద్రం సుదూర ప్రాంతం నుంచి పాడేరు రావలసి ఉండేది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ప్రజలు అందుబాటులో పాలనా సౌలభ్యం కోసం పోలవరం జిల్లాను కొత్తగా ప్రకటిస్తూ రంపచోడవరం ను జిల్లా కేంద్రంగా నిర్ణయించారు.అంతేకాకుండా జనవరి ఒకటవ తేదీ నుండి రంపచోడవరం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ పాలన అమలు కానుంది.అంతేకాకుండా రంపచోడవరం జిల్లా కేంద్రంగా అక్కడ యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంగా బుధవారం అట్టహాసంగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,స్తానిక ఎమ్మెల్యే శిరీషాదేవి, జేసి శ్రీ పూజ తదితరులు చేతుల మీదుగా ప్రారంభించారు.దీంతో పోలవరం జిల్లా రంపచోడవరం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. పోలవరం జిల్లాకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ను పోలవరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గాను, ఇంచార్జి ఎస్పీగా అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ను,పాడేరు ఐటిడిఎ పీ ఓ,జే సి ఇన్చార్జి తిరుమణి శ్రీపూజ ను పోలవరం జిల్లా ఇంచార్జ్ జే సి గా ప్రభుత్వం నియమించడంతో బుధవారం రంపచోడవరం వెళ్లి కలెక్టరేట్ ప్రారంభంలో అధికారికంగా హాజరయ్యారు.దీంతో జనవరి ఒకటవ తేదీ నుంచి కొత్త జిల్లా గా పోలవరం.. జిల్లా కేంద్రంగా రంపచోడవరం రూపాంతం చెంది అభివృద్ధి చెందనుంది. అయితే అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,జే సి శ్రీ పూజ ఇతర జిల్లా అధికారులకు అదనపు భారంగానే చెప్పవచ్చు. 22జిల్లా లు ఉన్న అల్లూరి జిల్లా ను 11 మండలాలుగా పోలవరం జిల్లాలో 11 మండలాలుగా విభజించారు.అల్లూరి జిల్లాలో పాడేరు,అరకు, హుకుంపేట,పెదబయలు,ముంచంగిపుట్టు,డ్నుంబ్రిగూడ,అనంతగిరి,జి.మాడుగుల, చింతపల్లి,గూడెం కొత్తవీధి,కొయ్యూరు మండలాలు ఉండగా అల్లూరి జిల్లాలో పాడేరు,అరకు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి.కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా కేంద్రంలో 11 మండలాలు ఉండగా రంపచోడవరం, చింతూరు,అడ్డతీగల,దేవీపట్నం,గంగవరం,కూనవరం,ఎటపాక,మారేడిమిల్లి,వై.రామచంద్రాపురం,వై.రామవరం,రాజవొమ్మంగి మండలాలు ఉండగా కొత్తగా ఏర్పడిన జిల్లాలు రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం ఉంది.దీంతో జిల్లాలో ఒక రంపచోడవరం అసెంబ్లీ నియోజకవరం ఉంది. అయితే భవిష్యత్‌లో పోలవరం జిల్లాలో మరొక అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి.అల్లూరి జిల్లా మాదిరిగా ఐదు మండలాలు ఒక నియోజక వర్గం,ఆరు మండలాలకు ఒక అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిది షెడ్యూల్ నియోజక వర్గాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైనా రాష్ట్రంలో జిల్లాలు పునర్విభజనలో కొత్తగా రెండు జిల్లాలతో పాటు కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుతో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పాలన అందుబాటు లోకి రానుంది.పోలవరం కొత్త జిల్లాగా ఏర్పడటంతో రంపచోడవరం జిల్లా కేంద్రం కావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ముఖ్యంగా సిఎం నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పోలవరాన్ని కొత్త జిల్లాగా ప్రకటించడంతో అన్నివర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కొత్త జిల్లాలో ప్రభుత్వ పాలనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసారు.వివిధ శాఖల జిల్లా అధికారులు నియామకం, జిల్లా శాఖల కార్యాలయాలు ఏర్పాట్లుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది.

## దిబ్బపాలెం ప్రీమియం లీగ్-4 విజేతలకు బహుమతులు




9వ పేజీ తరువాయి

విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, 64వ వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను, 71వ వార్డు అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయండి

**విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2026 ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక తీసుకున్న నిర్ణయానికి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిల భారత మహాసభ పూర్తి మద్దతు ప్రకటించింది. ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక కోడ్‌లను బలవంతంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తే, కార్మికులు రాబోయే రోజుల్లో బహుళ రోజుల సార్వత్రిక సమ్మెతో ప్రతిఘటిస్తారని అని పేర్కొంది. కార్మిక కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చింది.ఎయు కన్వెన్షన్ హాల్ లో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగుతున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభల ప్రతినిధుల సభ బుధవారం రెండు తీర్మానాలను మహా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.లేబర్ కోడ్ లతో పని గంటలను పెంచడం, వృత్తిపరమైన భద్రతను నీరుగార్చడం, తనిఖీలను రద్దు చేయడం, కార్మిక తీర్పును బలహీనపరచడం, యజమానుల కార్మిక చట్టాల ఉల్లంఘనలను నేరరహితం చేయడం, కార్మికుల పోరాటాలను అణచివేయడం తీవ్రతరం చేస్తాయని ఆందోళన వ్యక్తంచేసింది. కార్మిక చట్టాల ప్రయోజనాలపై కార్మికులు, సామాన్య ప్రజలను తప్పుదారి పట్టించడానికి మోసపూరిత ప్రచారంతో వందల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తోందని తెలిపింది.ప్రజల రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు, స్వయంప్రతిపత్తి సంస్థలపై, సమాఖ్యవాదంపై దాడులు, పాలక వర్గం నయా ఫాసిస్ట్ పాత్రలను ప్రదర్శించడం, మతతత్వ, విభజన ఉద్దేశాలను రెచ్చగొట్టి శ్రామిక ప్రజల ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు అన్నీ పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించలేని పాలక వర్గాలు చేస్తున్న ప్రయత్నాల్లో భాగమేనని పేర్కొంది. ప్రజల హక్కులు, జీవనోపాధి, జాతీయ ఆర్థిక వ్యవస్థపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాన్ని మరింత ఉధృతం చేసే ప్రక్రియలో, తమ హక్కులు, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని తెలిపింది.

## ముందస్తు పెన్షన్లతో పండగ వాతావరణం

**గాజువాక, డిసెంబర్ 31,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టడంతో పేదల ఇళ్లల్లో పండగ వాతావరణం నెలకొందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గం 74వ వార్డు దయాల్ నగర్‌లో అర్హులైన లబ్ధిదారులకు బుధవారం ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే నని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, నూతన సంవత్సర కానుకగా ఒక రోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ చేపట్టామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, జోనల్ కమిషనర్ శేషాద్రి, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దశగా విశాఖ పరుగులు

9వ పేజీ తరువాయి

మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆరిలోవలో రూ.14 కోట్లతో ఇండోర్ ఖేలో ఇండియా ఏర్పాటు, ఆనందపురం జంక్షన్ అభివృద్ధి, వీఎంఆర్డీఏ కనెక్టివిటీ రోడ్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి నిలిపామన్నారు. పర్యాటకంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కైలాసగిరి కంబాలకొండపై వర్క్ జరుగుతోందని అది పూర్తిచేస్తే అభివృద్ధి మరింతగా అంది వస్తుందన్నారు.

**శ్రీభరత్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తే.. నేను ఎంపీగా చేస్తా : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా**

భవిష్యత్తులో శ్రీభరత్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తే.. తాను ఎంపీగా పోటీచేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి అద్భుతమైన విజయం అందించారన్నారు. వైనాట్ 175 అన్నవారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో శుక్రవారం వచ్చేసరికి విశాఖలో ప్రజలు భయపడేవారని,. వైసీపీ మళ్లీ అధికారం ఇవ్వకూడదని కసితో ప్రజలు ఓట్లు వేశారన్నారు. దేశంలో పెట్టుబడులకు ఏపీ డెస్టినేషన్ గా మారిందన్నారు. విశాఖలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించే దిశగా ప్రణాళికలు జరుగుతున్నాయని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో 7 రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. విశాఖ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని, విశాఖ డేటా సెంటర్లు కు హబ్ కాబోతుందన్నారు.

**అద్భుతమైన కలయిక : ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు**

మూడు పార్టీల కలయిక.. అద్భుత కలయిక అని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కూల్చివేతలు, కక్ష సాధింపులు తప్ప ఇంకా ఏమి చెయ్యలేదన్నారు. విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతుందినీ, జగన్‌ను ఇంటికి పంపించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ప్రముఖ సంస్థ గూగుల్ విశాఖకు వస్తుందన్నారు. పుట్టినరోజు నాడు జంతు బలి చేయదం దారుణం కదా. అన్నారు. జగన్ పుట్టినరోజు వేడుకలలో వైసీపీ నాయకులు ప్రజల బయపడేలా వ్యవరించారన్నారు. ఇవి తప్పుడు సంకేతాలు అని చెప్పారు.జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

**విశాఖ వైపు ప్రపంచం చూసేలా అభివృద్ధి : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

రాష్ట్ర ప్రజలు రాక్షస పరిపాలన నుంచి బయటకు వచ్చామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వివరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పీఎం మోదీ రాష్ట్ర అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ప్రపంచం విశాఖ వైపు చూసేలా అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే ఏడాదిలో విశాఖ మరెంతో అభివృద్ధి జరుగుతుందనీ, విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం లో అనేక భూదందాలు విశాఖలో జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ శేరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో విశాఖ ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. పుట్టిన రోజు వేడుకల్లో జంతుబలి మంచి సంస్కృతి కాదన్నారు.

## అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభం

9వ పేజీ తరువాయి



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మినిస్టర్ అనిత, మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఈరోజు నుండే కార్యాలయం పనిచేయటం ప్రారంభిస్తుందన్నారు. పారిశ్రామిక వృద్ధిలో ఈ డివిజన్ కీలకం కానుందని, ఇప్పటికే డివిజన్లో గల నాలుగు మండలాలలో అనేక పరిశ్రమలు ఏర్పాటై ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రానున్నాయని, లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు అవసరమైన అనుమతులు, భూసేకరణకు ఈ కార్యాలయం కీలకం కానుందని అన్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన డివిజన్‌గా దీనిని తీర్చిదిద్దాలన్నారు. డివిజన్ ప్రకటించిన వెంటనే కాజలయానికి భవనం సమకూర్చిన స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హోం మంత్రి వంగలపూడి అనిత కృషి ఫలితంగా ఏర్పడిందని, ఈ ఖ్యాతి ఆమెకే దక్కుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత విశాఖపట్నం అనకాపల్లి జిల్లాలలో అధిక అభివృద్ధికి అవకాశం ఏర్పడిందని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. భవిష్యత్తులో ఈ డివిజన్ పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమ వస్తున్నాయని దాని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రజలు సహకరించాలని, అదేవిధంగా భూమి కోల్పోయిన వారికి ఉపాధి మొదటి ప్రాధాన్యతగా కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం మెగా డీఎస్సీ, పోలీస్ కాని స్టేబుల్ నియామకం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, సంక్షేమ అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర, స్థానిక సర్పంచ్ కే సత్యనారాయణ, తాసిల్దార్ రమేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబద్ధం మాజీ ఎంపీపీ వినోదరాజు, వెంకటరాజు, సర్పంచ్ సత్యనారాయణ, గుర్రం రామకృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్‌లో అగ్నిమాపక వాహనం

**విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, అగ్నిమాపక కేంద్రంలో నూతనంగా సమకూర్చుకున్న రోడ్ స్వీపింగ్ మెషిన్, మల్టీపర్పస్ ఫైర్ వాహనంను బుధవారం పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ రోష్ని అపరాంజి కొరాటి ప్రారంభించారు.రూ.3.85 కోట్ల వ్యయంతో సమకూర్చుకున్న మల్టీపర్పస్ ఫైర్ టెండర్‌లో.. 6 కిలోలీటర్ల నీటి ట్యాంక్, 200 లీటర్ల ఫోమ్ కంపౌండ్, 100 కిలోల డ్రై కెమికల్ పౌడర్ (డీసీపీ), 45 కిలోల కార్బన్ డయాక్సైడ్‌తో పాటు అత్యవసర పరిస్థితుల కోసం అవసరమైన ఆధునిక పరికరాలు ఏర్పాటు చేశారు.ఇక రోడ్ స్వీపింగ్ మెషిన్‌ను పోర్ట్ పరిధిలోని అంతర్గత రహదారులపై ఏర్పడే దుమ్ము, చెత్త, స్పిల్లేజ్ తదితరాలను శుభ్రం చేయడానికి వినియోగించనున్నారు. రూ.4.69 కోట్ల వ్యయంతో ఈ యంత్రాన్ని కొనుగోలు చేయగా, 36 నెలల కాలానికి వార్షిక నిర్వహణ పొందుపరచబడి ఉంది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ యంత్రం గంటకు 20,000 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో అన్ని దిశల్లో శుభ్రపరిచే సామర్థం కలిగి ఉంది. పోర్టులో ఇప్పటికే అందుబాటులో ఉన్న, మూడు రోడ్ స్వీపింగ్ యంత్రాలకు అదనంగా ఇది చేరింది. పోర్ట్ పరిసర ప్రాంతంలో దుమ్ము, కాలుష్య నియంత్రణకు ఇది మరింత దోహదపడనుంది.శ్రీ అరుణ్ ప్రసాద్.టి, ఐఈఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, పోర్ట్ విభాగాధిపతులు సీనియర్ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇకపై.. ఇరగదీసేస్తాం..

9వ పేజీ తరువాయి

గట్టిగా నిర్ణయించుకునే జిమ్నర్లు ఏడాది ప్రారంభానికి రెండు రోజులయ్యేసరికి సహజ సిద్ధంగా ఉన్న బద్ధకాన్ని వదులుకోలేక ఎప్పటి మాదిరిగానే దుమ్మాకొడుతూ ఏడాది గడిపేస్తుంటారు. అప్పటివరకు ఉద్యోగాన్ని మొక్కుబడి తంతుగా కొనసాగిస్తూ వస్తున్న ఉద్యోగి ఈసారి ఇరగదీసేనా ఇక మిగిలిన వారిని అధిగమించెయ్యాలి అని ఆరాట పడిపోతూ ఏడాది ప్రారంభిస్తుంటాడు. అప్పటివరకు అలవాటు లేని కష్టపడే స్వభావాన్ని అర్థాంతరంగా అందిపుచ్చుకోవడంలో విఫలం అయ్యి ఎప్పటి మాదిరిగానే తన ఉద్యోగపర్వాన్ని కొనసాగించేస్తుంటాడు. పలు రకాల వ్యసనాలకు బానిసైన వ్యక్తులు ఇకపై వాటికి కచ్చితంగా దూరంగా ఉండి నలుగురితో శభాష్ అనిపించుకోవాలని ఆరాట పడిపోతూ ఏడాది ప్రారంభించేస్తారు. నూతన సంవత్సర వేడుకలలో మత్తులో మునిగిపోతూ వ్యసనాలను కొనసాగిస్తూ ఏడాది ప్రారంభంలోనే తమ ఆరాటాన్ని ఆవిరి చేసేస్తుంటారు. కుటుంబ భారాన్ని భారంగా మోస్తూ జీవితాన్ని నెట్టుకొస్తున్న కుటుంబ పెద్ద ఈ ఏడాది ఎలాగైనా మరింత సంపాదించి సుఖమైన జీవితాన్ని గడపాలని ఏడాది ప్రారంభించేస్తాడు. అయితే జీవితంలో ఎప్పటి మాదిరిగానే బతుకు బండి నెట్టుకుంటూ జీవన ప్రయాణాన్ని యధావిధిగా కొనసాగించేస్తుంటారు.రేపు అన్న పదాన్ని పక్కన పెడితే:ఇన్ని ప్రణాళికను సిద్ధం చేసుకుని విఫలమయ్యే కంటే రేపు అన్న పదాన్ని పక్కన పెడితే అనుకున్నది సాధించడం సులభం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పటి మాదిరిగానే ఉంటూ చేయాలనుకున్నది నేడే చేసేస్తే అదే అభివృద్ధికి దారి చూపుతుందని, అనుకున్నది సాధించేందుకు వీలు ఉంటుందని చెబుతున్నారు. రేపు బాగుండాలని కోరుకోవడం తప్పు కాదని అదే పదాన్ని పనుల ఆచరణలో మాత్రం పూర్తిగా విస్మరించాలని వారు సూచిస్తున్నారు.

## 2025 - విశాఖపట్నం అభివృద్ధికి పునాది

9వ పేజీ తరువాయి

ప్రభుత్వ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డాటా సెంటర్‌ను విశాఖకు తీసుకువచ్చారు. 2025లో దాదాపు 30 నుంచి 40 వరకు ఐటీ తోపాటు పెద్ద కంపెనీలు విశాఖలో ఇప్పటికే శంఖుస్థాపన లుపూర్తి చేసుకున్నాయి. కొత్తరైల్వే లైన్లు, భద్రతా పనులు.... ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సింహాచలం-గోపాలపట్నం రైల్వే లైన్ ఈ ఏడాది అనుమతి పొందారు. అందుకు అనుగుణంగా, విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ...అంగన్వాడీ కేంద్రాల పునర్నిర్మాణం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యా ల ఏర్పా టువంటి రంగాలకు ప్రాధాన్యం ఇస్తూఎంపీ నిధులను వినియోగిస్తున్నారు. కమ్యూనిటీ హాళ్లనిర్మాణాల కోసం ఎంపీ నిధులు....విద్య, ఆరోగ్యం, చిన్నారుల సంరక్షణ వంటిమౌలిక రంగాల్లోఎంపీ నిధులు సద్వి నియోగం చేస్తున్నారు. ఎయిర్పోర్టు అభివృద్ధి పథంలోదూసుకుపోతున్న విశాఖ ఎయిర్ పోర్టు... విశాఖపట్నం ఎయిర్పోర్టు నుంచి గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా విమాన సర్వీ సులు పెరిగాయి. ఇది నగర అభివృద్ధికి ప్రతిబింబంగా చెప్పు కోవచ్చు .ఎయిర్పోర్టు అథారిటీ కమిటీ ఛైర్మన్గా నేను రెండు సార్లు సమావేశాలు కూడా నిర్వహించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి విశాఖ నగరం నుంచి ప్రయాణంసులభంగా ఉండేందుకుప్రత్యే కంగా 17మాస్టర్ ప్లాన్ రోడ్లను చేపట్టారు. వీటిలో ఇప్పటికే 12 రోడ్లపనులు ప్రారంభమై శరవేగంగా కొనసాగుతున్నాయి.

**జీవీఎంసీ పరిధిలో రోడ్లు పునరుద్ధరణ...**

గత ఏడాది అక్టోబర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవీఎంసీ పరిధిలోని రోడ్లదయనీయ స్థితిపై ప్రత్యేకంగా దృష్టి సారించిపరిస్థితినిపూర్తిగామార్చా లని అధికారులకు ఆదేశాలు ఇచ్చా రు. ఆ ఆదేశాలకు అనుగుణంగా, ప్రస్తుతం సుమారు 88 కిలోమీటర్లమేర కీలక రోడ్లమరమ్మత్తు పనులకు జీవీఎంసీ కసరత్తు ప్రారంభించింది. ఉద్యోగాలు -యువతకు అవకాశాలు..2025లో రెండు కీలక జాబ్ ఫెయిర్లను నిర్వహించారు. వీటి ద్వారా సుమారు 5,000 మందియువత ఉద్యోగాల్లోకి ఎంపికై ప్రస్తుతం పనిచేస్తున్నారు.ప్రధానమౌలిక వసతుల అభివృద్ధి...పెందుర్తి - బౌదరా రోడ్డు అభివృద్ధికి రూ 956 కోట్లను మంజూరు చేశారు. ఇది ఉత్తర విశాఖ రవాణా వ్యవస్థ మార్చే కీలక ప్రాజెక్ట్. పరిపాలనా సమీక... ఫలితాల దిశగా పాలన.... జిల్లా అభివృద్ధిపై అన్ని ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షల ఫలితంగా విశాఖకు సరికొత్త పిఎం శ్రీస్కూల్ మంజూరు అయింది. విశ్వకర్మ పథకం ద్వారా విశాఖపట్నంలో దాదాపు 5,000 మందికి లబ్ధి చేకూరింది. నవంబర్ 2025లో నిర్వహించిన సిఐఐ సదస్సు ద్వారా దాదాపు 17 ఎలక్ట్రానిక్స కంపెనీలతో రూ 27,909 కోట్లపెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చు కోవడంజరిగింది. ఈ పెట్టుబడుల ద్వారా 55,000 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి, ఇది విశాయువతకు ఎంతో లాభదాయకం.

**ఆధునిక ట్రాఫిక్ వ్యవస ఏఐ ఆధారిత పరిష్కారం..**

విశాఖ నగరంలో రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స ఆధారిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ను ప్రవేశపెట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ అంశంపై ఇప్పటికే నగర సీపీ, కమిషనర్ , కలెక్టర్ తో కలిసి పలుసమీక్షా సమావేశాలు నిర్వహించారు. షీలానగర్-సబ్బవరం 6లైన్ హైవే... షీలానగర్ నుంచి సబ్బవరం వరకు 6లైన్ హైవే పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. ఈ పనులు ప్రస్తుతం అత్యంత వేగంగా కొనసాగుతున్నాయి, త్వరలోనేపూర్తి కానున్నాయి. కైలాసగిరి -మాస్టర్ ప్లాన్, ట్రాఫిక్ నియంత్రణ... కైలాసగిరికి సంబంధించినమాస్టర్ ప్లాన్ పై చర్చించారు. అక్కడ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పలు కీలకసూచనలు చేశారు. ఆనందపురం కూడలి రీడిజైన్.. ఆనందపురం జంక్షన్ వద్ద ర్యాంప్ రీడిజైన్ అంశాన్ని మంత్రి దృష్టికిఎంపీ తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సంబంధిత హైవే అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. అరిలోవ - మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స....అరిలోవ ప్రాంతంలో రూ 14 కోట్లవ్యయంతో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స ఏర్పా టు ప్రతిపాదనను క్రీడా శాఖా మంత్రికి వివరించాను. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం అధికారుల పరిశీలనలో ఉన్నాయి. 2026లో ఈ ప్రాజెక్టులనుముందుకు తీసుకువెళ్ళి, శంకుస్థాపన జరిగేలా కృషి చేస్తున్నారు. పార్లమెంటులో విశాఖపై ప్రస్తావనలు చేశారు.

**విశాఖపట్నం పోర్ట అభివృద్ధిపై ముఖ్యసూచనలు...**

విశాఖపట్నం పోర్టట్రస్టకు డ్రెడ్జింగ్ సబ్సిడీ అందించాలని సూచించాను. డ్రెడ్జింగ్కు సంబంధించిన ఖర్చులను ప్రభుత్వం భరిస్తే,భారీ నౌకలను ఆకర్షించడంతో పాటు, విశాఖపట్నం పోర్టును ట్రాన్షిప్మెంట్ హబ్గాఅభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గనాయకత్వం, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో,విశాఖలో ఐటీ రంగానికి బలమైన పునాదులు వేయడం సాధ్యమైంది. ఫార్మా, పెట్రోకెమి కల్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఇండస్ట్రియల్ మాన్యు ఫ్యాక్చరింగ్ హబ్స ఏర్పాటు చేయడంతో పాటు ఎం ఎస్ ఎంఈలకు ప్రత్యేక జోన్లు, స్టార్టఅప్సకు మద్దతుఇవ్వనుంది. రోడ్లు, రైల్వే డబ్లింగ్, పోర్ట్- ఇండస్ట్రీ-హైవే లింక్స్, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్అనుసంధానం ద్వారా కనెక్టివిటీని బలోపేతం చేస్తోంది. వాటర్ స్పో ర్ట్స ద్వారాటూరిజం అండ్ బ్లూఎకానమీని కూడా అభివృద్ధి... దీని ఫలితంగా లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయి, దేశీయ-విదేశీ పెట్టుబడులు భారీగా ఆకర్షితమ వుతాయి. విశాఖపట్నం కేవలం ఒక నగరంగా కాకుండా, తూర్పు తీర ఆర్థిక రాజధానిగా ఎదిగి, రాష్ట్రాదాయాన్ని గణనీయంగా పెంచే కీలక కేంద్రంగా మారబోతోంది. మొత్తం మీద భవిష్యత్తు తరాలకు స్థిరమైన అభివృద్ధి, ఉపాధి అవకాశాలు సమగ్రఆర్థిక పురోగతిని అందించే ఒకదూరదృష్టి గల ప్రణాళికగా నిలుస్తుంది.

## గాజువాక వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు

**ప్రజలకు నూతన సంత్సరం శుభాకాంక్షలు తెలిపిన దేవన్ రెడ్డి**

**గాజువాక,డిసెంబర్ 31,ప్రభాతవార్త**




పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025కు గుడ్‌బై చెప్పుతూ 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాజువాక వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025లో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో కూటమి ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పార్టీ ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించిం దన్నారు. గాజువాక ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిటిపూడి పరదేశి, గొందేశి మహేశ్వర్ రెడ్డి, నక్క వెంకటరమణ, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), గొందేసి వెంకటరమణారెడ్డి, వై.వరలక్ష్మి కృ, అండి బోయిన అప్పారావు, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం పులిహోర ప్రసాదంపై దుష్ప్రచారం

9వ పేజీ తరువాయి

ఆవాలు, శనగపప్పు మొదలైనవి) అత్యంత జాగ్రత్తగా శుభ్రపరిచినతర్వాతే వినియోగిస్తారు. తయారీ సమయంలో, ప్యాకింగ్ చేసేటప్పుడు ప్రసాదాన్ని నిరంతరం పర్యవేక్షి స్తారు. ప్రసాదం తయారీ విభాగంలో పనిచేసే సిబ్బంది గత 30 ఏళ్లుగా అనుభవం ఉన్నవారని, ఎన్నడూ ఇలాంటి పొరపాట్లు జరగలేదని దేవస్థానం వివరించింది.ప్రసాదంలో పురుగు ఉందని చూపిస్తున్న వీడియోను పరిశీలిస్తే, పులిహోరను బాగా వేడి చేసిన తర్వాతే పంపిణీ చేయడం జరుగుతుందని, అంతటి వేడిలో పురుగు సజీవంగా ఉండే అవకాశం లేదని నిపుణులు మరియు సిబ్బంది పేర్కొంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోను లోతుగా పరిశీలించగా, సదరు వ్యక్తులు ప్రసాదం ప్యాకెట్ కొనుగోలు చేసిన తర్వాత బయటకు వెళ్లి, కొంత సమయం తర్వాత తిరిగి వచ్చి పురుగు ఉందని చూపించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసేందుకు, భక్తుల మనోభావాలను గాయపరిచేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు భావిస్తున్నాము. వేలాది మంది భక్తులకు అందించే ప్రసాదం విషయంలో దేవస్థానం ఎంతో భక్తిశ్రద్ధలతో, శుచితోవ్యవహరిస్తుందని, ఇలాంటి నిరాధారమైన వార్తలను నమ్మవద్దని అధికారులు కోరారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సహజ ప్రసవం ద్వారా 4.8 కేజీల శిశువు జననం

**అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్య బృందం ఘనత -4 గంటలపాటు శ్రమించడంతో తల్లీబిడ్డ క్షేమం -ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పిలుపు**

**అనకాపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి అసాధారణ, అరుదైన ఘటనకు వేదికగా నిలిచింది. ఈ ఆసుపత్రిలో సూపర్ స్పెషాల్టీ సదుపాయాలు లేకున్నా వైద్యులు శ్రమతో కూడుకున్న ప్రసవాన్ని కూడా సహజంగా జరిపారు. దీంతో పండంటి మగ బిడ్డకు తల్లి జన్మనిచ్చింది. శిశువు బరువు 4.8 కేజీలు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈమెకు ఇది రెండో కాన్పు. వైద్య సిబ్బంది చొరవను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని సూచించారు.ఇదే ఆస్పత్రిలో రూపవతికి తొలి కాన్పు పెందుర్తి ప్రాంతానికి చెందిన కె. రూపవతి (25) 9 నెలలు నిండడంతో నొప్పులతో మంగళవారం అర్ధరాత్రి జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఈమెకు 8నెలలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా శిశువు బరువు 3 కేజీలుగా ఉన్నట్లు భావించారు. 9 నెలలు నిండిన అనంతరం శిశువు బరువు మరింత పెరిగినందున సిజేరియన్ లేదా సహజ ప్రసవం చేసేందుకు వైద్యులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రూపవతికి ఇదే ఆసుపత్రిలో తొలి ప్రసవం సహజ విధానంలో జరిగింది.భుజాలు బయటకు రావడంలో అవరోధంశిశువు తల ముందుకు వచ్చినప్పటికీ భుజాలు రావడంలో సమస్య తలెత్తింది. శిశువు బరువుగా ఉన్నందున తల ముందుకు వచ్చినట్లు భుజాలు బయటకు వచ్చేందుకు సాధ్యపడలేదు. సిజేరియన్ తప్పదేమో అని అనుకున్నారు. అయితే.. ఖివుడ్స్ కార్క్ స్క్రూ ఖి (మ్యాన్అవర్) విధానంలోని మెళుకువలను పాటించి, భుజాలు బయటకు వచ్చేలా వైద్యులు చేశారు. దీనివల్ల సిజేరియన్ కు బదులు సహజ ప్రసవం జరిగింది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో ఇలాంటివి జరగడం చాలా అరుదు అని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు. సుమారు 4 గంటలపాటు వైద్యులు డాక్టర్ సౌజన్య డాక్టర్ మానస (పీజీ థర్డ్ ఇయర్ స్టూడెంట్), స్టాఫ్ నర్సులు జగదీశ్వరి, జే.కుమారి, ఎఎన్ఎం సరస్వతి శ్రమించారని తెలిపారు.రిస్కు అధ్నికగా ఉన్నా..ఒక్కోసారి బరువు అధికంగా ఉన్న శిశువులకు ఊపిరి తీసుకోవడం కష్టంకావొచ్చు. అలాగే తల్లికి బ్లీడింగ్ సమస్య ఎక్కువవుతుంది. ఇవికాకుండా పెర్నియల్ టియర్ (యోని చీలిక) వంటి తలెత్తే ఇతర సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకుని వైద్యులు తీసుకున్న జాగ్రత్తలవల్ల సహజ ప్రసవం సాధ్యమైంది. సాధారణంగా ఇలాంటి పద్ధతులు బోధనాసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో జరుగుతుంటాయి. వీటికి భిన్నంగా అనకాపల్లి జిల్లా అసుపత్రిలో అసాధారణ రీతిలో సహజ ప్రసవం జరగడం విశేషం. అధిక బరువు కలిగిన శిశువులను మాక్రోసోమియా కేసుగా పరిగణిస్తారు. ప్రసవ సమయంలో తల్లికి, బిడ్డకు రిస్క్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. సాధారణంగా వైద్యులు 4 కేజీలు లేదా 4. 5 కేజీలు అంతకంటే ఎక్కువ బరువు కలిగిన శిశువులకు సిజేరియన్ సెక్షన్ సూచించే అవకాశాలు ఎక్కువ. కానీ, వైద్యులు చూపిన చొరవతో సహజ ప్రసవం జరిగినందున శిశువు, తల్లి ఆరోగ్యంగా ఉన్నారు.సహజ ప్రసవాలు పెరగాలి:మంత్రి సత్యకుమార్ యాదవ్నూతన సంవత్సరంలోనూ ఇటువంటి చొరవ ప్రభుత్వాసుపత్రుల్లో కొనసాగాలన్న ఆకాంక్షను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో నెలకు 400 వరకు ప్రసవాలు జరుగతుంటే అందులో 65!! నుంచి 70!! వరకు సహజ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. సహజ ప్రసవాల నిర్వహణకు వైద్యులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. " పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండే ప్రభుత్వాసుపత్రులే ముఖ్యం. ఈ పరిస్థితుల్లో అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు చూపిన చొరవ రోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతోంది. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో డీఎన్బీ విధానంలో చదువుతున్న పీజీ విద్యార్థిని కూడా సహజ ప్రసవం జరిగేలా చేయడంలో శ్రద్ధ కనబరిచారు.. వైద్యులు, అధికారులకు అభినందనలు." అని మంత్రి శ్రీ సత్యకుమార్ పేర్కొన్నారు.


**यूनियन बैंक | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**మధురవాడ బ్రాంచ్, విశాఖపట్నం**

కార్ షెడ్ జంక్షన్, ఎన్‌హెచ్-5, పియం పాలెం, విశాఖపట్నం-530041, ఫోన్ నెం. 8928493773.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలుచేయుటకు సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

ఋణగ్రహీతలు: 1) శ్రీ దొడ్డి కిరణ్, తండ్రి: లేటు కృష్ణ, హెచ్.నెం. 2-83, కోటనరవ, గోపాలపట్నం, విశాఖపట్నం-530027, మరియొక చిరునామా: శ్రీ దొడ్డి కిరణ్, తండ్రి: లేటు కృష్ణ, ఫ్లాట్ నెం: 14 & 15, యస్.నెం: 17/2పి, లోత్తపాలెం ఏరియా, గోపాలపట్నం గ్రామం, విశాఖపట్నం-530027. 2) శ్రీమతి దొడ్డి లక్ష్మి, భర్త: కిరణ్, హెచ్.నెం. 2-83, కోటనరవ, గోపాలపట్నం, విశాఖపట్నం-530027. మరియొక చిరునామా: శ్రీమతి దొడ్డి లక్ష్మి, భర్త: కిరణ్, ఫ్లాట్ నెం: 14 & 15, యస్.నెం: 17/2పి, లోత్తపాలెం ఏరియా, గోపాలపట్నం గ్రామం, విశాఖపట్నం-530027.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 & 2 అయిన మీరు మా మధురవాడ బ్రాంచ్ లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 10.10.2025న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 31.10.2025 నాటికి రూ. 47,65,493.23/- (అక్షరాల నలభై ఏడు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | లిమిట్ (రూ.) | మొత్తం బకాయి (వసూలు కాని వడ్డీతో సహా) (మొత్తం రూపాయలలో) |
|---|---|---|---|
| హోమ్ లోన్ | 123830100087361 | రూ. 64,00,000 | రూ. 47,65,493.23 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ దొడ్డి కిరణ్ & శ్రీమతి దొడ్డి లక్ష్మి ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా తేది 22.01.2015న పత్రాలను అమలు చేశారు మరియు దీని ద్వారా భద్రతా ఆసక్తిని కల్పించారు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ఐటమ్ నెం-1: గోపాలపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం గ్రామం, సర్వేనెం. 17/2పి లో ఫ్లాట్ నెం.14 వద్ద విస్తీర్ణం 213 చ॥గ॥ లేదా 178.095 చ॥మీ॥ల స్థలం నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1900 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, మొదటి అంతస్తులో 1900 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు రెండవ అంతస్తులో 1900 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో అందులో విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్: 1163242154003815 తో ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు కలదు మరియు హద్దులు: స్థలం హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం: 15, పడమర: ఫ్లాట్ నెం: 13, దక్షిణం: 15' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం: 8.

ఐటమ్ నెం-2: గోపాలపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం గ్రామం, సర్వేనెం. 17/2పి లో ఫ్లాట్ నెం.15 వద్ద విస్తీర్ణం 90 చ॥గ॥ లేదా 75.251 చ॥మీ॥ల స్థలం నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, మొదటి అంతస్తులో 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు రెండవ అంతస్తులో 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో అందులో ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు కలదు మరియు హద్దులు: స్థలం హద్దులు: తూర్పు: 20' అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం: 14, దక్షిణం: 15' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం: 8 పులనురశెట్టి మహాలక్ష్మీనాయుడుకు చెందినది.

(గోపాలపట్నం ఎస్ఆర్‌ఓ, డాక్యుమెంట్ నెం: 1418/2010 తేదీ: 01.07.2010 ప్రకారం శ్రీ దొడ్డి కిరణ్ & శ్రీమతి దొడ్డి లక్ష్మి పేరున కలదు).

సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 47,65,493.23/- (అక్షరాల నలభై ఏడు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు మాత్రమే) తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం సందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది.

మీరు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 16.12.2025, స్థలం: మధురవాడ | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

vsp - 11_vsp - 11.qxd 12/31/2025 11:39 PM Page 1






# జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





**అనకాపల్లి (కలెక్టరేట్), డిసెంబర్ 31: ప్రభాతవార్త**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ త్రైమాసిక సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల దర్యాప్తు పూర్తిచేసి నిర్దేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్ధేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏ ఒక్క కేసు పెండింగ్‌లో ఉండకూడదన్నారు, కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ లకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మెలగాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని నర్సీపట్నం, అనకాపల్లి, నక్కపల్లి ఆర్డీవోలను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రాయితి రుణాలు సత్వరమే అందించడం జరుగుతోందని, వారికి మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విన్నవించిన సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 2025 ఏప్రిల్ నెల నుంచి డిసెంబర్ వరకు జిల్లాలో 34 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయ్యని. ఇందులో 31 కేసులకు సంబంధించి రూ. 54 లక్షల 50,000 వేల రూపాయలు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన 3 కేసులకు సంబందించి పరిహారం మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎల్ మోహన్ రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నమన్నారు. నిర్ణిత సమయంలో ఛార్జిషీట్లు వేసి బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చూస్తామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఒ.,వై. సత్యనారాయణ రావు, అనకపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, నర్సీపట్నం,నక్కపల్లి ఆర్డీఓ వి వి రమణ, జిల్లా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు బి.రామానందం, మంగవేణి, జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. మీనా, నర్సీపట్నం, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ లు, డి వి ఎం సి ఎన్ జి ఓ కమిటీ సభ్యులు టి జయశ్రీ, ఎం. రాజు, బి అప్పారావు, పి రవి కుమార్తదితరులు పాల్గొన్నారు.

## జనవాని కార్యక్రమంలో పాల్గొని అర్జీలు సేకరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



**ఎలమంచిలి డిసెంబర్ 31 ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజక వర్గంలోని 4 మండలాలకు చెందిన ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి నిర్వహించే జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన అర్జీలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. ఎలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాలలో గల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఈ జనవాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందర విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, ప్రభుత్వ ఉద్యోగులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కరణం రవికుమార్



**ఎలమంచిలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు ఎర్రవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరణం రవికుమార్ మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు



**ఎలమంచిలి,డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. అచ్చుతాపురం మండలంలోని చౌడేపల్లి, రాంబిల్లి మండలం నారాయణపురం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణపురం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పెన్షన్ దారులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివ ని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తూనే నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## వేకువజామునే హరినామస్మరణతో మార్మోగుతున్న పల్లెలు...



**ఎలమంచిలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

సంక్రమాణం ఈ నెల రోజులు పల్లెల్లో మేలుకొలుపుల పేరుతో హరినామ సంకీర్తనతో ప్రజలందరినీ నిద్ర లేపడం పూర్వం నుండి ధర్మ కార్యంలో ఒక భాగం, నెల గంట మొదలుకొని భోగి వరకు జరిగే ఈ మేలుకొలుపులు కార్యక్రమం పూర్వం నుండి కొన్ని గ్రామాల్లోనే జరుగుతున్న ఈమధ్య సమరసత సేవ ఫౌండేషన్ ద్వారా గత 10 సంవత్సరాల నుండి అన్ని గ్రామాల్లో మేల్కొలుపులు జరిగే విధంగా భక్తులను చైతన్యవంతులు చేయడం జరుగుతుంది. భోగికి వారం రోజు ముందులో ఈ మేలుకొలుపులు బృందాలన్నీ ఒక పెద్ద గ్రామంలో కలిసి సమ్మేళనంగా ఏర్పడడం వారి యొక్క అనుభూతులను పంచుకోవడం, మేలుకొలుపులు గురువులకు సత్కారాలు చేయటం, ఒక పండగ వాతావరణంలా సమరసత సేవ ఫౌండేషన్ కల్పిస్తుంది. ఏది ఏమైనా పూర్వ రోజులు పునరావతం అవ్వటానికి మేలుకొలుపులు భక్తుల్లో చైతన్యమే కారణం, ఈ హరినామ సంకీర్తనతో మేలుకొలుపు బృందాలు ప్రతి గడపకు రావడంతో ప్రతి గృహిణి వాకిట్లో కల్లాపు చల్లి సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో ఆహ్వానించడం అనేది, భక్తి ,మన సంస్కృతి ,సాంప్రదాయాలను పెంపొందించినట్లు అవుతుంది.

## ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**కసింకోట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కశింకోట మండలంలోని తాళ్ళపాలెం గ్రామంలో డిసెంబర్ 31 న ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. తమ బ్రాంచిల రవికమ్మత , సబ్బవరం, లంకెలపాలెం తదితర బ్రాంచిలో కూడా ఈ మెగా క్యాంపు లు నిర్వహించి ప్రజానీకం తో పాటు సంస్థ లో ఖాతాదారులకు సైతం ఉచితంగా షుగర్, బీపీ వంటి ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి రిపోర్ట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. రీజినల్ మేనేజర్ డి. నాగరాజు, క్లస్టర్ మేనేజర్ కె. వెంకటేష్, రీజినల్ మార్కెటింగ్ మేనేజర్ కె. వీరాజు, తాళ్ళపాలెం బ్రాంచ్ మేనేజర్ కె. శివ కుమార్, సి ఎస్ ఆర్ సిబ్బంది, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో చంద్రశేఖర్



**కసింకోట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

కసింకోట గ్రామపంచాయతీ భవాని కాలనీలో బుధవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర్ రావు అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్ రాజానారాయణ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెన్షన్స్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ పర్యవేక్షణ చేశారు.

## పింఛన్లు పంపిణీ



**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరానికి ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఉదయాన్నే ఆయా గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కూటమి నాయకులు నిర్వహించారు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వద్దకు వెళ్లి పింఛన్ అందజేశారు. ఎంపీడీవో చైతన్యతో పాటు డిప్యూటీ ఎంపీడీవో వలపతిరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు లతోపాటు ఆయా గ్రామ కార్యదర్శి పీవీఓ రాజశేఖర్, కాకర సత్యం, చిన్నం నాయుడు తదితరులు ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షించి పింఛన్లు అందజేశారు. ఈ మేరకు నక్కపల్లి పట్నంలో టీడీపీ పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. పెద్ద తీనార్ల గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు చేతుల మీదుగా పింఛన్ అందజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత ఒకరోజు ముందుగా పింఛన్ అందజేయడం చెప్పారని తెలిపారు. పింఛన్ కార్యక్రమంలో టిడిపి నాయకులు అద్దూరి లోవరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ( కేపీ) ,కొప్పిశెట్టి వీరబాబు, దేవవరపు లోవరాజు, నడిగట్ల వెంకటరమణ, పట్టిపులును నాగేశ్వరరావు, నడిగట్ల నరేష్ ,స్కూల్ చైర్మన్ తదితరులు ఉన్నారు.

## ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**గొలుగొండ డిసెంబర్ 31, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేపట్టింది. మండలంలో 27 గ్రామపంచాయతీలో పింఛన్ల పంపిణీ ఉదయం 6 గంటల నుండే ప్రారంభమైందని ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో 8413 పింఛన్లు ఉండగా వీటిలో 7706 పింఛన్లు 91 పైగా పంపిణీ జరిగిందని తెలిపారు. అమ్మపేటలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. పింఛన్ దారులకు ఏటువంటి ఇబ్బంది కలగకుండా నేరుగా ఇంటి వద్ద సిబ్బంది పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ పంపినీలో పింఛన్ దారులు ప్రతి ఒక్కరు తన అనుబంధ ఫోన్ నెంబర్ ను అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా కోరారు. మండలంలో 27 గ్రామపంచాయతీలో కూటమి నాయకులు పెంచిన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త ఎల్లవరంలో సర్పంచ్ కొల్లు రాంబాబు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కసిమి బాబురావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మహేష్ తో కలిసి అందజేశారు. గొలుగొండ, పప్పు శెట్టి పాలెం, రావణా పల్లి తోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో కూటమి నాయకులు దగ్గరుండి పింఛన్ పంపిణీ పరిశీలిస్తూ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలుగా ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తారీకు నే పింఛన్ పంపిణీ చేస్తూ వస్తుంది. అయితే 2026 జనవరి 1 ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో డిసెంబర్ 31 నే ఒకరోజు ముందుగానే పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నారు. గడచిన 18 నెలల్లో కోపం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూనే సంక్షేమాన్ని కూడా క్రమం తప్పకుండా అమలు చేస్తుందని నాయకులు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలకు కళకళలాడిన నక్కపల్లి పట్టణం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పాత సంవత్సరం కొద్ది గంటల్లో ముగుస్తుంది అనగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పట్టణవాసులు సందడి ఇంత అంత కాదు.! పట్నంలోని ఎక్కడ చూసినా రెస్టారెంట్లు ,ప్రత్యేక బిరియాని పాయింట్లు ఏర్పాటు చేశారు. ఇళ్ల వద్ద నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగుల ముగ్గులు కోసం మహిళలు పెద్ద ఎత్తున రంగులు కొనుక్కునేందుకు ఎగబడ్డారు. ఇదే కాకుండా స్వీటీ స్టాల్లు, బేకరీలు కళకళలాడే.. పువ్వులు దుకాణాలు చూస్తే రంగు రంగులు పూలతో అలంకరణగా కనిపించాయి. ఈ విధంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికే అనేకమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు పట్టణమే కాదు గ్రామీణ ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇది ఇలా ఉండగా నక్కపల్లి సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో పోలీస్ నిబంధనలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు వ్యవహరించిన కఠిన చర్యలు తప్పు అని ప్రచారం నిర్వహించారు. బహిరంగంగా ఎటువంటి కార్యక్రమాలు అశ్లీలత ప్రదర్శనలు చేయడానికి వీలు లేదని, ఎవరైనా అది అతిక్రమించిన కేసులు నమోదు చేయక తప్పదని ఆ ప్రచారం ద్వారా తెలియజేశారు. ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సీఐ మురళి, ఎస్ఐ సన్నీ బాబు కోరారు.

## ఆర్డీవోగా నూతన ఆర్డీవో కార్యాలయానికి బాధ్యతలు చేపట్టిన" వివి రమణ"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా జిల్లాల విభజనలో భాగంగా ఏర్పడిన నూతన రెవిన్యూ డివిజన్ ప్రక్రియలో భాగంగా ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి నూతన ఆర్డీవో గా ప్రస్తుతం నర్సీపట్నం ఆర్డిఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వివి రమణ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ నేతృత్వంలో బుధవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో వివి రమణలను జిల్లా కలెక్టర్ తో పాటు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, వినోద్ రాజు, అమలకంటి అబద్ధం, చింతలపు ప్రదీప్, గుర్రం రామకృష్ణ, జడ్పిటిసి కాకర దేవి ,సర్పంచ్ కర్రీ సత్యనారాయణ, పినపాత్రుని గణేష్, వంగలపూడి గోవిందు, కురుందాసు శ్రీనివాసరావు, నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎస్. రాయవరం తాసిల్దార్ రామచంద్రరావు తదితరులు ఉన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరి ప్రసాద్..



**ఎలమంచిలి డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో పేదల సేవలు అనే కార్యక్రమం భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేగి రాము. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం ద్వారా ఒక రోజు ముందుగానే కొత్త సంవత్సరం ప్రారంభమైందని అన్నారు. సుమారు 63 లక్షల భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం ద్వారా కొత్త సంవత్సరం ఒకరోజు ముందుగానే ప్రభుత్వం తీసుకువచ్చిందని, గత ప్రభుత్వం మాదిరిగా సంవత్సరానికి ..250 చొప్పున పెంచుతూ ఏదో చేశామని గొప్పలు చెప్పకుండా ఓటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ఈరోజు వరకు క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు లబ్ధిదారులు ఇంటి వద్దనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో యూరియా పంపిణీ.. మోహన్ రావు



**ఎలమంచిలి డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

మండలం మండలంలోని రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ రైతులకు యొక్క అవసరాలు మేరకు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మోహనరావు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు సోదరులు అందరూ రైతు సేవా కేంద్రాలను కలిసి యూరియా అందుబాటులో ఉందని ఎటువంటి ఆవేదన అభ్యర్థి అభ్యర్థన తెలియజేయకుండా వారి యొక్క అవసరాలు మేరకు పశుగ్రాసం ఉద్యానవన పంటలు నువ్వులు తదితర పంటలకు అవసరం మేరకు యూనియన్ వినియోగించుకోవాలి అని తెలిపారు. మండలంలో నువ్వులు వై.ఎల్.ఎమ్146 రకము ను, జోడి ఇంద్రావతి రకము ను వేసుకుని అధిక దిగుబడులు సాధించుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు

## ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ



**ఎస్. రాయవరం ప్రభాతవార్త**

ఎస్.రాయవరం మండలంలోని గుర్రాజుపేట. పెదగుమ్ములూరు,చిన్నగుమ్ములూరు. గ్రామ పంచాయతీలలో అమలవుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. జనవరి 5వ తేదీ నాటికి పంచాయతీలో చెత్త కుప్పలు తొలగించి పండగ వాతావరణం నెలకొల్పాలని. ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతి పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.జనవరి 5న జరిగే ప్రత్యేక గ్రామ సభలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కి ముందు. తర్వాత గల ఫోటోలు ప్రదర్శన జరపాలని పంచాయితీరాజ్ కమిషనర్ ఆదేశాలు ఇచ్చినట్టు అయన.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అపరాలు సాగులో సమగ్ర పంట యాజమాన్యం పాటించాలి: వ్యవసాయ అధికారి "ఉమా ప్రసాద్"



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలో సుమారు 925 ఎకరాల్లో అపరాలు సాగు లో భాగంగా పొలం పిలుస్తోంది కార్యక్రమము బుధవారం కాగిత, గునుపూడి గ్రామాల్లో క్షేత్ర పర్యటన నిర్వహించారు .రైతులకు అపరాలు లో యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ 2.0 అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ఒక డిజిటల్ వేదిక (ప్లాట్‌ఫామ్), ఇది వ్యవసాయ సమాచారాన్ని, సేవలను అందిస్తుంది, దీనిలో పంటల సలహాలు, తెగుళ్ల హెచ్చరికలు, సబ్సిడీలు, విత్తనాల పంపిణీ వంటివి మొబైల్ యాప్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంటాయి, తద్వారా వ్యవసాయ ప్రక్రియలను సులభతరం చేసి పారదర్శకతను పెంచుతుంది అని వివరించారు ధాన్యం కొనుగోలు చేసే రైతులు ఆర్ ఎస్ కె ల ద్వారా చేసి కనీస మద్దతు ధర పొంద వలెను అని కోరారు ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ సత్యనారాయణ,గ్రామ వ్యవసాయ సహాయకులు ధనరాజు,రజిత రైతులు పాల్గొన్నారు.

## సుద్ధ మొక్కపై 2026



**నక్కపల్లి, ప్రభాతవార్త :** సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన దార్ల రవి సుద్ధ ముక్క మొదటి భాగంలో 2026 సంవత్సరం అంకెను చెక్కారు. దీన్ని చెక్కడానికి గంటన్నర సమయం పట్టిందని దార్ల రవి తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి నిరంతర కృషి

- స్పీకర్‌మాకవరపాలెం మండలంలో విస్తృతంగా పింఛన్ల పంపిణీ
- ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించిన అయ్యన్నపాత్రుడు
- కొండలఅగ్రహారం జానకిరామపురం రోడ్డు నిర్మాణానికి రూ. 2.60 కోట్లు మంజూరు.

**మాకవరపాలెం, ప్రభాతవార్త**







సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం, వజ్రగడ గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ గ్రామంలోని ఇంటింటికీ స్వయంగా వెళ్లి, అవ్వాతాతలను, ఇతర లబ్ధిదారుల ను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందుగానే పింఛన్లను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా 1వతేదీన 63,12,039 మందికి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే 2,57,565 మందికి నెలకు రూ. 109.41 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 41,500 మందికి రూ.17.73 కోట్లు పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. మాకవరపాలెం మండలంలో 9,961 మందికి నెలకు రూ.4.28 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత ఏడాది లచ్చన్నపాలెం పంచాయతీలో స్మశానవాటికలు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల కోసం ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) పనులు చేపట్టి నట్లు తెలిపారు. మాకవరపాలెం లో రూ.12.41 కోట్లు వెచ్చించి 127 పనులు చేపట్టామని స్పీకర్ గుర్తుచేశారు. ఎమ్మెల్యే గ్రాంట్స్ ద్వారా సీసీ రోడ్ల కోసం రూ. 40 లక్షలు లచ్చన్న పాలానికి కేటా యించామన్నారు. వచ్చే ఏడాదికి మండలానికి రూ. 5.23 కోట్లు కేటాయిస్తున్నామని, అందులో లచ్చన్నపాలెం, వజ్రగడ పంచాయతీల అభివృద్ధి పనులకు రూ,20 లక్షల చొప్పున నిధులు ఇస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజల సౌకర్యార్థం కొండలగ్రాహారం జంక్షన్ నుంచి లచ్చన్నపాలెం మీదుగా జానకిరామపురం వెళ్లే రోడ్డు నిర్మాణా నికి రూ. 2.60 కోట్లు మంజూరు చేశామని, దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని అయ్యన్నపాత్రుడు తెలిపారు. దాలింపేట నూకాలమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేసి నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతల అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న సూర్య చంద్ర, టిడిపి మండల అధ్యక్షులు,ఆర్,వై,పాత్రుడు సర్పంచ్ పోతల రామలక్ష్మి టిడిపి నాయకులు పోతల రాంబాబు,టిడిపి నాయకులు పోతల రాధాకృష్ణ, బొడ్డు దేముడు, పిఏసిఎస్ అధ్యక్షులు శీరంరెడ్డి వెంకట చినబాబు అల్లు రామునాయుడు వజ్రగడ టిడిపి ఇన్చార్జ్ తమరాన అప్పలనాయుడు,వజ్రగడ టిడిపి పార్టీ అధ్యక్షులు వీఎంఎం రావు, నాయకులు,కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## లాలం చారిటబుల్ ట్రస్ట్ నుండి పించను పంపిణీ



**(రాంబిల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త)**
రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామంలో తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ దివ్యాంగులు కదలలేని వృద్ధులు పట్ల ఔదార్యం చూపించారు, బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఆయనకు పింఛను మంజూరు కానీ దివ్యాంగులు కదలలేని స్థితిలో ఉన్న వృద్ధుల గురించి పార్టీ కార్యకర్తలు చెప్పారు, దీంతో వాడనసాపురం, కొప్పుగుండు పాలెం, చిన్న కలవలపల్లి గ్రామంలో సుమారు పదిమందికి తన సొంత నిధులు 1500 రూపాయలు చొప్పున లాలం భాస్కర్ రావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున పంపిణీ చేశారు, వీరికి పింఛను మంజూరయ్యే వరకు ప్రతి నెల సొంత నిధులతో పింఛను అందిస్తానని చెప్పారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుల చోడిపల్లి సత్యనారాయణ, చెల్లూరి దేముడు కారే రాముడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 2 నుంచి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**- తహసిల్దార్ సిహెచ్. తిరుమలరావు**

**కసింకోట, డిసెంబర్ 31, ప్రభాతవార్త;**
మండలంలోని 24 గ్రామాల్లో భూ పరిపాలన కమిషనర్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తయిన భూములకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జనవరి 2 నుంచి పంపిణీ చేయనున్నట్టు కసింకోట తహసిల్దార్ సిహెచ్. తిరుమల రావు తెలిపారు. జనవరి 2న ఏఎస్ పేట, నరసాపురం, గొబ్బూరు పాలెం, చింతలపాలెం, నర్సంగపల్లి జె.తుని గ్రామాల్లో, 3న ఎన్జీ పాలెం, వైతుని, గొబ్బూరు, సోమవారం గ్రామాల్లో, 5న జి. భీమవరం, సింగవరం, సుందరయ్యపేట, ఈ చౌడవాడ గ్రామాల్లో, 6న చెరకాం, అడ్డం గ్రామాల్లో, 7న కసింకోట, అచ్చర్ల గ్రామాల్లో, 8న వెదురుపర్తి, తేగాడ గ్రామాల్లో, 9న కొత్తపల్లి, పేరంటాలపాలెం, తాళ్లపాలెం, రైతుల పాలెం గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ అధికార పార్టీ నాయకుల చేతుల మీదుగాచేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు పాత పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని రావాలని తాసిల్దార్ తిరుమలరావు విజ్ఞప్తి చేశారు.

## పింఛను పంపిణీలో పాల్గొన్న సుందరపు విజయకుమార్



**రాంబిల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త**
రాంబిల్లి మండలం నారాయణపురం గ్రామంలో ఎలమంచిలి శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు, కూటమి ప్రభుత్వంలో ప్రతినెలా ఒకటో తేదీని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు, ఒకటో తేదీన సెలవు రోజు వస్తే ముందు రోజు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు, పింఛను డబ్బులు సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయ మాధవి ,పార్టీ నాయకులు పప్పల నూకన్నదొర ,సేనాపతి సన్యాసిరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ల సద్వినియోగపరుచుకోండి



**చోడవరం, డిసెంబరు 31, ప్రభాతవార్త:**
అర్హులైన వృద్ధులు వికలాంగులకు వితంతువులకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందిస్తున్న పెన్షన్లు సద్వినియోగపరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. బుధవారం చోడవరం నియోజవర్గంలో గల వివిధ మండలాల్లో ఆయన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మండలంలో మైచర్లపాలెం, గజపతినగరం, చోడవరం గ్రామాల్లో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులేని ప్రతి ఒక్కరికి కంచంలో మంజూరు చేస్తున్నట్టు చెప్పారు ఈ సంక్రాంతి వేల అందరూ ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చోడవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**
చోడవరం మండలంలో లకవరం సింహాద్రిపురం గజపతినగరం తదితర ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు చేతులమీదగా పెన్షన్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అలాగే కొత్తగా వచ్చిన న్యూ శాంతినగర లో స్పౌస్ పెన్షన్ జోగా అప్పల నరసమ్మ కి అందజేయడం జరిగింది మెంబర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జోగా కుల్లన్ బొట్ట నర్సింగ్ బాలిబోయిన దేవుడు, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రొంగలి లక్ష్మి, పార్ధు రాజు, విస్సు పలువురు నాయకులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ భవనం పనులను పరిశీలించిన కూటమి నాయకులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



అత్యంత ప్రతిష్టాత్మకంగా రెండు కోట్ల 52 లక్షలతో హెట్టిరో ఔషధ పరిశ్రమ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ,డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధులు ద్వారా నిర్మిస్తున్న నక్కపల్లి మెగా పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో కూటమి నాయకులు బుధవారం పరిశీలించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితలో సూచనల మేరకు ముందుకొచ్చిన పరిశ్రమ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డిని అభినందిస్తూ నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తయ్యాని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు పరిశీలించిన వారిలో ఎస్సై సన్నీ బాబు, టిడిపి నాయకులు గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి ,ఐనంపూడి అప్పలరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ ),మెరుగు నాగేశ్వరరావు, వెలగ శ్రీనివాసరావు, గెట్టెం గణేష్, అద్దూరి లోవరాజు , జగదీష్, కక్కిరాల సురేష్ ,కొక్కెర్లపాటి సురేష్ వర్మ ,కొప్పిశెట్టి వీరబాబు, మన బాలకొండ బాబు తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ నెట్టెం సత్యనారాయణ మృతి



**(రాంబిల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త)**
రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామా మాజీ సర్పంచ్ నెట్టెం సత్యనారాయణ (82) ఈరోజు ఇంటిదగ్గర మృతి చెందారు, ఈయన 15 ఏళ్ల సర్పంచిగా ప్రజలకు సేవలు అందించారు, ఈయన వారం రోజుల క్రితం గుండెపోటు రావడంతో ప్రైవేట్ ఆసుపత్రిలోస్టంట్ వేయించుకున్నారని కార్యకర్తలు తెలిపారు, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఈయన బుధవారం మధ్యాహ్నం మృతి చెందారని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు, ఈయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు,

## జిల్లా ప్రజలకు కలెక్టర్ దినేష్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**పాడేరు, / రంపచోడవరం డిసెంబర్ 31:**
అల్లూరి సీతారామరాజు మరియు పోలవరం జిల్లా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, 2026వ సంవత్సరం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇల్లూ సుఖశాంతులు, సుసంపన్నతతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# తీరిన ఆదివాసీల కోరిక

**రంపచోడవరం కేంద్రంగా పోలవరం ప్రత్యేక జిల్లా**
**జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన పోలవరం**
**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ దినేష్ కుమార్**







**రంపచోడవరం, డిసెంబర్ 31 :ప్రభాతవార్త**
ఏజెన్సీలోని ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ప్రత్యేక జిల్లా ప్రజల శ్రేయస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా జిల్లా కలెక్టర్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ,రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్, నూతన జాయింట్ కలెక్టర్ యూత్ ట్రైనింగ్ సెంటర్లోని ఛాంబర్ లలో ముఖ్య అతిథులు ఎస్టి కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి,రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీషదేవి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత జిల్లా కలెక్టర్ వారికి, జాయింట్ కలెక్టర్ వారికి ఆహ్వానించి వారి వారి చాంబర్లలలో రిబ్బన్ కట్ చేసి కూర్చోబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో వెనుకబడిన ప్రాంతముగా రంపచోడవరం నియోజకవర్గం గుర్తించి 12 మండలాలకు సంబంధించిన ఈ ప్రాంత గిరిజన ప్రజలకు వివిధ రకాలైన సేవలు సకాలంలో అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కేంద్రముగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం చింతూరు డివిజన్లలోని గిరిజనులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు రావాలంటే సుమారు 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ప్రజలు రావాలంటే చాలా ఇబ్బందులు పడేవారిని ఇకనుండి రంపచోడవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ రకాలైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిరిజనులకు మెరుగైన సేవలందించే విధంగా ఈ ప్రత్యేక జిల్లా రాష్ట్ర ప్రభ్నుత్వ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం వై టి సి, పీఎంఆర్సి నుండి సేవలందించే విధంగా ఈ రెండు భవనాలను ప్రస్తుతం ఉపయోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోని మారుమూల గ్రామాల గిరిజనులకు వివిధ రకాలైన సేవలు అందించే విధంగా కొత్తగా ఏర్పాటైన గుర్తేడు మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ ప్రజా సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాలు పోరాట ఫలితమే రంపచోడవరం నూతన జిల్లా కలెక్టరేట్ ఏర్పడిందని ఆయన తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమానికి ఈ ప్రాంత గిరిజనులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 1570 సెల్ టవర్లు మంజూరు చేయడం జరిగిందని జులై నెల కల్లా పూర్తి నెట్వర్క్ సేవలు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనుల బాధలు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలో నీ ప్రజలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని ఆయన తెలిపారు. పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ఏర్పాటైన జిల్లాను ఈ ప్రాంత ప్రజలందరం కలిసి అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఈరోజు చరిత్రలో గుర్తుపెట్టుకునే రోజని ఆమె అన్నారు . ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట అయిన తర్వాత 2024లో రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెలపగా 2025 సంవత్సరంలోనే పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే ఇది గొప్ప చరిత్రని ఆమె అన్నారు. దేశంలోని ఒక నియోజకవర్గానికి ఒక జిల్లా ఏర్పాటు చేయడం ఇదే మొదటి సారి అని ఆమె అన్నారు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసులకు అభివృద్ధి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా కొత్త జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాలైన ప్రభుత్వ పథకాలు, వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు ఈ నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నూతన జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఈ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజనులకు ఈ జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఏఎస్ఆర్ జిల్లాకు ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిపేందుకు చాలా ప్రయాసపడి వస్తున్నారని ఇకనుండి రంపచోడవరం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రకాలైన సమస్యలు తెలియపరుచుకునే విధంగా ఈ నూతన జిల్లా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ కలిసి నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి, గిరిజన సంఘ నాయకులు కంగల శ్రీనివాసరావు, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఈ ప్రాంత గిరిజనులకు అభివృద్ధి చేయాలని, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెటిల్ చేయాలని, మారుమూల గ్రామాలకు రోడ్లు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్లకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ లు మంజూరు చేయాలని ఈప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ ప్రాంతలో గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి ముందుగా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించారు.నూతన జిల్లా ఏర్పాటు అయిన సందర్భంగా ముఖ్య అతిథులకు సాల్వలు కప్పి బొకేలిచ్చి సన్మాన కార్యక్రమం వివిధ గిరిజన సంఘాలు ప్రతినిధులు చేయడం జరిగింది.

## యుద్ధప్రాతిపదికన కార్యాలయాల్లో జిల్లా పేరు మార్పు

**వి.ఆర్.పురం,డిసెంబర్ 31,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రంపచోడవరం కేంద్రంగా, పోలవరం జిల్లాను లాంఛనంగా ప్రారంభించింది. దీంతో ఇప్పటి వరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొనసాగిన వి.ఆర్.పురం మండలం, కొత్తగా ఆవిర్భవించిన పోలవరం జిల్లాలోకి వచ్చింది. దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలోని బోర్డులపై ఉన్న ఎ.ఎస్.ఆర్ జిల్లా పేరును తొలగించి, పోలవరం జిల్లా గా మార్చాల్సిందిగా, ఉత్తర్వులు అందాయి. ఈ నేపద్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని బోర్డుపై గత జిల్లా పేరును తొలగించి, పోలవరం రంపచోడవరం జిల్లా పేర్లు ఏర్పాటు చేయటంలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇక నేటి నుండి విలీన మండలాల్లోని ప్రజలు తమ తమ ఆధారాలన్నింటిపై చిరునామాలు మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇక ఇదిలా ఉంటే, పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతంలోని వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక మండలాలు 2014 రాష్ట్ర విభజన నాటి నుండి నేటి ముచ్చటగా మూడు సార్లు జిల్లాలు మారాల్సి వచ్చింది. 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ మండలాలు, విభజన తరువాత తొలుత తూర్పు గోదావరి జిల్లాలోకి, ఆ తరువాత అల్లూరి సీతారామరాజు జిల్లాలోకి, తాజాగా నేడు పోలవరం రంపచోడవరం జిల్లాలోకి మారాల్సి వచ్చింది. తొలుత తూర్పు గోదావరి జిల్లా, ఆ తరువాత అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోకి మారినప్పుడు ఇబ్బంది పడ్డ ఈ ప్రాంతవాసులు, తాజాగా ఏర్పాటైన పోలవరం రంపచోడవరం జిల్లాలోకి మారేందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆప్త గురువుకు ఆత్మీయ వీడ్కోలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త**





ఆప్త గురువుకి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమో న్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన వజ్రపు చిన్నబ్బాయి, దంపతులకు సన్మాన కార్యక్రమం ప్రధానో పాధ్యాయులు రాజదినకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏ. టి. డబ్ల్యూ. ఓ కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు చిన్నబ్బాయి సేవలు ప్రశంసనీయమన్నారు సమాజ అభివృద్ధికి విద్య కీలకమని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. గురువుకు ప్రత్యేక గుర్తింపు ఉందని యం.ఇ.ఓ కె. వి. వి. సత్యనారాయణదొర అన్నారు. అనంతరం చిన్నబ్బాయి, దంపతులకు పూలమా లలు వేసి శాలువాలను కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.టి. డబ్ల్యూ. ఓ కృష్ణ మోహన్, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజ దినకర్, నాగసుశీల, సుబ్రమణ్యశ్వరి, శైలజ, సి. ఆర్పీలు శ్రీనివాస్, విష్ణు, మంగరాజు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, వార్డెన్ రాజబాబు, కాంప్లెక్స్ పరిధిలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ ఆర్ సమస్యలను తక్షణం పరిష్కరించండి

**- చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్**

**చింతూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త**



చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన బుధవారం మీకోసం కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి 26 దరఖాస్తులు రావడంతో వాటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే భూతగాదాలు మరియు ఇతర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను సైతం ఆన్లైన్ చేసి పరిష్కరించవలసిందిగా సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ఏపీ ఓ రామతులసీతో పాటు నాలుగు మండలాలకు సంబంధించిన తహసీల్దారు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## మన్యం చరిత్రలో చెరగని ముద్ర, ముఖ్యమంత్రి చంద్రబాబుది

**- పోలవరం జిల్లా ఏర్పాటుపై ఆదివాసులు హర్షం**
**- ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం**






**రంపచోడవరం డిసెంబర్ 31 ప్రభాతవార్త**
మన్యవాసుల చరిత్రలో చెరగని ముద్రగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటారని కూటమి సర్కార్ కి కృతజ్ఞతగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఎన్టీఆర్ కూడలిలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి సర్కార్ పేరుతో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రాజీ లేకుండా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఇచ్చి నెరవేర్చే వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రలో ఒక సువర్ణధ్యాయం ఉంటారన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రజల పాలిట దేవుడుగా ఉంటారని కొనియాడారు. మన్యం చరిత్రలో ఆయన చేసే సంస్కరణలు ఎప్పటికి మర్చిపోలేని విధంగా ప్రయోజనకారిగా ఉంటాయన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి సర్కార్ కి మన్యవాసులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి,నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, రాష్ట్ర ఎస్టీకమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని,తిశిిది డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, తిలీది చైర్మన్ లోతా లక్ష్మణరావు,మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, పాపోలు శ్రీనివాస రావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, సీతపల్లి దేవస్థానం డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర,ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, బీసీ విభాగం నాయకులు ఎంపీటీసీ కరక వెంకటరమణ, మాజీ ఎంపీపీ తీగలప్రభ, రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, కంగల పోశమ్మ, మండలపార్టీ అధ్యక్షులు పుల్లయ్య,భాస్కర రావు,రమణారెడ్డి, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు వెదుళ్ల లచ్చిరెడ్డి, గొర్లె చిన నారాయణ, ఉద్యోగ సంఘాల నేతలు బోండ్ల వర ప్రసాద్, ఎల్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పోలవరం ఇంచార్జి కలెక్టర్‌ను కలిసిన ఎంపిపి



**రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త**
రంపచోడవరం కేంద్రంగా బుధవారం ప్రారంభమైన నూతన పోలవరం జిల్లా కు ఇన్ ఛార్జి, ప్రస్తుత అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మీ రంపచోడవరం లో కలిశారు. పుష్పగుచ్ఛాలను కలెక్టర్ కు ఇచ్చారు. రంపచోడవరం జిల్లా కావాలని పలుమార్లు అర్జీ ఇచ్చి విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ప్రజలకు మరింత అందు బాటులో సేవలు రావడం పట్ల ఎంపిపి వెంకటలక్ష్మీ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

## ఫ్యాక్టరీ కోసమే రాజీనామా
## ఫ్యాక్టరీ మనుగడ, కార్మిక, రైతు శ్రేయస్సు ప్రధాన లక్ష్యం



**చోడవరం, డిసెంబరు 31, ప్రభాతవార్త**
గోవాడ ఫ్యాక్టరీ పరిధిలో గల చెరుకు రైతులు, కార్మికులు శ్రేయస్సు, ఫ్యాక్టరీ మనుగడకు కోసమే తాను ఫ్యాక్టరీ ఉద్యోగానికి రాజీనామా చేసి ఫ్యాక్టరీ కోసం పోరాటానికి సిద్ధమయ్యానని గోవాడ షుగర్ గుర్తింపు యూనియన్ నాయకుడు కేవీవి భాస్కరరావు చెప్పారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాక్టరీ తిరిగి క్రషింగ్ చేయాలంటే పెద్ద మొత్తం లో ప్రభుత్వము ద్వారా ఆర్థిక సహాయం అందచేయాల్సి ఉందన్నారు ఆ ప్రయత్నం నెమ్మదిగా చేస్తే జరిగే పని కాదన్నారు. కాబట్టి ఎటువంటి భయం లేకుండా ముందుకు వచ్చే వ్యక్తులతో, సంఘాలతో పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు.ఈ ప్రయత్నం కోసం నేను పూర్తి స్థాయిలో రైతులతో కలిసి కొన్ని రాజకీయ పార్టీల నేతలకు వ్యతిరేకంగా, మరి కొంత మంది అంకితభావం గల వ్యక్తుల సహకారం తో పనిచేయడం కోసం నేను 1986 నించి చేస్తున్న నా ఉద్యోగానికి రాజీనామా చేసినట్టు తెలిపారు. ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయల చెల్లింపులు, రిటైర్ అయిన వారి గ్రాడ్యూటీ బకాయలు, ఫ్యాక్టరీ కి ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ముందుండి ఉద్యమానికి ఊపిరి పోస్తూ, దానికి నాయకత్వం వహిస్తూ మన ప్రాంతలో ఉన్న ఏకైక ఫ్యాక్టరీ ని కాపాడుకునే ప్రయత్నం కోసం మాత్రమే రాజీనామా చేయడం జరిగిందన్నారు.అంతే కానీ కొంత మంది ప్రచారం చేసి ఆనందపడుతున్నట్టు మాత్రం కాదన్నారు.నా అభిమానులకు 24 గంటలు అందుబాటులోనే ఉంటూ కార్మిక సమస్యల మీద పోరాటాలు చేస్తూనే ఉంటానన్నారు.

## రవీంద్రభారతిలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**పాతపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ముగిసిన 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రానున్న 2026 కొత్త సంవత్సరానికి ఆహ్వానిస్తూ చిన్నారులు చేసిన కోలాహలం చూపరులను మరింత ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రభాకర్ చిన్నారులతో కేక్స్ కట్ చేయించి రానున్న సంవత్సరం మరింత శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల డీన్ పద్మజ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న శుభతరుణంలో కొత్త తరహాలో విద్యను అభ్యసించాలని తెలియజేస్తూ చిన్నారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయంగా పింఛన్లు అందజేయడం సంతృప్తినిస్తోంది.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పేదలకు భరోసా కల్పించే కార్యక్రమంలో భాగంగా స్వయంగా పాల్గొని పింఛన్లు అందజేయడం తనకు ఎంతో సంతృప్తినిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం ప్రకాష్ నగర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీ బదులు డిసెంబర్ 31వ తేదీన, ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, దేశం నేతలు బోయిన రమేష్, తర్ర రామక్రిష్ణ, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, మద్ది క్రిష్ణారావు, మంగ రమణ, మెట్ట మోహనరావు, మూగి అచ్చెయ్యరెడ్డి, బొమ్మాళి శ్రీనువాస్, దేవాది సింహాద్రమ్మ, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి ..ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్



**సీతంపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త** ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా రక్త పరీక్షలు చేయించాలని అన్నారు. ఫ్రైడే డ్రైడే క్యాంపును నిర్వహించాలని ముస్తాబు కార్యక్రమం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా ప్రగతి కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఎటిడబ్ల్యూవో మల్లికార్జునరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన తెదేపా నేతలు



**పాతపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్లను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్, ఆలయ ఛైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ శాసనపురి మధుబాబు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శివశంకర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా పలువురి వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, అభయ హస్తం పెన్షన్లను లబ్దిదారులకు పింఛన్ డబ్బులను ఒకరోజు ముందుగానే ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని భరోసా కల్పించారు.

## కర్తలిలో వైద్య శిబిరం



**కంచిలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త** కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో వైద్య శిబిరం బుధవారం జరిగింది. ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, సచివాలయం స్టాఫ్, హాస్పిటల్ స్టాఫ్, వైద్యులు, పాల్గొన్నారు.

## అరచేతిలో 2026వ సంవత్సరపు క్యాలెండర్



**కంచిలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరికి సులభంగా అర్థమయ్యే రీతిలో రెండు విధాలుగా అరచేతిలో 2026వ సంవత్సరపు క్యాలెండర్ గణిత అవధాని మద్దు తిరుపతిరావు పోస్టుకార్డుపై తయారు చేశారు.

**మొదటి విధానం :**



మొదటి విధానంలో వారం పేరు తెలుసుకోవడం ఎలా చూద్దాం. ఉదాహరణకు తే 26.01.2026 ది ఏ వారం అవుతుంది? వివరణ : వృత్తం పటంలో జనవరి నెల కోడ్ 4ను తేది 26కు కలుపగా 26+4=30 వస్తుంది. ఈ 30ను 7చే భాగించగా శేషం 2వస్తుంది. (భాగఫలంతో మనకు పని లేదు). ఈ శేషం 2ను వారంల పట్టికలో చూడగా 2కు ఎదురుగా సోమవారం అని ఉంది. అంటే తే 26.01.2026 ది సోమవారం అవుతుంది. ఈ సంవత్సరం మనకు గణతంత్ర దినోత్సవం సోమవారం అవుతుంది. గమనిక : నెలల కోడ్, తేదికి కలపగా వచ్చిన మొత్తం 7కంటే తక్కువగా వస్తే, భాగించ కుండా డైరెక్టుగా వారంల పట్టికలో చూస్తే సరిపోతుంది.

**రెండవ విధానం:**

రెండవ విధానంలో వారం పేరు తెలుసుకోవడం ఎలా చూద్దామా రండి ఉదాహరణకు: తే 26.01.2026 ది ఏ వారం అగును? వివరణ: మనకు కావలసిన జనవరి నెలలో దిగువగా 26 వ తేదికి అడ్డంగా ఎడమ వైపు చూస్తే సోమ అని ఉంది.(అడ్డంగా, నిలువగా రెండు ఖండించిన దగ్గర) అంటే తే 26.01.2026 ది సోమవారం అవుతుంది. ఈ సంవత్సరం మనకు గణతంత్ర దినోత్సవం సోమవారం అవుతుంది.


## అర్హుల కళ్లలో ఆనందం నింపిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** కోటబొమ్మాళి పంచాయతీ పొందర వీధికి చెందిన 40 మంది అర్హులైన లబ్ధిదారుల కళ్లలో ఆనందాన్ని నింపారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. సుమారు 50 ఏళ్లుగా భూములు సాగు చేస్తున్నప్పటికీ వారి పేర్లపై ఎలాంటి అధికారిక పత్రాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న మంత్రి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి వన్‌బీ భూమి పత్రాలను పంపిణీ చేశారు. త్వరలో వీరందరికీ పట్టాదర పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, దేశం నేతలు బోయిన రమేష్, తర్ర రామక్రిష్ణ, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, మద్ది క్రిష్ణారావు, మంగ రమణ, మెట్ట మోహనరావు, మూగి అచ్చెయ్యరెడ్డి, బొమ్మాళి శ్రీనువాస్, దేవాది సింహాద్రమ్మ, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## అనారోగ్యంతో కామ్రేడ్ కూరంగి ముఖలింగం మృతి

### పలువురు సిపిఐ పార్టీ నాయకులు పరామర్శ



**సీతంపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త** గిరిజనుల హక్కులు సాధన కోసం భూ పోరాటాలు చేసి నక్సలైట్లు బరిలో చురుకైన పాత్ర పోషిస్తూ జైలు జీవితం అనుభవించి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసిన సిపిఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా వ్యవహరించిన కామ్రేడ్ కూరంగి ముఖలింగం(85) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన సిపిఐ పార్టీ అభివృద్ధికి చేసిన కృషి, గిరిజన ఉద్యమంలో ఆయన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సిపిఐ కార్యదర్శిగా పనిచేసిన తొలి ఆదివాసీ సాయుధ గిరిజన రైతాంగ పోరాటంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. ఆయన సాధించిన భూ పోరాటాలు గుర్తు చేశారు. ఆయన మృతి బాధాకరమని మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి మన్మధరావు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బూడితీ అప్పలనాయుడు, సిపిఐ మాజీ కార్యదర్శి చాపర సుందర్‌లాల్, సనపాల నరసింహులు, కూరంగి చక్రపాణి, కురుపాం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, సిపిఐ పార్టీ శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ సభ్యులు లండ వెంకట్రావు, మన్యం జిల్లా యువజన సంఘం కార్యదర్శి కూరంగి గోపి నాయుడు, మండల కార్యదర్శి కూరంగి జగదీష్, జిల్లా సమితి సభ్యులు బిడ్డిక బంగారు పార్టీ వివిధ శాఖల కార్యదర్శులు తదితరులు ముఖలింగం పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఆలయం రహదారికి భూమి పూజ



**సంతబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త** మండలంలోని ఉమిలాడ పంచాయతీ పెద్దకొవిరిపేట గ్రామంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంకు రోడ్డు కోసం బుధవారం భూమి పూజ జరిగింది. ఈ రహదారి నిర్మాణానికి వైయస్సార్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కెల్లి జగన్నాయకులు (గోవింద్)స్వంత నిధులు సమకూర్చేందుకు ముందుకొచ్చారు. ప్రధాన రహదారి నుంచి దాదాపు 300 మీటర్ల దూరం ఉన్న ఈ రహదారి దుస్థితిని గ్రామస్తులు ఇటీవల జగన్నాయకులు దృష్టిలో పెట్టగా రహదారి కోసం తను నిధులు ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ మేరకు జగన్నాయకులు దగ్గరుండి గ్రామస్తులు వార్డు సభ్యులు కొవిరి రామారావు చేతులు మీదుగా రహదారి నిర్మాణానికి భూమి పూజ చేయించారు. ఈ కార్యక్రమంలో గణగళ్ల గురుమూర్తి, సూరాడ సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్లెమ్మలో కొత్తగా స్పౌజ్ పెన్షన్‌లు పంపిణీ



**కొత్తూరు, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :** మండలంలోని కర్లెమ్మ గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్‌లను సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్ నాయుడు లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా అర్హ లబ్ధిదారులకు త్వరితగతిన పెన్షన్ మంజూరయ్యేలా పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని ఆయన తెలిపారు. నేతాజీ నగర్ కాలనీలో నివసించిన మల్లా కేశవ ఇటీవల మృతి చెందగా, నెల రోజులు గడవకముందే ఆయన భార్య మల్లా అనురాధకు సర్పంచ్ భగవాన్‌దాస్ నాయుడు ప్రత్యేక శ్రద్ధతో కొత్త స్పౌజ్ పెన్షన్ మంజూరు చేయించారు. ఇదే తరహాలో బడిగాం గ్రామానికి చెందిన బిడ్డిక చిన్నమ్మి (భర్త దివంగత రామారావు)కి కూడా పెన్షన్ లభించింది. బుధవారం జరిగిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా ఈ ఇద్దరు లబ్ధిదారులకు సర్పంచ్ స్వయంగా పెన్షన్ నగదు అందజేశారు. కష్టసమయంలో ప్రభుత్వం, పంచాయతీ యంత్రాంగం అండగా నిలుస్తోందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ పోతల మణికంఠ, వార్డు సభ్యులు మడపాన రాజారావు, మునకాల సంతోష్ కుమార్, టొంపల రామకృష్ణ, కాదూరి వాసు, గేదెల వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో బాలికలకు రక్షణ ..మహిళా ఏఎస్ఐ ఝూన్సీ భాయ్



**వీరఘట్టం, డిసెంబరు 31 ప్రభాతవార్త** శక్తి యాప్‌తో బాలికలకు రక్షణ లభిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మహిళ ఏఎస్ఐ జి.ఝూన్సీ భాయ్ అన్నారు. బుధవారం శక్తి టీం ఆధ్వర్యంలో పాలకొండలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఇందిరానగర్‌లోని పాఠశాలతో పాటు తమ్మి నాయుడు జూనియర్ కళాశాలలో, స్కూల్‌లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్‌కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని ఆమె అన్నారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 181, సైబర్ క్రైమ్ కొరకు 1930, మాదకద్రవ్యాలు 1972 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, కానిస్టేబుల్స్ గిరి, శోభారాణి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గతి మార్చిన 2025 సంవత్సరం ..అభివృద్ధి, సంక్షేమానికి శ్రీకారం



**సంతకవిటి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్‌ల సమర్థ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి రెండింట్లోనూ వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయని, ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ సూపర్ హిట్‌గా నిలిచాయని కొల్ల అప్పలనాయుడు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లకు పైగా సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6 వేల కోట్లకు పైగా మద్దతు అందించామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.50 వేల కోట్లకు పైగా వ్యయం చేసి పేదలు, వృద్ధులకు భరోసా కల్పించామని అన్నారు. దీపం2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాదిమందికి భోజనాలు అందిస్తూ పేదల జీవితాల్లో నమ్మకం పెంచుతున్నామని చెప్పారు. విద్య, ఉద్యోగ రంగాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని అన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు గౌరవ వేతనం, గ్రాట్యుటీ అమలు చేశామని పేర్కొన్నారు. 75 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్థికాభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేస్తున్నామని, విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ భారీ పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని వివరించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పోలవరం పనులు వేగవంతం చేయడం, రైతులకు ధాన్యం కొనుగోలు సొమ్మును 24 గంటల్లో చెల్లింపులు, గ్రామీణ రోడ్లు, తాగునీటి పనులతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని కొల్ల అప్పలనాయుడు స్పష్టం చేశారు.

## పెద్దలక్ష్మీపురం పంచాయతీలో ఫించన్లు పంపిణీ



**పాతపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దలక్ష్మీపురం పంచాయతీలో బుధవారం ఎంపిడిఓ హెచ్ ఎల్ వి రమణమూర్తి మరియు సర్పంచ్ ప్రతినిధి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు కలిసి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ పనితీరుకు నెలవారి పంపిణీ చేస్తున్న పెన్షన్లే పెద్ద సోపానం అని, రాష్ట్ర అభివృద్ధికి ఎల్లవేళలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నెపు ఉమామహేశ్వరరావు కొనియాడారు.


## రూ.6 లక్షలు మున్సిపల్ షాపు అద్దె బకాయి ఉన్నా వసూలు చేయరా?

### కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో ఒక్కో షాపుకు 6లక్షల రూపాయల వరకు మున్సిపల్ షాపుల అద్దె బకాయి ఉన్నా వసూలు చేయకుండా అధికారులు ఏమి చేస్తున్నారని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ సిబ్బందిని నిలదీశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. యు కాంప్లెక్స్‌లో 4 షాపులు లక్షల రూపాయల మేర అద్దెలు బకాయి ఉండడంతో పాటు పాతబస్టాండ్‌లో అనసూయ పట్నాయక్ పేరున 6.05 లక్షల రూపాయలు అత్యధికంగా బకాయి ఉండడంపై అధికారులను నిలదీశారు. కేవలం ఆరు నెలలు మాత్రమే అద్దె డిపాజిట్ ఉంటుందని ఇంత మొత్తం బకాయిలు పడ్డా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అద్దెకు తీసుకున్నవారిపై కాకుండా వసూలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ మేనేజర్ యాదం అప్పలస్వామి, సిబ్బంది దఫాదఫాలు వసూళ్లకు వెళ్తూ నోటీసులు ఇస్తున్నామని చివరి ప్రయత్నంగా కోర్టులో దావా వేస్తున్నామని చెప్పారు. ఎప్పటి వరకు వసూలు అవుతుందని గ్యారెంటీగా ఇచ్చిన ఆస్తుల వివరాలు ఏమిటని ప్రశ్నించడంతో ఈ అంశాన్ని నెల రోజుల పాటు వాయిదా వేసి షాపు లీజుదారులకు మరో అవకాశం ఇచ్చి వసూలు చేయాలని ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి సూచించారు. హాస్పిటల్ రోడ్డు, పంజావీధిలో జనావాసాల మధ్య చికెన్, మటన్ షాపులు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని వేరే చోటుకు తరలించాలని కమిషనర్ ఎన్.రమేష్‌ను వైస్‌ఛైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి కోరారు. మున్సిపాలిటీలో 5 చేపల చెరువులు మూడేళ్ల పాటు లీజుకు ఇచ్చేందుకు ఇన్‌లాండ్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీకి అప్పగించేందుకు కౌన్సిల్ తీర్మానం చేసింది. మున్సిపాలిటీలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు పురుషోత్తపురం వద్ద కూడా ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కోరారు. బస్టాండ్ వద్ద టాయ్‌లెట్లు ఉండడంతో మరోచోట పబ్లిక్ టాయ్‌లెట్లు నిర్మించాలని కౌన్సిలర్ జగన్ కోరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నూతనంగా నిర్మిస్తుండడంతో బస్టాండ్‌లో ఉన్న టాయ్‌లెట్లు స్థానంలో అధునాతన సౌకర్యాలతో టాయ్‌లెట్లు నిర్మాణం చేపడుతున్నట్లు కమిషనర్ ఎన్.రమేష్ వివరించారు. స్వచ్ఛాంధ్ర ప్రచారానికి రూ.69వేల జనరల్ ఫండ్ నిధులు ఖర్చు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రెండు వాహనాలకు గాను 1.38 లక్షల రూపాయలు జనరల్ ఫండ్ నిధులు వినియోగించాలని కౌన్సిల్ కోరింది.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కూన



**ఆమదాలవలస, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)** పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం నెల్లిపర్తిలో బుధవారం అర్హులైన లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. భర్తకు పెన్షన్ వస్తూ ఆ భర్త మరణిస్తే అటువంటి పింఛన్ భార్యకు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పెన్షన్లు పంపిణీ జరగకపోవడంతో అర్హులైన చాలామంది లబ్ధిదారులు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంపుదల చేసి, ఇంటి వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రంపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్డు, బిటి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తూ ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, సనపల డిల్లేశ్వరరావు, శెట్టి పద్మ, శెట్టి నర్సింగరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎచ్చెర్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, డిసెంబర్ 31 ప్రభాతవార్త** ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు నియోజవర్గ ప్రజలకు, రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ఉద్యోగులకు, కార్మికులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. 2026 సంవత్సరమంతా శుభం కలగాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# శ్రీకాకుళం వార్త



## ముందు రోజు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారుల్లో ఆనందం..మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని



**ఆమదాలవలస, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)** కొత్త పింఛన్ల మంజూరుతో లబ్ధిదారులకు ఆనందం కలుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీలో 13వ వార్డులో పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతినెల లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందించడంతో వారి ఇళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, అర్హులైన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి హామీల అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేణు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 3న అభ్యుదయం సైకిల్‌యాత్ర ఇచ్ఛాపురంలో ముగింపు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం పట్ల, రవాణా పట్ల జరిగే అనర్థాలు వివరిస్తూ చేపడుతున్న సైకిల్‌యాత్ర జనవరి 3 శనివారం ఇచ్ఛాపురంలో ముగుస్తున్నట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఆయన విలేకర్ల సమావేశంలో మట్లాడుతూ విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆధ్వర్యంలో నవంబర్ 12న పాయకరావుపేటలో ప్రారంభించిన సైకిల్‌యాత్ర 25 మందితో 1300 కిలోమీటర్ల పాటు ఆరు జిల్లాల్లో నిర్వహించి 3న ఇచ్ఛాపురంలో ముగుస్తుందని చెప్పారు. పోలీస్‌స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన పైలాన్‌ను రాష్ట్ర హోంమంత్రి వంగలపుడి అనిత ప్రారంభిస్తారని, స్కూల్, కాలేజీ విద్యార్థులు యువతతో పోలీస్ స్టేషన్ నుంచి దాసన్నపేట వరకు సైకిల్‌యాత్ర ఉంటుందని చెప్పారు. అనంతరం సురంగిరాజా మైదానంలో మధ్యాహ్నం 1గంటకు సుమారు 10వేల మందితో అవగాహన సమావేశం ఉంటుందని తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సైకిల్‌యాత్ర కొనసాగుతుందని తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు..ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్



**కవిటి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):** రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం రామయ్యపుట్టుగలోని తన క్యాంప్ కార్యాలయం వద్ద కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లు, సీకేడీ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఆయన అన్నారు. అలాగే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను శతశాతం అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, నాయకులు బెందాళం తిరుమలరావు, ఎంపీడీవో ఎల్.త్రినాథ్, ఏవో శ్రీనివాస్ రెడ్డి తదితరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరకే విక్రయించాలి..వ్యవసాయాధికారి విజయభాస్కర్



**రణస్థలం, డిసెంబర్ 31 ప్రభాతవార్త** ప్రభుత్వం నిర్దేశించిన ధరలను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి డి.విజయభాస్కర్ సూచించారు. మండల కేంద్రం జేఆర్ పురంలో మహాలక్ష్మి ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల దుకాణానికి సంబంధించి స్టాక్ రిజిస్టర్, ధరల పట్టిక వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రైతులకు ఎరువులను విక్రయించాలని, ఆదేశాలను బేఖాతరు చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎప్పటికప్పుడు ఎరువులు రిజిస్టర్‌ని అప్డేట్ చేసుకోవాలని, ధరల పట్టికను షాప్ ముందు ఉంచి రోజూ అప్డేట్ చేయాల్సిందిగా ఆయన దుకాణదారునికి ఆదేశించారు. మండలంలో యూరియా నిల్వ కొరత లేదన్న విషయాన్ని రైతులంతా గమనించాలని ఆయన కోరారు. ఏఇఓ రాజశేఖర్ ఉన్నారు.

## వంశధార రిజర్వాయర్ పూర్తికి సీపీఎం డిమాండ్



**కొత్తూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం వంశధార రిజర్వాయర్‌ను వెంటనే పూర్తిచేయాలని సీపీయం పార్టీ కోరింది. జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు పూర్తి చేయకుంటే పోరాటం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వారు బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, వంశధార రిజర్వాయర్‌కు నీరు రావాలంటే నేరడీ బ్యారేజ్ నిర్మాణం పూర్తి చేయాలి లేదా తక్షణం లిఫ్టుల ద్వారా నీటిని రిజర్వాయర్‌లోకి నింపి రెండు పంటలకు నీరు అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. రిజర్వాయర్ పూర్తి చేయడం ద్వారా జిల్లాలో సుమారు 2.5 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం లభించి, సంవత్సరానికి సుమారు రూ.2000 కోట్ల ఆదాయం సాధ్యమవుతుందన్నారు. ఇదివలన రైతుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రాంతంలో అనుబంధ పరిశ్రమలు ఏర్పడి కూలీలకు ఉపాధి దొరుకుతుందన్నారు. జిల్లా వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యమే కారణమని వారు మండిపడ్డారు. శ్రీకాకుళం అభివృద్ధి కార్పొరేట్ కంపెనీలకు భూములు ఇవ్వడం వల్ల కాదు, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడం ద్వారానే సాధ్యమని గోవిందరావు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని, బడ్జెట్‌లో వంశధార ప్రాజెక్టుకు పూర్తి స్థాయి నిధులు కేటాయించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. గొట్టా బ్యారేజ్ నిర్మాణం జరిగి 50 సంవత్సరాలు దాటడంతో అది శిథిలావస్థకు చేరిందని, దీని ఆధునీకరణకు కనీసం రూ.1500 కోట్లు కేటాయించాలన్నారు. వంశధార రిజర్వాయర్ 21 గ్రామాల ప్రజల త్యాగాలతో నిర్మించబడిందని, కానీ నీరు రాకపోవడం వల్ల అది పెద్ద చెరువుగా నిరుపయోగంగా మారిందని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులను ఆదుకోవాలని, జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలని, వంశధార జలాలను చివరి ఎకరం వరకు అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వై.అప్పన్న, ప్రజా సంఘాల నాయకులు రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం

### రాజకీయ కక్షతో వైకాపా పింఛన్లు తొలగించిన వారికి అండగా నిలిచిన ప్రభుత్వం



**కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** నందిగామ మండలం దీనబంధపురంలో గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాజకీయ కక్షతో 9 మంది అర్హులైన లబ్ధిదారుల పింఛన్లు తొలగించబడ్డాయి. ఈ అన్యాయంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం వారికి సంపూర్ణ న్యాయం చేసింది. పింఛన్లు తొలగించిన తేదీ నుంచి ఇప్పటివరకు చెల్లించాల్సిన మొత్తం బకాయిని పూర్తిగా విడుదల చేస్తూ, రూ.18 లక్షల రూపాయలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, అర్హుల హక్కులను కాపాడటంలో ఎప్పటికీ వెనుకాడదని ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైన సందేశం ఇచ్చింది. కూటమి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి వర్యులు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్త్ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

గరివిడి డిసెంబర్,31 ప్రభాతవార్త



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసి శత శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు గరివిడి మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.మురళీకృష్ణ దిశా నిర్దేశం చేశారు. గరివిడి ఉన్నత పాఠశాల ను ఆయన బుధవారం సందర్శించారు. పదవ తరగతి వంద రోజుల ప్రణాళికకు సంబంధించిన ప్రగతిపై ఆయన సమీక్షి ంచారు. ప్రతీ వారం నిర్వహించే టెస్ట్‌లలో విద్యార్థుల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, పాఠశాల ప్రదానోపాధ్యాయిని ఎం.నిర్మల, ఉపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికే తొలి ప్రాధాన్యత

బొబ్బిలి డిసెంబర్ 31 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికే తొలి ప్రాధాన్యత ఇస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీఎస్ కే రంగారావు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖలో డేటా సెంటర్ భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం విశాఖలో అనేక ఐటీ కంపెనీలు తెచ్చి గ్లోబల్ సిటీగా తయారు చేయడానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం చూస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వ లక్ష్యం చేస్తుందని అన్నారు. బొబ్బిలిలో అనేక సంక్షేమ పథకాలు అందజే స్తున్నమని రోడ్లు ఐదు సంవత్సరాలు పూర్తిగా గత ప్రభుత్వం విస్మరించి ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం మరమ్మత్తులు చేయించడంతో వాటికి కొంతమంది వ్యక్తులు హేళన చేస్తూ తమ సొంత పత్రికల్లో రాయడం చూస్తే వారికి అసూయతో అలా రాస్తున్నారని అన్నారు. పారాది బ్రిడ్జి ఏప్రిల్ నాటికి పక్కాగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. చైర్మన్ ఆర్ శరత్ బాబు ఇతర కౌన్సిలర్లు పట్టణ పార్టీ చైర్మన్ శ్రీనివాసరావు. ఆకిలి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు ప్రశంస పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, డిసెంబర్ 31, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శృంగవరపుకోట నియోజకవర్గంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యూనిట్, బూత్ ఇంచార్జ్‌లకు ..టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ పంపించిన ప్రశంస పత్రాలను లక్కవరపుకోటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే లలిత కుమారి తన చేతుల మీదుగా బుధవారం అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్న దానికి నిదర్శనమిదేనని గుర్తు చేస్తూ.తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి యువకుడికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని... నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులందరూ విస్తృతంగా మై టీడీపీ యాప్ వినియోగించాలని సూచించారు. రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్లు నానిగిరి రమణాజీ, గనివాడ బంగారు నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి గండి శ్రీరామ్ మూర్తి,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, అనకాపల్లి చెల్లయ్య,క్లస్టర్ ఇంచార్జ్ పెదగాడ రాజు,బొట్ట రమణ, హరి గోపాల్, గేదల అప్పలరాజు,ఈశ్వరరావు, మోపాద చిన్నకృష్ణ, కారం అప్పారావు, శివ, మాజీ ఎంపిటిసి ఆడారి రమేష్,కర్రి ఈశ్వరరావు,మోపాద కోటి బాబు, పవన్ కుమార్ మరియు కూటమి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్వాసితుల పోరాటం అమోఘం.

### 200రోజులకు చేరుకున్న నిరాహారదీక్షలు..రైతులకు అనుకూలంగా కోర్టు తీర్పు.. ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన వంద మంది రైతులు..అదే బాటలో మిగిలిన రైతులు..

శృంగవరపుకోట,డిసెంబర్31,ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న జిందాల్ నిర్వాసితుల పోరాటం అమోఘ మనే చెప్పాలి. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 200రోజులుగా రైతులు పోరాటం సాగిస్తునే ఉండడం విశేషం. 2006లో అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని రైతుల నుంచి జిందాల్ యాజమాన్యం పెద్ద ఎత్తున భూములు తీసుకున్నారు.ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు చేయలేదు జిందాల్ యాజమాన్యం పట్టించుకోలేదు,రైతుల పట్ల ప్రభుత్వం దయచూపలేదు.రైతుల సమస్యలు పరిష్కారం కాలేదు.అయినా రైతులు అలుపెరుగని పోరాటం చేస్తుండడం మరో గొప్పతనం. ఇటు ప్రభుత్వం అటు జిందాల్ యాజమాన్యం ఒక్కటై పోయారని అందువలన మాసమస్యలు పరిష్కారించడం లేదని రైతుల నుంచి పెద్ద ఆరోపణలు వినవస్తున్నాయి. రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలే గానీ ఒక జిందాల్ కార్పొరేట్ సంస్థకు వత్తాసు పలకడం పట్ల రైతులు మరోపక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల రైతులకు అనుకూలంగా తీర్పు రావడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించేవరకు ఎన్ని రోజులైనా పోరాటం సాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.పోరాటం ప్రారంభం నుంచి మాకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు ఎంతో రుణపడి ఉన్నామని ఆయనకు ముక్కోటి ధన్యవాదాలు తెలుపుతున్నామని రైతులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలి

### పశువైద్య కళాశాల క్రీడా దినోత్సవ వేడుకల్లో డీఎస్పీ సూరాడ రాఘువులు

గరివిడి డిసెంబర్,31 ప్రభాతవార్త



విద్యార్థులు విద్య తోపాటు క్రీడల్లోను రాణించాలని చీపురుపల్లి డీఎస్పీ సూరాడ రాఘువులు అన్నారు. ఆటలు ఆరోగ్యానికి మూలమన్నారు. విద్యార్థులు తమ శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి విధిగా ఆటలు ఆడాలని ఆయన ఉద్బోధించారు. గరివిడి పశువైద్య కళాశాల లో వార్షిక క్రీడాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన క్రీడల ప్రాధాన్యత ను వివరించారు. క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ఆహూతులను ఆకట్టుకుంది.క్రీడా జ్యోతి వెలిగించి ఆటల పోటీలు ప్రారంభించారు. ఓ ఎస్ ఏ డాక్టర్ అంబేద్కర్, చీపురుపల్లి సి ఐ శంకర రావు,శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి బలిజేపల్లి రవి, డాక్టర్ జ్యోతి శ్రీ,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆటల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

రామభద్రపురం, డిసెంబర్,31 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు రామభద్రపురం మండల తెదేపా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ మహిళకు గ్యాస్ కనెక్షన్లు తల్లికి వందనం ఆటో డ్రైవర్లకు చేనేత కార్మికులకు మత్స్యకారులకు అనేక రాయితీలను ప్రభుత్వం కల్పించిందని రామకృష్ణ అన్నారు అంతే కాకుండా గ్రామాల్లో సిసి రోడ్లు తారు రోడ్లు కాలువలు నిర్మాణానికి కోట్లాది రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు నిరుపేదలకు పక్కా గృహాలు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం అందిస్తుందని ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని రామకృష్ణ ప్రజలను కోరారు మంత్రి లోకేష్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అని ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థులకు మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు విలేకరి సమావేశంలో మండల తెదేపా నాయకులు రవా ఈశ్వరరావు కటిక శ్రీనివాసరావు పూడి రామనాయుడు పి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## నిరుపేదలందరికీ పింఛన్లు పంపిణీ చేసిన చింత

రామభద్రపురం, డిసెంబర్,31 ప్రభాతవార్త

నిరుపేదలందరికీ కూటమి ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు రామభద్రపురం మేజర్ పంచాయితీలో బుధవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు ప్రభుత్వ అందించడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని వృద్ధులు వికలాంగులు వితంతువులు అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసి ఆదుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు రవా ఈశ్వరరావు కటికి శ్రీనివాసరావు ఎం కృష్ణమూర్తి దాసరి కృష్ణ పూడి రామనాయుడు మజ్జి రమేష్ చింతల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 11 తులాల బంగారం 16 గ్రాముల వెండి పట్టివేత

బొబ్బిలి డిసెంబర్ 31 ప్రభాతవార్త



అక్టోబర్ 20 నా వెలమ వారి వీధిలో బి రామకృష్ణ ఉపాధ్యాయు ఇంటిలో దొంగతనం జరిగింది వెంటనే బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ కె సతీష్ కుమార్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కేసును చేదించి దొంగ సొత్తును పూర్తిస్థాయిలో రా పెట్టారు. 10.11 తులాల బంగారము. 16 గ్రాముల వెండి రికవరీ చేశామని డిఎస్పి భవ్య రెడ్డి తెలియజేశారు చెందిన బైక్ దొంగలే తాళాలు వేసిన ఇంటిని చూసి ముగ్గురు వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడ్డారు భూసర లక్షణరావు .చిన్న పట్టుకున్నామని ముద్దాడ నరసింహారావు ఈ దొంగతనానికి పాల్పడ్డారన్నారు ఏ వన్ పట్టుకొని త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు ప్రతి అపార్ట్మెంట్ కి సీసీటీవీ వేలు అమర్చుకోవాలని లేనిపక్షంలో ఇలాంటి సంఘటనలో చోటు చేసుకునే వెంటనే వారిని ట్రేస్ అవుట్ చేయడం కష్టంగా ఉందని అన్నారు అదనంగా మరొకటి సీసీటీవీ పెట్టుకోవడం మంచిద న్నారు హెల్మెట్ లేని వాహన ప్రయాణం చేయడం నిశ్శబ్దమన్నారు ఈరోజు 11 తర్వాత బయటనే ఎవరో కూడా వాహనాలు స్పీడ్ గా తీసుకెళ్తూ పట్టుపడితే జైలుకు పంపిస్తామన్నారు ట్రిపుల్ రైడింగ్ ఓవర్ స్పీడ్ రైడింగ్ చేయరాదని అన్నారు చిన్నపిల్లలకి వాహనాలు ఇవ్వకూడదన్నారు ప్రతి ఒక్కల దగ్గర వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు లేనిపక్షంలో ఎస్పీ దీనిపై సీరియస్ గా తీసుకోమని ఆదేశించారన్నారు ఈ కార్యక్రమంలో సిఐ కె సతీష్ కుమార్ ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మోహంతీస్ స్కూల్లో ఘనంగా వేడుకలు.. పాల్గొన్న మాజీ ఎంపీపీ..



శృంగవరపుకోట,డిసెంబర్31,ప్రభాతవార్త

ఎస్.కోట మోహంతీస్ స్కూల్లో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రంగోలీ పోటీలు నిర్వహించారు. ఈపోటీలను ఎస్.కోట మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. అనంతరం రంగోలీ పోటీల్లో పాల్గొన్న విజేతలైన పలువురు విద్యార్థుల తల్లి తండ్రులకు రెడ్డి వెంకన్న చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ ఎంపీపీ కేక్ కట్ చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మోహంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా మండల సర్వసభ్య సమావేశం

బలిజిపేట,డిసెంబర్31,ప్రభాతవార్త



మండలంలో ఎంపీడీవో శ్రీవానీ మరియు గుడివాడ నాగమణి ఎంపీపీ ఆధ్వర్యంలో బుధవారము మండల సర్వ సభ్య సమావేశం జరిగినది ముందుగా తాసిల్దార్ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ మండలంలో ఆరు గ్రామాలలో భూమి రి సర్వే జరిగిందని వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు త్వరలో అందజేస్తామని, రికార్డుల్లో పేర్లు ఉన్న వారికే రీ సర్వే చేయబడినని ఎటువంటి ఆధారం లేకుండా రీ సర్వే చేయబడుదని తెలిపారు వ్యవసాయ అధికారి శివ గణేష్ మాట్లాడుతూ మండలము లో 50 శాతం ధాన్యము కొనుగోలు జరిగిందని మిగిలిన ధాన్యమును త్వరలో కొనుగోలు చేస్తామని మరియు రైతులకు యూరియా కొరత లేకుండా పంపిణీ చేశామని డ్రోన్ ద్వారా రవి పంటకు స్ప్రే చేస్తామని ఒక ఎకరాకు 400 రూపాయల ఖర్చు అవుతుందని రైతులు దీనిని ఉపయోగించు కోవాలని నారాయణపురంలో గ్రామస్తులకు గౌరీపురం గ్రామ రెవెన్యూలో భూములు ఉన్నందున వారికి ఎరువులు ఇప్పించవలసిందిగా ఎంపీటీసీ రాజమోహన్ కోరారు. వైస్ ఎంపీపీ వెలితి సాయిరాం జడ్పిటిసి సభ్యులు అలజింకి రవికుమార్ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

పార్వతీపురం, డిసెంబర్31, ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశానుసారం 31న నర్సిపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటరమణ, ఏఎంసీ చైర్పర్సన్ గొట్టాపు గౌరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం జనవరి ఫస్ట్ సెలవు దినం కావడంతో ముందు రోజే పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశానుసారం చేపట్టినట్లు తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్నవారు అలాగే వితంతువులు, దివ్యాం గులు వేరొకరిపై ఆధారపడకుండా ఉండి జీవించేందుకు ఈ పెన్షన్ డబ్బులు వారికి ఉపయోగపతాయని అన్నారు. సచివాలయం సిబ్బంది, జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పనితీరుపై జనసేన అభినందన

బొబ్బిలి డిసెంబర్ 31 ప్రభాతవార్త



బొబ్బిలి ఎమ్మెల్యే పనితీరు పై జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అప్పలస్వామి అభినందన తెలియజేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో జనసేన కొన్ని స్థానాలు పోటీ చేస్తుందని ఆయన తెలియజేశారు మున్సిపల్ పరిధిలో అన్ని కేంద్రాలకి ఇన్చార్జి నియమించమని ఇకనుంచి వారు వారి వార్డులు కలిగి ప్రజల సమస్యలపై స్పందించాలని అన్నారు రేపు ఎమ్మెల్యే పుట్టినరోజు 9 గంటల నుంచి 11 మధ్యలో అందరూ ఒకేసారి వెళ్లి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేద్దామని అన్నారు.

## దురబిలిలో న్యాయ అవగాహన సదస్సు



కురుపాం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

న్యాయపరమైన సమస్యలు ఉంటే తమకు తెలియజేస్తే వెంటనే కోర్టు వారికి దృష్టిలోకి తీసుకువెళ్ళి న్యాయం జరిగే విధంగా చేస్తామని లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు గొటారి వెంకట్రావు, అందవరపు కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కురుపాం మండలం దురిబిలి గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు బుధవారం జరిగింది. బాల్య వివాహాలు జరిపితే చట్టరీత్య నేరమని తెలియజేసారు. యువతికి 18 సంవత్సరాల, యువకులకు 21 సంవత్సరాల దాటిన తరువాతనే వివాహాలు జరపాలని వివరించారు. అలాగే పలు విషయాలపై న్యాయ అవగాహన కల్పించడం జరిగింది. న్యాయపరమైన విషయాలు మాకు తెలియజేస్తే మేము వెంటనే కోర్ట్ వారి దృష్టిలో పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు జి. వెంకటరావు, పారా లీగల్ వాలంటర్ అందవరపు కోటేశ్వరరావు, మండల లీగల్ సర్వీస్ ఉద్యగి పాలకొల్లు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పువ్వుల పత్తి, గ్రామపెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒడిస్సా సరిహద్దులలో నాటు సారా స్థావరాలపై దాడులు

కురుపాం,డిసెంబర్31 ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఒడిస్సా ఎక్సైజ్ పోలీసులతో సంయువిక్త దాడులు నిర్వహించినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు బుధవ్నార నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశములు మేరకు ఇనోర్స్మెంట్ ఎఎస్ఐ బి. జీవన్ కిషోర్ ఆంధ్రా ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన కెరడ, వలవ గ్రామాలలో ఒడిస్సా ఎక్సైజ్ శాఖతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించినట్లు తెలిపారు.నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 5,400 లీటర్ల పులిసిన బెల్లపు ఊట, రవాణా కు సిద్ధంగా ఉన్న 180 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో విజయనగరం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గంగాధర్, రాజాం, చీపురుపల్లి, పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ఐ రాజేశ్వరి, కురుపాం ఎస్ఐ జె.రాజశేఖర్ పాల్గొన్నారు.నాటు సారా పై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని , ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ రవాణా అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ సీఐ తెలిపారు.


## బోనస్ సొమ్ము నుంచి అనధికార విరుపుదలపై చర్యలు తీసుకోవాలి

నెల్లిమర్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త



నెల్లిమర్ల జ్యూట్ మిల్లులో కార్మికుల అనుమతి లేకుండా యూనియన్ ఫండ్ పేరిట బోనస్ సొమ్ము నుంచి 200 రూపాయల వంతున యాజమాన్యం విరుపుదల చేయడంపై తక్షణమే చర్యలు చేపట్టాలని మిల్లు కార్మిక సంఘం అధ్యక్షుడు నామాల తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులు వద్దన్నా వారి అనుమతులు లేకుండా విరుపుదలు చేయడం దారుణమని తిరుపతిరావు, అప్పలనాయుడు ఆరోపించారు. క్రిస్మస్‌కు ముందు కొంతమంది కార్మికుల బోనస్ నుంచి సొమ్ము విరుపుదాల జరిగిందని, మళ్లీ సంక్రాంతి ముందు మిగిలిన కార్మికుల వద్ద నుంచి ఎరుపుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నదని వారు ఆరోపించారు. సంఘం గౌరవ అధ్యక్షుడు కాళ్ల అప్పలసూరి ప్రతినిధులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో రైతులకు మేలు




గజపతినగరం, డిసెంబర్ 31 (ప్రభాతవార్త)

నానో యూరియా, డిఏపిలతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నిర్మల జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని కాలంరాజుపేట గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ, మొక్క జొన్న పంటలో ఎరువులు, చీడపీడల యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు చేశారు. మొక్క జొన్నలో యూరియా, డిఎపి చల్లే స్థానంలో నానో యూరియా, నానో డిఏపి పిచికారీ చేసుకోవడం వల్ల పంటకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. అలాగే నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని, రైతుకు ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని అన్నారు. వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త గోవిందమ్మ, వినయ్, విఏఏలు,పాల్గొన్నారు.

## ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు : మాజీ డిసీఎం

సాలూరు డిశంబర్ 31 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరశుభాకాంక్షలు మాజీ డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర తెలియజే సారు.బుధవారం ఆయన కార్యలయంలో మాట్లాడుతు కొత్త ఏడాదిలో నియోజకవర్గ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు. అలాగే జనవరి 1 తేదీన మాజీ ఉప ముఖ్యమంత్రి ఉదయం 8 నుండి 11గంటల వరకు నియోజకవర్గ ప్రజలందరికీ అందులో అందుబాటులో ఉంటారని మాజీ డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బందితెలియజేశారు.

## బాలల ఆరోగ్య భవిష్యత్తే ధ్యేయంగా డిఈఐసి సేవలు : ఆర్.బి.ఎస్.కె పిఓ డా.జగన్ మోహన్

పార్వతీపురం,డిసెంబర్31,ప్రభాతవార్త



చిన్నారులకు ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించినప్పుడే భవిష్యత్ బలంగా ఉంటుందని రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమ జిల్లా అధికారి డా,టి.జగన్ మోహన రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ సేవలపై సిబ్బందితో సమీక్షి ంచారు. ఈ సంవత్స రంలో ఇప్పటివరకు డిఈఐసిలో చిన్నారులకు అందజేసిన సేవల వివరాలు, నిర్వ హణ ప్రక్రియ, పురోగతి, ఇంకా మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై విశ్లేషించారు. ఓపి ద్వారా 3209 మంది పిల్లలకు తనిఖీలు, పర్యవేక్షణ నిర్వహించడం జరిగిందనీ, పెదవి చీలిక, వంకర పాదాలు, గుండె(సిహెచ్.డి), కంటి సంబంధిత సమస్యలతో గుర్తించన 34 మందికి అనుసంధాన ఆసుపత్రుల ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు చేపట్టడం జరిగిందన్నారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు డా. సౌజన్య, సైకాలజిస్ట్ కృష్ణవేణి, ఆప్తోమెటిస్ట్ స్వాతి, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ స్రవంతి, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్, ఆర్.కెఎస్.కె కౌన్సిలర్ ,సోషల్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి



బొండపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి డి.మల్లికార్జునరావు కోరారు. మండలంలోని అంబటి వలస మధుర అయ్యన్నగ్రహారం గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. అనంతరం ఆయన అంబటి వలస సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం లో రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. సచివాలయానికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము,పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ద్వారా యూరియా పంపిణీ

కురుపాం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కురుపాం పిఎసిఎస్ పరిధిలో పిఎసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్ కుమార్ బుధవారం యూరియా పంపిణీ చేశారు.ఈ రబీ సీజన్లో 50 టన్నులు యూరియా రైతులకు అందించినట్లు తెలిపారు. అలాగే ఈ సీజన్లో పిఎసిఎస్ ద్వారా ఇంతవరకు. 1000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందిని, ఇంకా చాలా వరకు కొనుగోలు చేయవలసి ఉందిన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొలిశెట్టి కొండయ్య పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగుతో అధిక దిగుబడులు



బండపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త

మొక్కజొన్న సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కే భారతి అన్నారు. మండలం లోనిదేవుపల్లి గ్రామంలో బుధవారం మొక్కజొన్న సాగుపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగులో కలుపు నివారణ ముఖ్యమన్నారు. నానో యూరియా నానో డీఏపీ వాడటం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త కే తేజేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, డిసెంబర్31, ప్రభాతవార్త



చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని వీరభద్రపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే లబ్దిదారులకు బుధవారం ఉదయం పంపిణీ చేసారు. అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని అన్నారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని అన్నారు. చంద్ర బాబు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని అన్నారు. సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడే వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. టిడిపి బోని చంటి, గొట్టాపు వెంకటనాయుడు,కార్యకర్తలు పాల్గొన్నారు

## చెత్త నిర్మూలనపై జనవరి 5న ప్రత్యేక గ్రామసభలు

గరివిడి డిసెంబర్,31 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు చెత్త లేని గ్రామాలు తీర్చిదిద్దేదుకుగాను జనవరి 5 న మండలం లోని 30 పంచాయతీ ల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు గరివిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వి.బి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ముప్పై పంచాయతీల్లో గ్రామ సభలు ఆయా పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు, రచ్చబండ వేదికలు గా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ సభలు విజయవంతం చేయాలని పంచాయతీ సర్పంచ్, ప్రాదేశిక సభ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులకు ఆయన కోరారు.

## సుపరిపాలన తొలి అడుగు ప్రశంస పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం/కొమరాడ,డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కురుపాం నియోజకవర్గంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యూనిట్, బూత్ ఇంచార్జ్‌లకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి మంత్రి నారా లోకేష్ పంపించిన ప్రశంస పత్రాలను గుమ్మలక్షిపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జగదీశ్వరి తన చేతుల మీదుగా బుధవారం అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్న దానికి నిదర్శనమిదేనని గుర్తు చేస్తూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులందరూ విస్తృతంగా మై టీడీపీ యాప్ వినియోగించాలని సూచించారు కొమరాడ, జియ్యమ్మవలస, కురుపాం, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం మండలపార్టీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం కేసు నమోదు:ఎస్సై సుదర్శన్

వేపాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త:



వేపాడ మండలం రామస్వామి పేట గ్రామానికి చెందిన పత్రి రామయ్యమ్మ 70 సంవత్సరాల వృద్ధురాలు అదృశ్యమైనట్టు కుమారుడు ఎర్రి నాయుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వల్లంపూడి ఎస్సై ఎస్ సుదర్శన్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామయ్యమ్మ గత కొద్ది కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 24న తన ఇంటి దగ్గర నుండి బయలుదేరి ఎల్.కోట మండలం కిత్తన్నపేట గ్రామంలో తన అన్నయ్య ఇంటికి వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయింద న్నారు. మరుసటి రోజు విశాఖలోని గోపాలపట్నం రైల్వే స్టేషన్ దగ్గర్లో కనిపించిందని పరిచయస్తుల ద్వారా తెలుసుకున్నారని ఆ మేరకు కుటుంబ సభ్యులు అంతా కలిసి ఆమె ఆచూకీ కోసం గోపాలపట్నం పరిసర ప్రాంతాలలో వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో బుధవారం వల్లంపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. వృద్ధురాలు ఆచూకీ ఎవరికి తెలిసినా వల్లంపూడి పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు.

## హై వోల్టేజ్..కాలిపోయిన టీవీ, ఫ్రిడ్జ్ పలు ఎలక్ట్రికల్ సామాగ్రి.. లక్షల్లో నష్టం

గజపతినగరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

స్థానిక పురిటిపెంట న్యూకాలనీలో గల బాలాజీనగర్‌లో బుధవారం విద్యుత్ సరఫరాలో ఏర్పడిన హై వోల్టేజ్ కారణంగా సుమారు 10 గృహాల్లో టీవీలు, వాషింగ్ మిషన్లు,ఫ్రిడ్జ్ ఇన్వెర్టర్లు పలు ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోయాయి. ఉదయం 8గంటల ప్రాంతంలో కరెంటు పోయి, ఆ తరువాత కరెంటు వచ్చిన వెంటనే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు బాలాజీ నగర్ కాలనీ వాసులు విలేకరులకు తెలిపారు. జవ్వాది లక్ష్మణరావు ఇంట్లోలోని టీవీ యూనిట్ వద్ద పొగలు రావడంతో వెంటనే కరెంట్ ఆపివేశారు. ఇలా ఈశ్వరమ్మ ఇంట్లో వాషింగ్ మిషన్, ఇన్వెర్టర్, జే.నారాయణరావు ఇంట్లో మోటారు, ఉదయ భాస్కర్, ఎం.రమేష్ గృహాల్లో పలు ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోయినట్లు తెలిపారు. ఈ ప్రమాద ఘటన ఒకరి తర్వాత ఒకరు తెలుసుకొని లబోదిబోమన్నారు.ఇళ్లలో నుంచి బయటికి వచ్చి ఆవేదన చెందారు. విద్యుత్ శాఖ అధికారులకు జరిగిన నష్టాన్ని ఫోన్ ద్వారా తెలిపారు. లైన్ ఇన్స్పెక్టర్ వచ్చి విద్యుత్ సరఫరాలో ఏర్పడిన లోపాలను సరి చేశారు. అయితే, అనేక పర్యాయాలు తమ కాలనీలో ఏర్పడుతున్న విద్యుత్ లోపాలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని, అందువల్లనే ఈ సమస్య తలెత్తి తాము తీవ్రంగా నష్టపోయామని కాలనీవాసులు వాపోయారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



01-01-2026 న ఉ॥10గం॥లకు
SMB చర్చిలో జరగబోయే
నూతన సంవత్సర వేడుకులకు
ఇదే మా ఆహ్వానం
ఆచార్య రెవ. డా॥ వై.ప్రభాకర్
పాస్టర్, SMB చర్చ్,విజయనగరం
సంఘమిత్ర డా॥ ఆర్.ఎస్.జాన్
సెక్రటరీ, సెల్: 9490066050
సిమ్స్ ప్లాటినమ్‌చర్చ్ యం.జి.రోడ్, విజయనగరం



## 2025లో చంద్రబాబు మార్క్ పాలన

**- తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ని గత అయిదేళ్ళ అస్తవ్యస్థత పాలన నుంచి బయటకు తీసి అభివృద్ధి-సంక్షేమ సమతుల్యతతో ముందుకు నడిపిస్తున్న ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే చెందుతుందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ తెలిపారు. 2025లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష ఆదరణ పొందాయి. తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు నేరుగా అందించడం ద్వారా విద్యారంగానికి బలమైన భరోసా కల్పించారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు జరగగా, ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఎక్కడైనా పింఛన్ పొందే వెసులుబాటు కల్పించారు.రైతుల సంక్షేమానికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేశారు. దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్లతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ల కోసం రూ.50,000 కోట్లకు పైగా వ్యయం చేయగా ఏడాదిలోనే రూ.33,000 కోట్లు పంపిణీ చేసారు, మత్స్యకార భరోసా పథకం ద్వారా ఏడాదికి1.25 లక్షల మంది మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించారు.నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం అందించడంతో పాటు, 204 అన్నా క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల భోజనాలు అందించారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఎస్సీ వర్గీకరణను వివాదాలకు తావివ్వకుండా అమలు చేసి, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు కేటాయించారు.పాస్టర్లు, ఇమామ్‌లు, మోజన్లు, పురోహితులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనాలు పెంచారు. జూనియర్ లాయర్లకు గౌరవ వేతనం అందించడంతో పాటు మహిళలకు లక్ష కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేపట్టగా, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి చేసి స్టైఫండ్ పెంపు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రంగా మార్చే దిశగా ఇది బలమైన పునాది" అని స్పష్టం చేశారు.

## ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే సమస్యలు పరిష్కారం

**ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు, కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మంనాయుడు**



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఇంకెంతకాలం వెనుకబాటుగా ఉండాలి? ఎంతకాలము వలసలు పోవాలి? ఈ పాలకులు ఎంతసేపు తన సొంత అజెండా కోసం పనిచేస్తుందే తప్ప ఈ రాష్ట్ర ప్రజల కోసం ఎంతమాత్రమూ కాదని రుజువు చేసుకుంటున్నారని ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు, కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మంనాయుడు ఆరోపించారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మనకు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు దాటిన ఇప్పటికీ కూడా అనేక గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని వివరించారు. ఈ కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఇంటి స్థలం కానీ ఒక ఇల్లు కానీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అధికారం రాకముందు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం పట్టణాల్లో రెండు సెంట్లు స్థలము ఇస్తామన్నది కానీ ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టు కోలేదన్నారు. దాంతో గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, ఇండ్లు లేక ఒకే ఇంట్లో రెండేసి కుటుంబాలు కాపురాలు చేస్తున్నాయి అలాగే పట్టణాల్లో పేదలకు ఇల్లు ఇల్లు స్థలాలు ఇవ్వకపోవడంతో బాగా మురికివాడలు పెరిగిపోతున్నాయన్నారు. వీరు దుర్భర జీవితము గడుపుచున్నారన్నారు. ఈ ప్రభుత్వం వీరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఎటువంటి సహాయ సహకారాలు అందించటం లేదన్నారు. పట్టణాల్లో మురుకువాడలగా మారుతున్నాయన్నారు. ఈ నాయకులు వందల ఎకరాలు.. ఎకరా 99 పైసలకే దోచేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రంగా అవతరిస్తేనే.. అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్ర సాధనకు మనమందరం చిత్తశుద్ధితో పనిచేయాలని, అప్పుడే మన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాంబార్ కి తిరుపతిరావు, తమ్మిరెడ్డి కృష్ణ, రవికుమార్, కూరిమినాయుడు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చగలిగాము..



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో (టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజక వర్గం అధ్యక్షులు)చోడే వెంకట పట్టాభి రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చగలిగాము. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, దీనికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోడ్పాటు ఉంది ముఖ్యంగా యువ నాయకులు కొత్త ప్లానులతో ప్రభుత్వ విజయవంతంగా నడుస్తుంది అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 అమలు చేస్తున్నట్లు చెప్పారు ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం,ఇమాములకు, పురోహితులకు, నాయి బ్రాహ్మణులకు జూనియర్ లైన్లకు గౌరవ వేతనం, మహిళలకు కుట్టు మిషన్లు, డీఎస్సీ, కానిస్టేబుల్ నియమకం, అంగన్వాడి కార్యక్రమాలు, బాలింతలకు బేబీ కిట్లు గత ప్రభుత్వాలు రోడ్లు గాలికి వదిలేసారని రోడ్లన్నీ మరమత్తులు చేయించడం సిఐఐ సదస్సులు జరిగాయి దీని ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి 16 లక్షల ఉద్యోగాలు వస్తాయి గూగుల్ డేటా సెంటర్ తోపాటు కార్నిజెంట్ కంపెనీలు వచ్చాయి ప్రపంచమంతా విశాఖపట్నం వైపు చూస్తున్నారు పరకామణిని భ్రష్టు పట్టించారు దేవుడన్నా భయం లేదు, ప్రధాన ఆలయాల్లో నిత్య అన్నదానాలు ప్రారంభిస్తున్నాము మెగా ఆంధ్ర నిర్మించుకుంటాం కర్నూల్లో ప్రధానమంత్రి సభ విజయ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి జెండా ఎగురవేయిస్తాం అని అన్నారు. ఉత్తరాంధ్ర మీడియా కోఆర్డి నేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు, విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు బొట్టా వెంకటరమణ పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఏఆర్ఎస్ఐ సుందర రాజు, ఏఎస్ఐ అప్పలరాజు దంపతులకు ఘన సన్మానం




అనకాపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించి, ఈరోజు పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ శ్రీ కె.సుందర రాజు మరియు మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఏ.అప్పలరాజులను జిల్లా పోలీసు శాఖ ఘనంగా సత్కరించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు కార్యాలయంలో వీరికి ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అప్పల రాజు దంపతులను మరియు సుందర రాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. అటువంటి బాధ్యతాయుతమైన పదవిలో సుమారు 43 మరియు 39 సంవత్సరాల పాటు నిబద్ధతతో పనిచేయడం సామాన్యమైన విషయం కాదు. ఆర్మ్ రిజర్వ్ మరియు ఉమ్మడి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో మీరు అందించిన సేవలు శాఖకు గర్వకారణం,ఖిఖి అని కొనియాడారు. అనంతరం, ఖిఖిమీ తదుపరి జీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాం. విశ్రాంత జీవితంలో కూడా జిల్లా పోలీసు శాఖ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, అని వారికి హామీ ఇచ్చారు. ఈ వేడుకలో డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఏ.ఓ. సి.హెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యారావు, బి.రామకృష్ణ, బి.రమణమూర్తి మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని రిటైర్డ్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధి పథంలో విశాఖ

**మెరుగైన సదుపాయాల కల్పనే లక్ష్యం : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్రజలకు మెరుగైన సదుపాయాలను అందించడమే లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు వివరించారు. విశాఖను అభివృద్ధి పథంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలను చేపట్టినట్టు వివరించారు. బుధవారం జీవీఎంసీ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.తాను మేయర్‌గా పదవిని చేపట్టిన నాటి నుంచి.. 96 మంది వార్డు కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ.. నగర ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుచున్నవని తెలియజేస్తున్నాను. 2025 లో సాధించిన ప్రగతిని, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2026 లో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం ఉన్న 8 జోనులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 10 జోన్లగా అంటే.. భీమునిపట్నం జోన్, మధురవాడ జోన్, ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్, పెందుర్తి జోన్, గాజువాక జోన్, అగనంపూడి జోన్, అనకాపల్లి జోనులుగా పునర్వ్యవస్థీకరణ చేసినట్టు వివరించారు. గురువారం నుంచి ఆయా జోన్లలో కార్యకలాపాలు, సేవలు ప్రజలకు అందించడం జరుగుతోందన్నారు. 2024-25 సంవత్సరంలో జీవీఎంసీ పరిధిలో 338.92 కోట్ల అంచనాలతో 1628 పనులను చేపట్టగా, 1303 పనులను 221.22 కోట్లతో పూర్తి చేయగా మిగిలినవి వివిధ దశలో ఉన్నాయన్నారు. 2025-26 సంవత్సరంలో 657.39 కోట్ల అంచనాలతో 1667 పనులను చేపట్టగా 486 పనులను 82.75 కోట్లతో పూర్తి చేయగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని ఆయన వివరించారు.

## 54వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీ శ్రీ భరత్



మాధవధార, డిసెంబర్ 31, ప్రభాతవార్త

జీవీఎంసీ 54వ వార్డు మర్రిపాలెం,మహారాణిపేటలో బుధవారం చేపట్టిన పెన్షన్ పంపిణీలో ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నగదును అందించారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లను ముందస్తుగా విడుదల చేయడం ద్వారా కుటుంబాలు నూతన సంవత్సరంలో ఆనందంగా స్వాగతించేలా చేయడమే కూటమి ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలతో పాటు దారిద్య్రరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఆయన వెంట 54వ వార్డు పార్టీ అధ్యక్షుడు కార్తీక్ కుట్టా, 50వ టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, 51వ వార్డు అధ్యక్షులు సనపల కీర్తి ఉన్నారు.

## పప్పురాజారావు చేతులుమీదుగా ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు



గాజువాక,డిసెంబర్31,ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డులో పెన్షన్లదారులకు ఒక రోజు ముందుగానే సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పప్పు రాజారావు ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి వెళ్లి ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల నగదు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర టీడీపీ పరిశీలుకులు, మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 62వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



గాజువాక,డిసెంబర్31,ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డు అంబేద్కర్ నగర్, ప్రకాష్ నగర్, టీడీపీ కాలనీ, గుడివాడ అప్పన్న కాలనీల్లో జనవరి-2026 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. భర్త మృతి చెందిన కొత్త వితంతు పెన్షన్లను కూడా అర్హులైన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు జోజి బాబు సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ పద్మనాభం సునీల్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 66వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



గాజువాక,డిసెంబర్ 31,ప్రభాతవార్త

జీవీఎంసీ 66వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 66వ వార్డు టీడీపీ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ లబ్ధిదారులకు బుధవారం పెన్షన్లు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. అజీమాబాద్, కైలాష్ నగర్, ఇందిరా కాలనీ, సీతారాం నగర్, శివాజీ నగర్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరిగింది. వార్డు నాయకులు, కూటమి నేతలు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



పద్మనాభం,డిసెంబరు 31, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించడానికి పదవతరగతి చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పరిషత్ సిఈఓ నారాయణమూర్తి ఆదేశించారు. బుధవారం ఆయన పద్మనాభం, పొట్నూరు గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు చదివినపుడు అనుకున్న ఫలితాలు సాధిస్తారని ఆయన సూచినలు ఇచ్చారు. అనంతరం పొట్నూరులో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ



ఆరిలోవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

క్టూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్‌ను తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు స్థానిక 13వ వార్డులో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో అర్హులైన వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు రేపు ఒకటో తారీఖు కొత్త సంవత్సరం సందర్భంగా ఒక్క రోజు ముందుగానే బుధవారం ఉదయం ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ లబ్ధిదారులకు అందజేశారు. వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, పార్లమెంట్ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు, మహిళా అధ్యక్షరాలు మజ్జి రమణితో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఉత్తమ సుపరిపాలన సర్టిఫికెట్లు అందజేసిన గంటా



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని నివాసంలో సుపరిపాలన ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు జీవీఎంసీ 1, 2, 3, 4, 5, 7, 98 వార్డులకు చెందిన 40 మందికి ఈ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కోటి సభ్యత్వాలు గల రాజకీయ పార్టీగా టీడీపీని నిలబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా టీడీపీలో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందని తెలియజేశారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు టీడీపీలో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నేతలు చిక్కాల విజయ్‌బాబు, పి.వి.నరసింహం, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.


## రూ.9.19 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 13 మందికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రూ. 9.19 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో బుధవారం అందజేశారు. అనంతవరం, అయినాడ, కణమాం, రామవరం, వెల్లంకి సహా జీవీఎంసీకి 3, 6, 8, 15, 98 వార్డులకు చెందిన వారు ఈమేరకు ఆర్థిక సాయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. నియోజక వర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సమస్య ఎదుర్కొంటున్న వారు తన కార్యాల యాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తాత్రాజు అప్పారావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరరావు, బి.ఆర్.బి. నాయుడు, కురుమిన లీలావతి, మొల్లి లక్ష్మణరావు, ఎర్ర రాజు, బలిరెడ్డి మల్లికార్జునరావు, గరే గుర్నాథ్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల క్రీడా పోటీలు



విశాఖపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార

కళాశాల క్రీడా పోటీలు ఎంపీ శ్రీ భరత్ ప్రారంభించారు. మంగళవారం స్థానిక గురుద్వార పరిధిలో ఉన్న కైట్స్ జూనియర్ కాలేజ్ వార్షిక క్రీడా పోటీలువిశాఖపట్నం గీతం యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.భరత్, గీతం యూనివర్సిటీ డీన్ డా.రాజాఫణి పప్పు హాజరయ్యారు. ఎంపీ ఎం.భరత్ క్రీడా పోటీలను ప్రారంభించి విద్యార్థుల అడిగిన పలు ప్రశ్నలకు చక్కటి సమాధానాలు ఇస్తూ ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కైట్స్ జూనియర్ కాలేజీ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కైట్స్ జూనియర్ కాలేజీ డైరెక్టర్లు సీఏ ఎన్.బి.ఎస్. ప్రసాద్, సీఏ కే.కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ జె.త్రినాథ్ వైస్ ప్రిన్సిపాల్ కె. అభిలాష్ పాల్గొన్నారు.ఈ వార్షిక క్రీడా పోటీలు రేపటితో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. వివిధ క్రీడా అంశాలలో విద్యార్థులు,అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోక్సో కేసుల నివారణకు సమన్వయ చర్యలు అవసరం

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

జిల్లాలో పోక్సో కేసులు తగ్గించాలంటే అన్ని శాఖలు మహిళా, శిశు సంక్షేమ శాఖతో సమన్వయంతో పని చేయాలని, అప్పుడే ఆశించిన మేర ఫలితాలు సాధించగలమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలలో అధిక శాతం కుటుంబ సభ్యులు లేదా పరిచయస్తుల ద్వారానే జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. పోక్సో కేసుల త్వరిత పరిష్కారానికి పోలీసు శాఖ, వైద్య శాఖల సమన్వయం కీలకమని అన్నారు. దర్యాప్తు ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు కచ్చితమైన, సమయానుకూల ఫోరెన్సిక్ నివేదికలను వైద్య శాఖ అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పాఠశాలలు, గ్రామ స్థాయిలో పిల్లలకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పిల్లలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం (పోక్సో చట్టం 2012) అమలు, ఇతర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జరిగిన జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జీఓ. ఎంఎస్ నెం.28 ప్రకారం పోక్సో బాధితులకు పరిహారం మంజూరు చేస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వన్ స్టాప్ సెంటర్ల ద్వారా బాధితులకు కౌన్సెలింగ్, వైద్య సేవలు అందిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ కె.వి.రామలక్ష్మి వివరించారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా.బి.కీర్తి మాట్లాడుతూ పోక్సో కేసుల నివారణకు జిల్లా పరిపాలన సహకారంతో తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా అవసరమైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోక్సో కేసుల వేగవంతమైన విచారణ కోసం విశాఖపట్నం జిల్లాలో అదనపు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.న్యాయవాది డి.అన్నయ్యబాబు, సైకాలజిస్ట్ డా. నిత్య రిసోర్స్ పర్సన్లుగా పాల్గొని, పోక్సో చట్టంలోని ముఖ్య నిబంధనలు, పిల్లల రక్షణ, బాధితులకు మానసిక సహాయం అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, పోలీసు, వైద్య శాఖల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## 42వ వార్డులో జరిగిన పింఛన్ల పంపిణీ



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

42వ వార్డులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టిడిపి నాయకుడు కె గోపాల్ రెడ్డి వార్డు ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ ఎన్టీఆర్ సేవా సంఘం అధ్యక్షుడు దువ్వి కాళీ ప్రసాద్ షేక్ జుబేర్ వార్డు బిజెపి అధ్యక్షుడు గురు గోవింద్ టిడిపి నాయకులు మంజుల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ ఇన్చార్జ తిరుమలదేవికి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందజేత



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖ దక్షి ణ నియోజకవర్గం క్యాంపు కార్యాల యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో కార్యకర్తల కృషిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వకంగా ప్రశంసించి అభినందిస్తూ కార్యకర్తల సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పంపించిన ప్రశంసా పత్రాలను విశాఖ దక్షిణ నియోజకవర్గం సంబంధించిన ఉత్తమ కార్యకర్తల ప్రశంస పత్రాలు రాగా ఈరోజు జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమలదేవి చక్రవర్తికి అందజేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ వైస్ చైర్మన్ సీతమ రాజు సుధాకర్ చేతులు మీదగా అందజేసారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి, సీతమ రాజుకి తిరుమలదేవి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ టిడిపి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి పాల్గొన్నారు.

## పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**తిమ్మాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ విజయ కృష్ణన్**



ఎస్.రాయవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి లంక జ్యోతి అనే విభిన్న ప్రతిభావంతురాలికి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయలు, కర్రీ లక్ష్మి కాంతమ్మ అనే లబ్ధిదారురాలుకి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు, టేకు చిట్టమ్మ అనే లబ్ధిదారురాలకు వృధాప్య పెన్షన్ కింద 4,000 రూపాయలు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక బద్రత పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఒకటవ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, జనవరి 1వ తేదీన నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే బుధవారం 31వ తేదీనే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,57,565 మంది లబ్ధిదారులకు 109.41 కోట్లు రూపాయలు పింఛన్ల రూపంలో అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పథక సంచాలకులు శచీదేవి, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ మీనాకుమారి, ఏ.పి.ఎం, శివ ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబద్ధం. సర్పంచ్ సత్యనారాయణ నాయకులు గుర్రం గోవిందు.స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నూతన జిల్లా కమిటీ

విశాఖపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార్త


అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నూతన జిల్లా కమిటీ, యూత్ కమిటీ, మహిళా కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు దాడి సత్యనారాయణ సోమవారం ప్రకటించారు. అనంతరం వారందరికీ నియామక పత్రాలు అందజేశారు. నూతన అధ్యక్షుడిగా దాడి సత్యనారాయణ, కన్వీనర్గా యెన్నేటి తాతారావు, ప్రధాన కార్యదర్శిగా చిత్రాడ అప్పారావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చిత్రాడ వెంకట రమణ, కోశాధికారిగా ఎన్నేటి సన్యాసిరావు, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నేటి రమణ, చీఫ్ వర్కింగ్ సెక్రటరీగా అనపర్తి త్రినా ధరావు, చీఫ్ అడ్వైజర్ శ్రీనివాసరావుతో పాటు 40 మందితో నూతన జిల్లా కమిటీని నియమించారుఅలాగే యూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా దాడి లక్ష్మణ్ కుమార్, కార్యదర్శిగా ఎల్లేటి వరప్రసాద్‌తో కూడిన 10 మందితో జిల్లా యూత్ కమిటీని, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా భీమవరపు వాణి, కార్యదర్శిగా అయిన విల్లి కుమారితో పాటు మరో పది మందిని జిల్లా మహిళా కమిటీని నియమించారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు.

**ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం, ట్రాఫిక్ ఏ.డి.సి.పి ఆఫీస్, సి.పి.ఓలను సందర్శించి**

## ఇన్ స్పెక్షన్ చేపట్టిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు సిపి రెండవ విడత ఇన్ స్పెక్షన్ చేపడుతున్నారు.రెండవ విడత ఇన్స్పెక్షన్ లో భాగంగా బుధవారం ఆయన ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం, ట్రాఫిక్ ఏ.డి.సి.పి ఆఫీస్, సి.పి.ఓ (పరిపాలనా విభాగం)లో ఇన్ స్పెక్షన్ నిర్వహించారు.నగర ఆర్మ్డ్ రిజర్వ్ సందర్శించిన సిపి అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, అడ్మిన్ , సిటీ సెక్యూరిటీ వింగ్, వెల్ఫేర్, క్వార్టర్ మాస్టర్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.ట్రాఫిక్ ఏ.డి.సి.పి ఆఫీస్ సందర్శించిన సిపి అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, రికార్డులను పరిశీలించి, ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ మరింత బలోపేతం చేయాలనీ, ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పూర్తి గా కట్టడి చేయాలనీ, పిలియన్ రైడర్స్ కూడా హెల్మెట్ ధరించేలా అవగాహన కలిగించాలని తెలిపారు.కమీషనర్ ఆఫీసు భవనంలో గల సి.పి.ఓ నందు గల పలు సెక్షన్లను సందర్శించిన సిపి ఏ.ఓ, ఆఫీసు సూపరెండెంట్లు, ఇతర సెక్షన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క విధులను సమీక్షించి, రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు. సదరు ఇన్స్పెక్షన్‌లో సంబంధిత అధికారులు అధికారులు , సిబ్బంది హాజరయ్యారు.



vsp - 12_vsp - 12.qxd 12/31/2025 11:39 PM Page 1






# కూటమి ప్రభుత్వ పాలన చరిత్రాత్మకం - సంక్షేమం, అభివృద్ధిలో రికార్డు విజయాలు

: రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**అనంతగిరి డిసెంబర్ 31 (ప్రభాతవార్త)**

రాష్ట్రంలో 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలోనే మైలురాయిగా నిలిచాయని, విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుండి విశేష స్పందన పొందాయని, తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించగా, ఇప్పటికే 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దీనికి రూ.1,144 కోట్ల వ్యయం జరిగిందని వివరించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఎక్కడైనా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు



రూ.6,310 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని, దీపం-2 కిందఏడాదికి మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్ల వ్యయంతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటివరకు రూ.50 వేలకోట్లకు పైగా ఖర్చు చేశామని,నెలకు సగటున రూ.2,750 కోట్లు పంపిణీ జరుగుతోందని చెప్పారు. మొత్తంగా 2025 సంవత్సరం కూటమిప్రభుత్వ పాలనలో సంక్షేమం-అభివృద్ధి రెండింటికీ సమన్యాయం చేసిన ఏడాదిగా నిలిచిందని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా ప్రజల కలలను సాకారం చేస్తామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, దేముడు నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, చంద్రరావు, రంజిత్,వెంకటి ఆనంద్,సోమన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు...

**గూడెం కొత్త వీధి డిసెంబర్ 31(ప్రభాతవార్త)**



డ్రైనేజీ పనుల పరిశీలించారు మండల కేంద్రంలోని క్వార్టర్లు డ్రైనేజీ పూడిక పనులను గూడెం కొత్త వీధి సర్పంచ్ కోర్ర సుభద్ర,కార్యదర్శి కిల్లంగి బాలకృష్ణ పనులను ప్రారంభించారు. మండల ప్రజలకు దుర్వాసన వెదజల్లుతూ ఇబ్బందిగా ఉన్న సమస్యను సర్పంచ్ దృష్టికి వెళ్లగా తక్షణమే స్పందించి డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కృప,అరికట్ల అంజి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రింతాడ పంచాయతీ లో అన్ని గ్రామాల్లో సంక్రాంతి వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే రింతాడ ఏలులం గ్రామంలో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి యు అరుణ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు సంక్రాంతి వరకు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే మండలంలో జీకే వీధి, మొండిగడ్డ వంచల, దేవరపల్లి, లక్ష్మవరపుపేట పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి సత్తిబాబు, గ్రామస్తులు, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ సుండ్రుపుట్టు లోవలపుట్టు మరియు డిగ్రీ కాలేజ్ గ్రామంలో కొత్తగా అర్హులైనటువంటి పెన్షనర్లకు కుర్ర చిన్నమ్మ, వాడపల్లి సత్తమ్మ లకు బుధవారం 4 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ గోపాలకృష్ణ, అంగన్వాడీ టీచర్ విజయ కుమారి, పెద్దమ్మ,కృష్ణవేణి, సన్యాసమ్మ పాల్గొన్నారు.

## మద్యం,పేకాటపై నిఘా ఏఎస్పి నవజ్యోతి మిశ్రా

**గూడెం కొత్తవీధి,డిసెంబర్ 31 (ప్రభాతవార్త):**



గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ ను చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా సందర్శించడం జరిగిందని గూడెం కొత్త వీధి సిఐ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పి నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ మండలంలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు పోలీసులకు క్యాష్ బహుమతి అందజేశారు. పండగల పేరిట కోడిపందాలు,పేకాటలు జూదాలు నిర్వహిస్తున్న ఆడిన వారిపై ఉక్కు పాదం మోపేందుకు కఠిన చర్యలు సిద్ధం చేయాలని సిఐ ఎస్ఐ లను ఆయన సూచించన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ సుధాకర్,ఎస్సై కె. సురేష్,సీలేరు ఎస్సై యాసిన్ మరియు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తాం..!

- జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు


**కూనవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**



పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం జరిగేంత వరకు సిపిఎం పార్టీ నిర్వాసితుల పక్షాన పోరాటాలు సాగిస్తుందని, మండలంలో 48 గ్రామాలు ముంపులో ఉండగా కేవలం తొమ్మిది గ్రామాలనే ముంపుగా గుర్తించడం జరిగిందని, ప్రతీ గ్రామానికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం రోజున కూనవరం మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా ప్రతీ ఏడాది మండల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అన్ని గ్రామాలను ముంపు గ్రామాలుగా గుర్తించి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, 18 సంవత్సరాలు నుండి యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. సర్వస్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పూర్తి న్యాయం జరిగేంత వరకు రానున్న కాలంలో ఉద్యమాలు చేపడతామని కూడా అన్నారు. గతం నుండి ఇప్పటివరకు సిపిఎం పార్టీ నిర్వాసితుల పక్షాన అనేక ఉద్యమాలు చేసిన సంఘటనలను ఆయన గుర్తు చేశారు. మండలంలో అన్ని గ్రామాలు ముంపు గ్రామాలుగా గుర్తించి పూర్తి పరిహారం అందజేయాలన్నారు. నిర్వాసితులకు ఇచ్చే ఆర్ అండ్ ఆర్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, ఆవుల మురళి, తలగాని నాగరాజు, ఎంపీటీసీ జయసుధ, సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, కర్నాటి నాగేశ్వరరావు, తెల్లం తమ్మయ్య, కొండా ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త:**



ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం 2026 సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం పలువురితో అవిస్కరిం పజేశారు. క్యాలెండర్ ఆవిష్కరణలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి దన్నెటి పాలసీ సురేష్ కుమార్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు టి. మహేష్, కార్యదర్శి కృష్ణారావు, కోశాధికారి, రాము సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాగా పేరు మార్చాలని కలెక్టర్ ఆదేశాలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గం లో 11 మండలాలు కలిపి రంపచోడవరం కేంద్రంగా పోలవరం నూతన జిల్లా బుధవారం ప్రారంభమయిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ నూతన జిల్లాలో గల అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా పేరును తొలగించి ఆస్థానంలో పోలవరం జిల్లా అని పేరును వెంటనే వ్రాయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. నూతన జిల్లా ఏర్పడిన వెంటనే ఈ నిర్ణయాన్ని కలెక్టర్ ప్రకటించారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త**



యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని విక్రయదారులకు మండల వ్యవసాయాధికారి చక్రధర్ సూచించారు. బుధవారం మండలంలో ప్రవేటు, సొసైటీ, జడ్డంగి రైతు సేవా కేంద్రాల్లో 180 మెట్రిక్ టన్నులు యూరియా ఉందని ఏ. ఓ అన్నారు.

## ఆదివాసీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా!

- సీలేరు ఆదివాసీ విద్యార్థిని మరణంపై ఐటిడిఎ అధికారుల తీరుపై

డిఎల్ఓ అభ్యంతరం: డిఎల్ఓజిల్లా అధ్యక్షులు. కిముడు కొత్తయ్య

**పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త:**



సీలేరు ఆశ్రమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని పాంగి నందిని మరణంపై డిఎల్ఓ బృందం పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డిఎల్ఓజిల్లా అధ్యక్షులు. కిముడు కొత్తయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఫుల్ టైం హెడ్మాస్తారు లేకపోవడం గమనార్హం. ఫుల్ టైం హెడ్మాస్తారు ఎక్కడికి వెళ్లిపోయారో, ఏ కారణం చేత ఎక్కడికి వెళ్లిపోయారో, పీ.ఓ,డిడిలు సమాధానం చెప్పాలన్నారు. బాలిక మరణించిన రోజున హెచ్ బి 4.5ఉన్నట్టుగా ఇంచార్జ్ వార్డెన్ శకుంతల తెలియజేసారని ఆయన అన్నారు. సుమారు 271మంది ఉన్న పాఠశాలలో కేవలం ఒకే ఒక్క వంట కుక్కు ఉండటం, ఒక మెడికల్ సిబ్బంది కూడా లేకపోవడం దారుణమని అన్నారు. పాఠశాలలో కనీస మెడికల్ పర్యవేక్షణ లేకపోవడం ఆదివాసీ విద్యార్థులపై ఐ టి డి ఏ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అయన అన్నారు. పాఠశాలల్లో చదువుకోవడం కోసం వచ్చిన ఆదివాసీ బిడ్డలు గత రెండు మూడు సంవత్సరాల నుండి వందలాది మంది విద్యార్థులు అనారోగ్యంపాలై మరణించారని ఈ విషయం స్థానిక జిల్లా స్థాయి అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి గత ఏడాది నుండి విన్నవిస్తూనే ఉన్నామని కానీ అదికారులు ఏ రకమైన వైద్య చర్యలు తీసుకోలేకపోవడం ఆదివాసుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి ఈపాటిదో అర్థమవుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరుకొకరు గుద్దులాడుకుంటూ ఆదివాసి విద్యార్థుల ప్రాణాలు పోతున్న స్పందించకుండా నెలకు ఏ హాస్టల్ నుండి ఎంత వస్తుందో చూస్తున్నారే తప్పా ఆదివాసీ సమాజానికి వీళ్ళు చేసేది సూన్యమని ఆయన ఆరోపించారు. తక్షణమే ఇంచార్జి హెడ్మాష్టార్ని తొలగించి పర్మినెంట్ హెడ్మాష్టార్ని నియమించాలని జిల్లా కలెక్టర్ని, పాడేరు ఐటిడిఎ పీ ఓ,డి డి లను కోరారు. అదేవిదంగా ఐటిడిఎ అధికారులు కుంటి సాకులు మానేసి ప్రతి పాఠశాలకు వైద్య సిబ్బందిని నియమించాలని, తగినంత మంది హాస్టల్ వర్కర్స్ ను నియమించాలని దండకారణ్య విమోచన సమితి కిముడు కొత్తయ్య డిమాండ్ చేసారు. నాయకులు డిమాండ్ చేసారు.

## పింజరుకొండలో విషసర్పం దాడి: విద్యుత్ లేక గ్రామస్తుల ప్రాణాలకు ముప్పు

**అడ్డతీగల డిసెంబర్ 31 ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం, పింజరుకొండ గ్రామంలో పేరేంటి నరసింహమూర్తి చేను మకంలో ఆవులు, గొర్రెలు, మేకలు పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం ఉదయం సుమారుగా తొమ్మిది అడుగులు ఉన్న గిరినాగు తన ఇంటి లోపలికి ప్రవేశిస్తుండగా తన పెంపుడు జంతువు (శునకం ) చూసి గిరినాగు పై దాడి చేసి గిరినాగును చంపేసింది. తరువాత రెండు గంటల వ్యవధిలో తన పెంపుడు శునకం కూడా చనిపోయిందని ఇంటి యజమాని పేరేంటి నరసింహమూర్తి తెలిపారు. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఇటువంటి విష సర్పాలను తన పెంపుడు శునకం చంపివేసిందని తెలిపారు. గతంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికీ ఈసారి తన పెంపుడు శునకం కూడా చనిపోవడంతో ఇంటి సభ్యులందరూ బాధను వ్యక్తపరిచారు. పింజరకొండ గ్రామానికి సుమారుగా ఒక కిలోమీటర్ దూరంలో విద్యుత్ సరఫరా లేని ప్రదేశంలో ఐదు కుటుంబాలు నివసిస్తున్నాము అని విష సర్పాలు తరచూ వస్తూ ఉంటాయని విద్యుత్ సరఫరా లేకపోవడంతో భయంతో జీవిస్తున్నామని అక్కడ నివసిస్తున్న కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులు కొత్తగా విద్యుత్ సరఫరాను ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. విద్యుత్ సరఫరా అక్కడికి రాలేక పోతే కనీసం ఇటీవల కాలంలో ప్రధానమంత్రి సూర్య గర్ పథకంలో సోలార్ విద్యుత్ ఇప్పించవలసిందిగా అధికారులను కోరుచున్నాము.

## ప్రణాళిక పక్కగా అమలు కావాలి: జిల్లా విద్యాశాఖ అధికారి రామక్రిష్ణ

**డుంబ్రిగుడ: డిసెంబర్: 31:(ప్రభాతవార్త):**



పదో తరగతిలో లక్ష్యాలను చేరుకోవడానికి ఉపాధ్యాయులు పక్కగా 100రోజుల కార్యచరణ ప్రణాళిక అమలు చేసే విధంగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామక్రిష్ణ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తుర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో యాక్షన్ ప్లాన్ తో జరుగుతున్న అధనపు తరగతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతిలో శతశాతం ఉతీర్ణతకు యాజమాన్యం కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సుందర్రావు, గెన్ను, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమితోనే భరోసా

- రాష్ట్ర కనీస వేతనాల సంఘం సలహా మండలి డైరెక్టర్

**డుంబ్రిగుడ: డిసెంబర్: 31: (ప్రభాతవార్త):**



పేద గిరిజన కుటుంబాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు చెప్పారు. బుధవారం పోతంగి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన సిబ్బందితో కలిసి ఇంటింటికి పంపిణీ చేశారు. నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చొరవతో పింఛన్లను కల్పించిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. గిరిజన కుటుంబాల గౌరవాన్ని కాపాడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చొరవ చూపుందని ఆయన అన్నారు. పనసపుట్టు మోడల్ కాలనీలో అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ టిడిపి కమిటీ అధ్యక్షుడు ఎం. బీమరాజు పంచాయతీ నాయకులు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర జీవన ఉపాధితో ఆర్థిక పురోగతి

**డుంబ్రిగుడ: డిసెంబర్: 31: (ప్రభాతవార్త):**



గిరిజన సాంప్రదాయ ప్రకృతి సిద్ధంగా సేంద్రియ పంటల సాగుబడితో ఆరోగ్యం, ఆదాయానికి దోహదపడుందని సీసీఎఫ్ సంస్థ ప్రోగ్రాం అధికారి లక్ష్మణరావు చెప్పారు. మండలంలోని తూటంగి, లాసేరు దాతూరు, జర్రాయి, బల్లగెడ్డ, బుడ్డింగి, దూబరాయి, బల్లకట్టు గ్రామాల్లో సుస్థిర జీవనోపాధి పద్ధతులతోపాటు సేంద్రియ ఎరువుల తయారీ నిర్వాహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి సహజ సిద్ధ పద్ధతులతో కషాయల వాడకంతో పంటల దిగుబడి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఆ సంస్థ ప్రతినిధులు శశికుమార్, కమల, లక్ష్మీ, మాలతి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమాలకు మార్గదర్శిని యు.టి.ఎఫ్

**వి.ఆర్.పురం,డిసెంబర్31, ప్రభాతవార్త**



సమస్య ఎదైన, ప్రాంతం ఎక్కడైనా ఉపాధ్యాయ ఉద్యమాలకు మార్గదర్శిని యు.టి.ఎఫ్ అని, ఆ సంగ జిల్లా సహా ధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని సున్నంవారి గూడెం బాలుర ఆశ్రమ పాఠశాలలో యు.టి.ఎఫ్ 2026 క్యాలెండర్, డైరీని నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జల్లి.బాబురావు అధ్యక్షతన యు.టి.ఎఫ్ జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి యూ. టీ. యఫ్ మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. యు.టి.ఎఫ్ ఉద్యమ చరిత్రను వివరించారు. యు.టి.ఎఫ్ క్రమశిక్షణ గల ఉపాధ్యాయ సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సుబ్బారావు, ఎం.భీష్మా రావు, సి.హెచ్.అప్పారావు, కె.సోమరాజు, ఎస్.వీర్రాజు, టి.సత్తిబాబు, కె.నాగార్జున్, ఎస్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు పెన్షన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులతో న్యూ ఇయర్ వేడుకలు

: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**అనంతగిరి డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మండలం లోని టోకూరు పంచాయతీ పరిధిలోని రాయివలస, ములియగూడ, పూలగూడ గ్రామాల్లో రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వృద్ధులకు రూ 4000,వికలాంగులకు 6000, ఒంటరి మహిళలకు 4000, వితంతువులకు 4000, చికిల్ సెల్ అనీమియా బాధితులకు 10,000, పెరాల్సిస్ వంటి కఠిన వ్యాధిగ్రస్తులకు 15,000 పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమాలు నిలిచిపోయాయని, కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, దేముడు,రమేష్ నగేష్, శ్యామ్, చిరంజీవి చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎపీటిఎఫ్ 2026 సంవత్సరం డైరీ ఆవిష్కరణ:

**పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త:**




అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావుచే ఎపీటిఎఫ్ 2026 సంవత్సరం డైరీ మరియు జిల్లా ఎగ్జామినేషన్ కమిషనర్ (ఈ సి ) సతీష్ కుమార్ 2026 వ సంవత్సరం జీఓ పుస్తకము,2026 క్యాలెండర్ ను బుధవారం డి ఈ ఓ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు డి.బాబూరావు, జిల్లా అధ్యక్షులు రావుల. జగన్ మోహన రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబిడి శ్యామ్ సుందరం, జిల్లా కార్యదర్శి కె.పోతురాజు, అకాడమిక్ సెల్ కన్వీనర్ మోస్య. కైలాసం, పాడేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమినాయుడు, పీ. బాబూరావు, జి. మాడుగుల మండలం ప్రధాన కార్యదర్శి ఎస్..ధనుర్జాయ్జి జిటీ బాయ్స్ 1 పెదబయలు ప్రధానోపాధ్యాయులు ఏం..మాణిక్యాలరావుజిల్లా కార్యవర్గ సభ్యులు బి. సుశీల,ఎస్.గిరి,వి. చిలకమ్మ,సూర్యకళ ఎపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ పెన్షన్ భరోస

**పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త:**



పాడేరు మండలం సెరిబయలు గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ లను లబ్ధిదారులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు బుదవారం ఉదయం పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ 10 కొకన్వీనర్ బుర్జ వెంకట్, రమ ణ తెలుగుయువత అధ్యక్షులు డుంబేరి విశ్వనాథ్, జనసేన మండలం అధ్యక్షులు సీసాలి భూపాల్, బీజేపీ నాయకులు లకే భాస్కర్, పెన్షన్ లబ్ధిదారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు,

## పిఆర్టియు ఏపీ క్యాలెండర్ ఆవిష్కరణ

**డుంబ్రిగూడ: డిసెంబర్: 31: (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంఈఓ 2 జి గేన్ను, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ. చిన్నబాబు, పోలన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా కలిసి పిఆర్టియు నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో పిఆర్టియు నిరంతర పోరాటం చేస్తుందని గుర్తు చేస్తారు. 2026 సంవత్సరంలోనైనా ఉపాధ్యాయుల పని భారం తగ్గించాలనివారు కోరారు. ఉపాధ్యాయుల బకాయిలు డిఎ, ఐఆర్ఎ తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, పి ఆర్ టి వి నాయకులు సిహెచ్ మధు, ఎం శ్రీనివాసరావు, శెట్టి రాజు, నాగేశ్వరరావు, అర్జున్, లక్ష్మయ్య, సింహాచలం పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై ప్రత్యేక తనిఖీలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త**



నూతన సంవత్సర వేడుకలు నేపథ్యంలో గంజాయి రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు బుధవారం రాత్రి జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్. ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనదారుడు ఎక్కడకు ప్రయాణం చేస్తున్న వివరాలను ఆరా తీశారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఎస్. ఐ. చినబాబు యువకులకు ప్రత్యేకంగా అవగాహనను నిర్వహించారు. కార్యక్రమం లో ఎస్. ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్లు సుబ్బారావు, రాజ్ కుమార్, గోవిందరాజులు, ఏ. పి. ఎస్. పి సిబ్బంది పాల్గొన్నారు.